# తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

మొదటి పేజి తరువాయి

కర్ణాటక వరకు కొనసాగిన ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడ్రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. నేడు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో గరిష్ఠంగా 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. భద్రాద్రి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నల్గొండ, ములుగు, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, యాదాద్రి, మహబూబాబాద్, నల్గొండ, జోగులాంబ గద్వాల్, హనుమకొండ, వరంగల్, వనపర్తి, నారాయణపేట, జనగామ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## మూడోసారి మోదీ గెలిచిన ఆరు నెలల్లో పీవోకే మనదే

ఢిల్లీ : ఉత్తరప్రదేశ్ సీఎం, బీజేపీ స్టార్ క్యాంపెయినర్ యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ఎన్నికైన ఆరు నెలల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) భారత్‌లో అంతర్భాగం అవుతుందని అన్నారు. పీవోకేని రక్షించుకోవడం పాకిస్థాన్‌కు ఇబ్బందికరంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. " పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కాపాడుకోవడం పాకిస్థాన్‌కు సంక్లిష్టంగా మారింది. మోదీని మూడోసారి ప్రధాని కానివ్వండి. ఆరు నెలల్లో పీవోకే భారత్‌లో భాగమవుతుంది. ఇలాంటి పని చేయాలంటే ధైర్యం ఉండాలి" అని సీఎం యోగి అన్నారు. కాగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఈ మధ్య పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. స్థానిక ప్రజలు, పాకిస్థాన్ దళాల మధ్య కూడా పలుమార్లు ఘర్షణలు జరిగాయి. దీంతో పాకిస్థాన్ పట్ల అక్కడి ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొందనే విశ్లేషణలు మరోసారి ఊపందుకున్న విషయం తెలిసిందే.

ఉగ్రవాదం, నక్సలిజాన్ని సహించబోం..

ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం నక్సలిజం, ఉగ్రవాదం అణచివేతకు దృఢమైన వైఖరితో ఉందని, ఈ మేరకు గత 10 ఏళ్లలో కొత్త భారత్‌ను చూశామని సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. దేశ సరిహద్దులకు భద్రత కల్పించామని, ఉగ్రవాదం, నక్సలిజం అరికట్టామని అన్నారు. ముంబై పేలుళ్లు జరిగినప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉగ్రవాదులు సరిహద్దు దాటి భారత్‌లోకి వచ్చారని విమర్శించారు. మరోవైపు పాకిస్థాన్‌ను పొగిడేవారిపై ఆయన విమర్శల దాడి చేశారు. "పాకిస్థాన్ మొత్తం జనాభా కంటే ఎక్కువ మందిని ప్రధాని మోదీ పేదరికం నుంచి బయటపడేశారని, ఈ విషయాన్ని పాకిస్థాన్‌ను పొగిడే వారికి చెప్పదలచుకున్నాను" అని అన్నారు.

## వచ్చేది 'ఇండియా' ప్రభుత్వమే.. బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో చెప్పిన మమత

మొదటి పేజి తరువాయి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీతో కాంగ్రెస్, సీపీఐ చేతులు కలిపాయని ఆరోపించారు. కాషాయ శిబిరానికి ప్రయోజనం చేకూర్చే టీఎంసీ యేతర పార్టీలకు ఓటు వేయవద్దని కోరారు. అరాంబాగ్ లోక్‌సభ నియోజకవర్గంలోని గోఘట్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మమత ఈ వ్యాఖ్యలు చేశారు. కొందరు సన్యాసులు కూడా బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఆలయ పర్యవేక్షణ చేసే సాధుసంతులను తాము గౌరవిస్తామని, కానీ వారందరూ అదే పనిచేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఓ పోలింగ్ బూత్‌లో టీఎంసీ ఏజెంట్ కూర్చోకుండా ఓ నిర్దిష్ట సన్యాసి వర్గానికి చెందిన సాధువు అడ్డుకున్నారని మమత ఆరోపించారు. గతంలో తాను ఎంతో గౌరవంగా భావించే అలాంటి సన్యాసి ఒకరు బహరంపూర్‌లో టీఎంసీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు గౌరవం కోల్పోయారని తెలిపారు. అసన్‌సోల్‌లో కొందరు సాధువులు ప్రత్యేకంగా ఓ పార్టీకి ఓటు వేయాలని భక్తులను కోరారని పేర్కొన్నారు. మోదీని 'ఝూటా ప్రధాని'గా అభివర్ణించిన మమత తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, అబద్ధపు హామీలతో ప్రజలను మోసపుచ్చుతున్నారని మండిపడ్డారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అదేమైందని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల చొప్పున ఇప్పటికి 10 కోట్ల మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సిందని గుర్తుచేశారు. ఈసారి ఎందుకు అదే హామీ ఇవ్వడం లేదని నిలదీశారు.

## బీజేపీదే పైచేయి అని అందరికీ తెలుసు: ప్రధాని మోదీ

ఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు-2024లో బీజేపీ గెలుపుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అని అందరికీ తెలుసునని, వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, దాని గురించి తానేమీ చెప్పనవసరం లేదని మోదీ అన్నారు. బీజేపీ వైపే మొగ్గు ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్‌డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. " ఇలాంటి పెద్ద దేశంలో ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారో తెలుసా? వ్యక్తులు, వారి అనుభవం ఇలా అన్నింటినీ దేశం గమనిస్తుంది. పార్టీ వ్యక్తి చెప్పినా, ప్రకటించకపోయినా ఓటర్లు వారిని అంచనా వేస్తారు. మా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి 100 రోజులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలంటూ మంత్రులకు బాధ్యత అప్పగించాను." అని మోదీ అన్నారు. కాగా ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ 2014లో 71, 2019లో 62 స్థానాలను గెలుచుకుంది. ఈసారి ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా సమాజ్ వాదీ పార్టీ 63 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దించింది. రాహుల్ గాంధీ రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నారు. కాగా ఏడు దశల లోక్‌సభ ఎన్నిక పోలింగ్‌లో 4 దశలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడు దశలు మాత్రమే మిగిలివున్నాయి. జూన్ 1న తుది దశ ఓటింగ్ జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది.

## తెలంగాణ క్యాబినెట్ భేటీకి ఎట్టకేలకు అనుమతినిచ్చిన ఈసీ... కానీ...!

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ క్యాబినెట్ సమావేశం నిన్న సాయంత్రం జరగాల్సి ఉండగా, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా పడింది. అయితే, ఎట్టకేలకు ఈసీ నుంచి ఇవాళ అనుమతి రావడంతో రాష్ట్ర క్యాబినెట్ భేటీకి మార్గం సుగమమైంది. ఈసీ నుంచి అనుమతి రాకపోతే, మంత్రి వర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి అనుమతి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. ఆ అవసరం లేకుండానే కేంద్ర ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. అయితే, తెలంగాణ క్యాబినెట్ భేటీకి కొన్ని షరతులు విధించింది. జూన్ 4వ తేదీ లోపు నిర్వర్తించాల్సిన అత్యవసర పనులపై మాత్రమే ఈ సమావేశంలో చర్చించాలని ఈసీ స్పష్టం చేసింది. ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీ వంటి విషయాలను ఈ సమావేశంలో చర్చించరాదని తేల్చిచెప్పింది. ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, తెలంగాణ మంత్రి వర్గ సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నట్టు తెలుస్తోంది.

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా..

మొదటి పేజి తరువాయి

ఈ విషయాన్ని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నివేదిక వెల్లడించింది. దీనికి 'ఫ్లిర్ట్' నామకరణం చేశారు. అమెరికా, సింగపూర్ సహా అనేక దేశాల్లో ఈ కొత్త వేరియంట్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అయితే, వేగంగా పెరుగుతున్న ఇన్ఫెక్షన్ కారనంగా సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని మరోసారి విజ్ఞప్తి చేసింది. సీడీసీ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 14 నుంచి 27 వరకు అమెరికాలో దాదాపు 25శాతం కేసులకు కేపీ.2 సబ్ వేరియంట్ కారణంగా పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కరోనా జేఎన్.1, కేపీ.1, కేపీ.2 ఉప వేరియంట్లు విస్తరిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రస్తుతం సింగపూర్‌లో మూడింట రెండువంతుల కంటే ఎక్కువ కేసులు కేపీ.1, కేపీ.2 వేరియంట్ కేసులున్నాయి. ఈ వేరియంట్ ఒమిక్రాన్‌ను పోలి ఉంటుంది. వేగంగా సోకుతుందని పరిశోధకులు పేర్కొన్నారు. వ్యాక్సిన్ ద్వారా శరీరంలో ఉత్పత్తయిన యాంటీబాడీలను సైతం తప్పించుకుంటాయని తెలిపారు. సీడీసీ డేటా ప్రకారం ఫ్లిర్ట్ వేరియంట్.. కేజీ.1.1, కేపీ.2 వేరియంట్లు ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. రెండు వారాల వ్యవధిలో ఈ వైవిధ్యం కారణంగా సంక్రమణ కేసులలో చాలా వేగంగా పెరుగుదల ఉందని గుర్తించారు. అమెరికాలోని యేల్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ మేగాన్ ఎల్ మాట్లాడుతూ ఫ్లిర్ట్‌లో కొన్ని ఆందోళనకరమైన లక్షణాలు కనిపించాయని నివేదికలో పేర్కొన్నారు. స్పైక్ ప్రోటీన్‌లో మార్పులు ఉన్నాయని.. ఇవి సులభంగా మానవ శరీరంలోకి ప్రవేశించి ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతాయి. మీడియా నివేదికల ప్రకారం.. సింగపూర్‌లో కొవిడ్ కొత్త వేవ్ కనిపిస్తున్నది. మే 5 నుంచి 11 వరకే 25,900 కంటే ఎక్కువగానే కేసులు రికార్డయ్యాయి. ఈ క్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి ఒంగ్ యే కుంగ్ ప్రజలు మరోసారి మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. కొవిడ్ కొత్త దశ ప్రారంభంలో ఉన్నామని.. కేసులు నిరంతరం భారీగా పెరుగుతున్నాయని.. వచ్చే రెండు, నాలుగు వారాల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి మాస్కులు ధరించడం అలవాటు చేసుకోవాలని, తద్వారా వైరస్‌ని నియంత్రించవచ్చన్నారు. జూన్ నెలాఖరు వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం కొనసాగించాల్సిన ఉందన్నారు. కొత్త వేరియంట్ ఫ్లిర్ట్ కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. ఇప్పటి వరకు 250 వరకు కేసులు నమోదయ్యాయని తెలుస్తున్నది. మహారాష్ట్రలోనే కేపీ.2కి చెందిన 91 కేసులను గుర్తించారు. రాష్ట్రంలోని కరోనా కేసుల పెరుగుదలనుసూచిస్తుంది. మే 15 వరకు పూణేలో అత్యధికంగా 51 మందికి ఈ కొత్త వేరియంట్ సోకింది. 20 కేసులతో థానే రెండో స్థానంలో ఉంది. అమరావతి, ఛత్రపతి సంభాజీనగర్ జిల్లాల్లో ఒక్కొక్కటి ఏడు కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. సీడీసీ నిపుణుల లెక్కల ప్రకారం.. సెప్టెంబర్ 2023 నుంచి కేవలం 22.6శాతం వరకు మాత్రమే వయోజనులు వ్యాక్సిన్ పొందారు.

# టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే జనసేన రోల్ ఎలా

మొదటి పేజి తరువాయి




ఏపీ రాజకీయాల మీద ఒక యూట్యూబ్ చానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒకనాడు పవన్ కి అత్యంత సన్నిహితులుగా ఉన్న రాజు రవితేజ కీలకమైన విశ్లేషణ చేశారు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ కి ప్రయారిటీ ఇవ్వక తప్పదని ఆయన అన్నారు. అదే జరిగితే అపుడు టీడీపీ యువనేత నారా లోకేష్ ఫ్యూచర్ ఇబ్బందుల్లో పడుతుందని కూడా ఆయన అంచనా వేశారు. మరో వైపు చూస్తే పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో టీడీపీతోనూ రాజకీయ పోరాటం చేసే అవకాశాలు ఉన్నాయని జోస్యం లాంటి అంచనా చెప్పారు. ఈ రోజున మిత్రులుగా ఇద్దరూ కూటమిలో ఉన్నా పవన్ చంద్రబాబుని విభేదించే చాన్స్ కూడా ఉందని అన్నారు. తనకు ఎవరైతే చాలా దగ్గరగా ఉంటారో వారితోనే ఎక్కువగా పోరాటం చేస్తారు అని ఆయన మరో మాటగా చెప్పారు. జనసేన నుంచి నేతలు బయటకు ఎక్కువగా వెళ్ళడానికి కారణం వారి అనుకున్నది అక్కడ జరగకపోవడమే అని ఆయన అన్నారు. తగిన అవకాశాలు కల్పిస్తూ నాయకులను తయారు చేసే చోటనే ఎవరైనా ఉంటారని ఆయన అన్నారు. ఇక టీడీపీ కూటమి కనుక విపక్షంలో ఉంటూ జగన్ నాయకత్వంలో వైసీపీ అధికారంలోకి వస్తే ఏమి జరుగుతుంది అంటే దాని మీద కూడా ఆయన సునిశిత విశ్లేషణ చేశారు. ఏపీలో అధికార పార్టీ మీద మరోసారి విపక్షాలు అంతా కలసి భీకరమైన పోరాటం చేస్తాయని అది తారస్థాయిలో సాగుతుందని అన్నారు. ఏపీలో మతపరమైన కలహాలు వంటి పరిణామాలు చోటు చేసుకున్నా ఆశ్చర్యం లేదు అని ఆయన అంటున్నారు. అదే విధంగా చూస్తే ఏపీలో రాజకీయం ఢీ అంటే ఢీ అన్నట్లుగా మారిపోవడం వెనక అధికార దాహం ఎక్కువ కావడమే అసలు కారణం అన్నారు. పేదలకు పెత్తందారులకు మధ్య పోరాటంగా ఏపీ రాజకీయం సాగుతోందా అన్న అన్న దానిని ఆయన బదులిస్తూ ప్రభుత్వం పేదల పక్షంగానే ఉండాలని వారి విద్య వైద్యం వంటి వాటి విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. పెద్దలకు మేలు చేసే కార్పోరేట్ విధానాల వల్ల ధనికులు మరింత ధనికులు అవుతారు అని ఆయన చెప్పుకొచ్చారు. ఏ ప్రభుత్వం అయినా ధనవంతుల క్లబ్ గా మారరాదని ఆయన అభిప్రాయపడ్డారు. పచ్చని పొలాలను భూములను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసి ఆ భూములలో కాంక్రీట్ జంగిల్స్ నిర్మించడం వల్ల పేదలకే తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. సొంత భూములు కోల్పోయి వారు అక్కడే చిరుద్యోగులుగా కూలీలుగా మారిఒపతారని ఆయన అన్నారు. అదే విధంగా చూస్తే కనుక బడా పరిశ్రమల స్థాపన వల్ల రాష్ట్రానికీ పేదలకు దక్కే ప్రయోజనం అతి తక్కువగానే ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు పేదలను పైకి తీసుకుని వచ్చే కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని అన్నారు. మధ్యతరగతి వర్గం ఎక్కువగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని తనదైన విశ్లేషణ వింపించారు. పేదరికం ఎంత తగ్గితే అంతలా సమాజానికి మేలు అని అన్నారు.

# ఐదో విడత సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి

ఇటీవలే మే 13న నాలుగో దశ పోలింగ్ జరిగింది. ఇక, రేపు (మే 20) దేశంలో ఐదో దశ పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఐదో విడతలో భాగంగా 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్ లో 7, బీహార్ లో 5, ఒడిశాలో 5, ఝార?ండ్ లో 3, జమ్మూ కశ్మీర్ లో 1, లడఖ్ లో 1 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఐదో విడత బరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, రాజ్ నాథ్ సింగ్, పియూష్ గోయల్, బీజేపీ అధికార రాజీవ్ ప్రతాప్ రూడీ, లోక్ జనశక్తి అధినేత చిరాగ్ పాశ్వాన్, ఒమర్ అబ్దుల్లా తదితర ప్రముఖులు పోటీ చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన 4 దశల పోలింగ్ తో 379 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. ఈ నెల 25న ఆరో దశ, జూన్ 1న ఏడో విడత పోలింగ్ తో దేశంలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపడతారు. సోమవారం జరిగే లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 49 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. రాయ్‌బరేలి నుంచి రాహుల్‌గాంధీ, అమేథీ నుంచి స్మృతి ఇరానీ , లక్నో నుంచి రాజ్‌నాథ్ లాంటి ప్రముఖులు ఈ దఫా ఎన్నికల బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యింది. ఈనెల 20వ తేదీన 49 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఐదో దశలో యూపీ లో 14, మహారాష్ట్రలో 13, బెంగాల్ లో 7 స్థానాలు, బీహార్‌లో 5, ఒడిశాలో 5, జార?ండ్‌లో 3, జమ్ముకశ్మీర్, లడఖ్ లలో ఒక్కో స్థానంలో పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ పూర్తయ్యింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లో బీజేపీ , ఇండియా కూటమి మధ్య పలు స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంది. అయితే ఈ దఫాలో రెండు నియోజకవర్గాల పైనే అందరి కళ్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు కంచుకోటలైన ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, అమేథీలో ఆసక్తికర పోటీ నెలకొంది. రాయ్‌బరేలిలో సోనియాగాంధీ స్థానంలో రాహుల్‌గాంధీ పోటీలో ఉన్నారు. అమేథీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ అభ్యర్థిగా కేఎల్ శర్మ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారంలో అన్ని తానై నడిపించారు ప్రియాంకాగాంధీ. అమేథీతో పాటు రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలి నియోజకవర్గాల్లో ఆమె సుడిగాలి పర్యటనలు చేశారు. అమేథీలో చివరిరోజు భారీ రోడ్‌షో నిర్వహించారు . బీజేపీ కూడా అదేస్థాయిలో ప్రచారం చేసింది. అమేథీలో స్మృతి ఇరానీకి మద్దతుగా భారీ రోడ్‌షో



నిర్వహించారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. 2024 పార్లమెంట్ ఎన్నికలను కేంద్రం ఎన్నికల సంఘం మొత్తం ఏడు దశల్లో నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే మొత్తం నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా.. ఐదో దశకు సంబంధించిన ఎన్నికల ప్రచారం ముగిసింది. కాగా ఈ ఐదో దశలో లక్నో నుంచి రక్షణ మంత్రి రాజ్ నాథ్, అమేథీ నుంచి స్మృతి ఇరానీ, కైసర్ గంజ్ నుంచి బ్రిజ్‌భూషణ్ కుమారుడు కరణ్ పోటీలో ఉన్నారు. ఐదో దశలో మొత్తం 659 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. అదనపు బలగాలను పోలింగ్ కేంద్రాల దగ్గరకు తరలించారు.

# ఈ లోకేశ్ మాట్లాడితే 'పాపాల పెద్దిరెడ్డి' అంటాడు

మొదటి పేజి తరువాయి

పెద్దిరెడ్డి కంపెనీకి చెందిన వాహ నాలను విదేశాలకు పంపించే స్తున్నారని, సీఎం జగన్ విదేశాలకు చెక్కేశాడని టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల పట్ల ఆయన మండిపడ్డారు. టీడీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే తాము కూడా వీధుల్లోకి వచ్చి మాట్లాడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై ధ్వజమెత్తారు. ఈ లోకేశ్ మాట్లాడితే చాలు 'పాపాల పెద్దిరెడ్డి' అంటుంటాడని ఆరోపించారు. మీ నాన్నే పాపాల చంద్రబాబు... ఎంతోమందిని చంపించేశాడు.... వంగవీటి రంగా నుంచి పింగళి దశరథ వరకు అందరూ ఆయన బాధితులే... వారందరూ చనిపోయారు అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. అలాంటప్పుడు మీ నాన్నను పాపాల చంద్రబాబు అని పిలుచుకోవాలే తప్ప, నన్ను మాట్లాడినందువల్ల నీకు వచ్చేదేం లేదు అని స్పష్టం చేశారు. "నేను పాపాల పెద్దిరెడ్డినా, మంచి పెద్దిరెడ్డినా అనేది రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ అందరికీ తెలుసు. రాజకీయ విలువలను దెబ్బతీసే విధంగా మీరు ఇలా దుర్భాషలాడడం తగదు. రాజకీయాల్లో ఉండే వారందరూ ఇలాగే ఉంటారని ప్రజలు అనుకునేలా మీ ప్రవర్తన ఉంది. మీరు ఇదే విధంగా మాట్లాడితే మేం ఇంతకంటే ఎక్కువగా మాట్లాడగలం" అని పెద్దిరెడ్డి హెచ్చరించారు. "రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి... జూన్ 4న ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ తరుణంలో టీడీపీ లేనిపోని అబద్ధాలు, కుట్రలు, కుతంత్రాలకు తెరలేపింది. పెద్దిరెడ్డి వాహనాల్లో వేల కోట్ల డబ్బు, వజ్రాలను ఇతర దేశాలకు తరలిస్తున్నారని నారా లోకేశ్ ట్వీట్ చేశాడు. ఇలాంటి ఆరోపణలు చేసేముందు లోకేశ్ వాస్తవాలు గమనించాలా, లేదా? లోకేశ్ ను పప్పు అని ప్రజలందరూ



ఎందుకు పిలుస్తారో ఈ ట్వీట్ ను చూస్తేనే అర్థమవుతుంది. ఆ వాహనాలు ఆఫ్రికాలో మా ప్రాజెక్టు వద్దకు పంపిస్తున్నాం. ఆఫ్రికాలోని దారుస్సలామ్ పోర్టుకు వద్దకు వెళుతున్నాయి. వాహనాల్లో మేం ఏవైనా పంపిస్తుంటే ఇక్కడ కస్టమ్స్ చెకింగ్ ఉంటుంది, అక్కడ కూడా కస్టమ్స్ తనిఖీలు ఉంటాయి. అలాంటప్పుడు ఆ వాహనాల్లో డబ్బులు పెట్టేందుకు లోకేశ్ వంటి మూరు?లు తప్ప ఎవరూ సాహసించరు. మీరేమో చార్టర్డ్ విమానాల్లో సూట్ కేసులు సింగపూర్, దుబాయ్ పంపిస్తుంటారు... మీకు అది అలవాటు. అందుకే మాపై కూడా అలాంటి ఆరోపణలే చేస్తున్నారు. ఇలాంటి బుద్ధితక్కువ మాటలకే నిన్ను పప్పు అని పిలుస్తారు. ఇంతకంటే బుద్ధి హీనుడు దేవినేని ఉమామహేశ్వరరావు. నువ్వు ఐదేళ్లుగా ఇరిగేషన్ మంత్రిగా ఉండి, అనేక విధాలుగా లబ్ధి పొంది, వేలకోట్లు దోచుకుని, చంద్రబాబుకు దోచిపెట్టావు. ఇవాళ సిగ్గులేకుండా మాపై ఆరోపణలు చేస్తున్నావు. టిప్పర్లన్నీ ఇతర దేశాలకు పంపించేస్తున్నారు, పారిపోతున్నారు అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో, ఆఫ్రికా దేశాల్లోనూ మేం ప్రాజెక్టులు చేపడుతున్నాం... మా వాహనాలు అక్కడ కూడా ఉంటాయి. మేం 2011 నుంచే అక్కడ వ్యాపారం చేస్తున్నాం. మా వాహనాలకు ఇక్కడ పనిలేకపోతే విదేశాల్లో మేం చేపట్టిన స్వర్ణ మెటల్స్ అనే కాపర్ ప్రాజెక్టు వద్దకు పంపిస్తున్నాం. విదేశాల్లో మాకు ఫెర్రో సిలికా, ఫెర్రో మాంగనీస్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఒకటి పీఎల్ఆర్ అనుబంధ సంస్థకు చెందినది, మరొకటి జస్విన్ అనే అనుబంధ సంస్థది. కొత్తగా స్వర్ణ మెటల్స్ పేరుతో కాపర్ ప్రాజెక్ట్ చేపట్టాం కాబట్టి 100 వాహనాలు కావాల్సి రావడంతో, విడతల వారీగా ముంబయి పోర్టు నుంచి పంపిస్తున్నాం. వాస్తవాలు ఇలా ఉంటే... టీడీపీ నేతలు చిలువలుపలువలుగా ప్రచారం చేస్తున్నారు. ఆ వాహనాల్లో మేం ఏవేవో పంపించేస్తున్నాం, రాష్ట్రం నుంచి పారిపోతున్నాం, దేశం నుంచి పారిపోతున్నాం అని ఆరోపిస్తున్నారు. దేవినేని ఉమా నన్నే కాదు... ఇతర వైసీపీ నేతలను కూడా ఇదే రీతిలో మాట్లాడుతున్నారు. అందరూ విదేశాలకు పారిపోయేందుకు పాస్ పోర్టులు రెడీ చేసుకున్నారు, వీసాలు రెడీ చేసుకున్నారు అంటున్నారు. మా నాయకుడు (జగన్) విదేశాలకు వెళితేనేమో ఆయన పారిపోయినట్టు... వాళ్ల నాయకుడు (చంద్రబాబు) విదేశాలకు వెళితే వైద్య పరీక్షల కోసం వెళ్లినట్టంట! ఇలాంటి రాతలు రాసే పచ్చ పత్రికలు ఉన్నాయి కాబట్టే టీడీపీ వాళ్లు ఇలా మాట్లాడుతున్నారు. ఉమా నీకు బుద్ధి ఉందా? చంద్రబాబు దగ్గర ఏం తప్పు చేశావో... ఐదేళ్లు మంత్రిగా చేసి కూడా కనీసం టికెట్ తెచ్చుకోలేకపోయావు? నీ నియోజకవర్గంలో మా పార్టీ నుంచి వెళ్లిన నేతకు టికెట్ ఇచ్చారు. నువ్వు అంతకంటే అసమర్థుడివి కాబట్టే నీకు టికెట్ ఇవ్వలేదని అర్థమవుతోంది. అలాంటి నువ్వు మా గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది. నీకున్న పరిజ్ఞానం ఏమైంది... నువ్వు కూడా పిచ్చి లోకేశ్ మాదిరే మాట్లాడుతున్నావు" అంటూ పెద్దిరెడ్డి నిప్పులు చెరిగారు.

## అగ్నివీర్ పథకాన్ని చెత్తబుట్టలో వేస్తా

ఢిల్లీ దేశ ప్రజల భవిష్యత్తు అయిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఇండియా కూటమి పనిచేస్తుందని పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ పోల్ ర్యాలీలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీ తెచ్చిన అగ్నివీర్ పథక న్ని తాము అధికారంలోకి వచ్చాక చెత్త బుట్టలో వేస్తామని, జీఎస్టీని సరళీకరిస్తామని అన్నారు. బడా వ్యాపారవేత్తలకు బదులు చిన్న వ్యాపారులకు అండగా నిలుస్తామని అన్నారు. " రాజ్యాంగాన్ని రక్షించేందుకు మా కార్యకర్తలు అందరూ ఏకమయ్యారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బీజేపీ, మోదీ అంటున్నారు. కాబట్టి, దాన్ని రక్షించడం మా మాధ్యత" అని అన్నారు. గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లతో కూడిన లిస్టును తయారు చేస్తున్నట్టు చెప్పారు. వారికి తొలి ఉద్యోగం హక్కుగా కల్పిస్తామని, ఏటా రూ.1 లక్ష పారితోషికం ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ వాళ్లు 5 కిలోల రేషన్ ఇస్తే తాము 10 కిలోల రేషన్ ఇస్తామని రాహుల్ పేర్కొన్నారు. పేదలతో కూడిన జాబితా కూడా తయారు చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. ఈ కుటుంబాల నుంచి ఒక మహిళను ఎంపిక చేసి ఏటా రూ. లక్ష వారి అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. నెలకు రూ.8 వేల చొప్పున వాళ్ల అకౌంట్లలో టకటకా పడిపోతాయని చెప్పారు. తాను ఏ పదాలు వాడితే మోదీ కూడా తన ప్రసంగాల్లో అదే పదాలు వాడుతున్నారని అన్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చెబితే అదే మోదీ నోట తాను పలికిస్తానని సెటైర్ వేశారు. కాంగ్రెస్ కు అంబానీ, అదానీల నుంచి డబ్బులు అందుతున్నాయని ఆరోపిస్తున్న మోదీ ఈ విషయంలో దర్యాప్తునకు ఎందుకు ఆదేశించరని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ప్రధానితో డిబేట్ జరిగితే తాను అంబానీ-అదానీతో ఆయన సంబంధం ఏంటో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు. ప్రధానితో చర్చకు తాను ఎప్పుడైనా రెడీ అని అన్నారు. కానీ మోదీ మాత్రం కేవలం ఓ 10 మంది జర్నలిస్టులకు దాదాపు 35 ఇంటర్వ్యూలు ఇచ్చి సరిపెట్టారని పేర్కొన్నారు. అంబానీ-అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూ.16 లక్షల కోట్లు కట్టబెట్టిన మోదీ చిరు వ్యాపారులకు మాత్రం రిక్త హస్తాలు చూపించారని రాహుల్ విమర్శించారు. ఇతర పార్టీల నేతలు అనేక మంది అరెస్టు అవుతున్నారని, రాజ్యాంగాన్ని రక్షించడమే తమ తక్షణ కర్తవ్యమని రాహుల్ గాంధీ చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించండి

మొదటి పేజి తరువాయి



ఆదివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో గెలుపు మనదేనని, ఓటర్లు ఆలోచించి ఓటయ్యాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్నిసార్లూ గులాబీ పార్టీయే గెలుస్తూ వస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి స్వయంకృషితో పైకి వచ్చాడని, హైలీ ఎడ్యుకేటెడ్ వ్యక్తి అని చెప్పారు. ప్రధాని మోదీ అన్ని వర్గాలను మోసం చేస్తూ వస్తున్నడని, విభజన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని కేటీఆర్ చెప్పారు. బీజేపీ వాళ్ళు గుడికట్టి ఓట్లడుగుతున్నారని, అలాగైతే మనం కూడా యాదాద్రి ఆలయం కట్టామని అన్నారు. కాళేశ్వరం లాంటి ఆధునిక ఆలయాన్ని కూడా కేసీఆర్ కట్టారని, ఆయన పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ 1 స్థానంలో నిలిచిందని చెప్పారు. ఉమ్మడి నల్లగొండలో మూడు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని, యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మించామని గుర్తుచేశారు. చేసిన పని సరిగా చెప్పుకోలేక పోయామని, అందుకే ఓటమి పాలయ్యామని అన్నారు. మా పాలనలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని కేటీఆర్ తెలిపారు. రుణమాఫీపై కాంగ్రెస్ పూటకో మాట మారుస్తున్నదని విమర్శించారు. ఇవాళ తెలంగాణ ఆగమైందని, కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి అన్నింటిని మర్చిపోయిందని అన్నారు. ప్రశ్నించే గొంతుక, ధిక్కార స్వరం అయిన రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తే.. వాటి జాయినియంగ్ లెటర్లు పంచుతూ రేవంత్ రెడ్డి సొంత డబ్బా కొట్టుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలని మండిపడ్డారు. మన అభ్యర్థి రాకేష్ రెడ్డి విద్యావంతుడని, ఆయన ప్రత్యర్థి పచ్చి బ్లాక్ మైలర్ అని, సొల్లు కబుర్లు చెప్పే మోసగాడని అన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరుస్తా

ఖమ్మం : పార్టీలకు అతీతంగా పనిచేస్తానని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలుఅందజేస్తానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. 'మీ చెంతకే మీ మంత్రి పొంగులేటి' అనే నినాదంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మతల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామస్తులతో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల గురించి గ్రామపెద్దలు, ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. తరువాత పద్మశ్రీ వనజీవి రామయ్యతో కాసేపు ముచ్చటించారు. అనంతరం పోలేపల్లి, పల్లెగూడెం, గోళ్లపాడు, తీర్థాల, పొలిశెట్టిగూడెం, మంగలి గూడెం, తనగంపాడు, గూడూరుపాడు, ఎం. వెంకటయపాలెం, కాచిరాజుగూడెం, ఆరెకోడుతండా, ఆరెకోడు, చింతపల్లి, ఆరెంపుల గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గ ప్రజలను జన్మజన్మలా గుర్తుపెట్టుకుంటానని, వారి రుణం తప్పకుండా తీర్చుకుంటానని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ కోసం రూ. 50 లక్షలు.. కేఏ పాల్‌పై చీటింగ్ కేసు

మొదటి పేజి తరువాయి

కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతేడాది తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో పాల్ తనకు ఎల్బీనగర్ టికెట్ ఇస్తానని హామీ ఇచ్చి తన నుంచి రూ. 50 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. రూ. 30 లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లించగా, మిగతా రూ. 20 లక్షలు పలు దఫాలుగా పాల్‌కు నేరుగా చెల్లించినట్టు తెలిపారు. డబ్బులు తీసుకున్నప్పటికీ తనకు టికెట్ మాత్రం ఇవ్వలేదని పేర్కొన్నారు. కాగా, ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాల్ విశాఖ నుంచి ఎంపీగా, గాజువాక నుంచి ఎమ్మెల్యేగా బరిలోకి దిగారు. విశాఖలో పోలైన 14 లక్షల ఓట్లలో దాదాపు 9 లక్షలు తనకే వస్తాయని ప్రచారం చేసుకున్న పాల్‌పై అక్కడ కూడా కేసు నమోదైంది.

## ఈనెల 23న బుద్ధ జయంతి కరపత్రాన్ని ఆవిష్కరించిన

### బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు కొచ్చర్ల కమల రాణి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కమల రాణి కొచ్చెర్ల (శరణ బోధి) అధ్వర్యంలో మే 23 వ తారీకు న జరగబోవు 2587వ బుద్ధ జయంతి కరపత్ర ఆవిష్కరణ బౌద్ధ ఆరామాలు కారు కొండ రామవరం లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖు డాక్టర్ ఇన్నయ్య, రిటైర్డ్ సింగరేణి అధికారులు పులి మోహన్ , భోగే రాజనర్సు, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, షేక్ నబి, పాక వెంకటేశ్వర్లు, పీక మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతును గెలిపిద్దాం

### చట్ట సభలో మన గొంతును వినిపిద్ధం.





ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: వరంగల్- ఖమ్మం -నల్గొండ ఎమ్మెల్సీ పటాభాధ్ర అభ్యర్థి ఏనుగుల రాజేష్ రెడీ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి. ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, నిత్యం నిరుద్యోగుల కోసం పోరాడే నాయకుడు, అన్న అంటే నేనున్నా అనీ చెప్పే ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడు, ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్న ఖమ్మం నల్గొండ వరంగల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్ధిగ బరిలో ఉన్నాడని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులు మీ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఓటుగా వేసి అన్నాను. భారీ మెజారిటీతో గెలిపించి అన్నను శాసనమండలికిపంపించాల్సిందిగా కోరుతున్నాం. అన్నను శాసన మండలి కీ పంపల్సిందిగా కోరుతున్నాం మేధావులు యువకులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మాటలను నమ్మి ఓటు వేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం బిఆర్ఎస్ నాయకులు సైనికుల పనిచేస్తూ రాకేష్ అన్న కు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ములుగు జిల్లా నాయకుడు దుర్గం రాజ్ కుమార్ నాయకులను నాయకులను కోరారు.

## పగిడాలలకు పదవి ఎప్పుడు!!

### కష్టపడ్డ నాయకునికి గుర్తింపు లభించేనా!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** గత అసెంబ్లీ , ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వనపర్తి ,కొల్లాపూర్ నియోజక వర్గాలలో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కృషి చేసి తన పలుకుబడిని చూపించి పార్టీ కోసం పని చేసిన ప్రజా డాక్టర్ గా పేరు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని ఉన్నత పదవిలో బాధ్యతలు అప్పజెప్పాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, గతంలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన శ్రీనివాస్ రెడ్డి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీ నాయకునిగా ప్రజా డాక్టర్ గారు పేరు తెచ్చుకున్నారు, అనంతరం జరిగిన పరిణామాల వల్ల ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన నిరంతరం కొల్లాపూర్ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో తనకున్న క్యాడర్ ను పూర్తిస్థాయిలో బలపితం చేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి ప్రస్తుత రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘా రెడ్డి గెలుపు కోసం ఆయన చేసిన కృషి అంత ఇంత కాదు బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పగిడాల శ్రీనివాస్ రెడ్డి బీసీల్లో అధిక జనాభా గల ముదిరాజ్ కులస్తులను చైతన్యం పరచడంలో ఆయన సక్సెస్ అయ్యారు, అసెంబ్లీ ఎన్నికల తో పాటు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం లో విస్తృత ప్రచారం నిర్వహించి మల్లు రవి కి భారీ మెజార్టీ వచ్చే విధంగా ఆయన కృషి చేశారు, ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయడమే కాక పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కడుపేదరికంలో ఉన్న ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో ఆయన ముందు స్థానంలో ఉన్నారు, ఎప్పుడు ప్రజా సమస్యల పైన ప్రజల గురించి ఆలోచించే డాక్టర్ గా పేరు పొంది తక్కువ ఫీజులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రి నెలకొల్పి గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలకు ఆయన ఉచితంగా సేవలు చేసిన రోజులు కూడా ఉన్నాయి, ఇలాంటి ప్రజా డాక్టర్ కు కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి అప్పజెప్పాలని ఎన్నికలు పూర్తయిన తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఆయనకు కాంగ్రెస్ పార్టీలో మంచి ఉన్నత స్థాయి పదవి ఇవ్వాలని బీసీ ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేస్తున్నారు, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల లోపు కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుతున్నారు,

## మానుకోట జిల్లా ప్రధాన ఆసుపత్రిలో క్యాండిల్ లైట్ మెమోరియల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన

### సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి. రమేష్




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** ఆదివారం క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా మానుకోట జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో హెచ్ఐవి సోకి మరణించిన వారి జ్ఞాపకార్థం కోసం ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి సవంత్సరమ్ మే నెల మూడోవారం ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమం అని జిల్లా ప్రధాన ఆసుపత్రి సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి. రమేష్ వివరించడం జరిగింది. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారం మరియు దిశా వారి సహకారంతో నిర్వహించడం జరిగింది ఇది ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం అని వివరించారు. ఇందులో భాగంగా ఐసిటిసి కౌన్సిలర్ కుసుమా రమేష్, పి పి టి సి టి కౌన్సిలర్ సరస్వతి, ఎల్ ఏ సి ప్లస్ జ్యోతి, సర్వోదయ ఆర్గనైజింగ్ మానిటరింగ్ అధికారి యాకేందర్ ఎస్ ఎస్ కె ఔట్రీచ్ వర్కర్లు సర్వోదయ అవుట్రిచ్ వర్కర్లు, లింక్ వర్కర్ స్కీమ్స్ అవుట్ రీచ్ వర్కర్లు, పాజిటివ్ నెట్వర్క్ సిబ్బంది, వర్ద్ ఎన్జీఓ సిబ్బంది తదితరులు వివిధ విభాగాల వైద్యులు స్వచ్చందంగా వచ్చి పాల్గొన్నారు.

# అంతరిస్తున్న హరితహారం!!

### నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం!!

### చెట్లను నరుకుతున్న విద్యుత్ శాఖ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ప్రవేశపెట్టిన హరితహార కార్యక్రమం రోజురోజుకు అంతరించిపోతుందని ఎక్కడ కూడా చెట్లు కనిపించకపోతున్నాయని ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గత టీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం అటవీ కరణ 2015 జూలై 3 న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చిలుకూరి బాలాజీ దేవాలయంలో హరితహారం కార్యక్రమం చేపట్టడం లాంఛనంగా ప్రారంభించారు, అప్పటినుంచి తెలంగాణలో 33% భూభాగంలో హరితహారం కింద మొక్కలు నాటాలని పచ్చదనం కనిపించే విధంగా కృషి చేయాలని అటవీ శాఖ అధికారులతో పాటు ప్రతి ఒక్క రాష్ట్రంలోని వ్యక్తి కూడా ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు, అదే సంకల్పంతో గత ప్రభుత్వం 2016లో 46 కోట్ల మొక్కలను తెలంగాణ వ్యాప్తంగా నాటడం జరిగింది, కానీ హరితహార కార్యక్రమం గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కార్యక్రమం గొప్పది అయినప్పటికీ ఇటీవల ప్రభుత్వం మారడం కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు కావడం వల్ల హరితహారం అరచిపోతుందని ప్రజలు రైతులు ఆందోళనతో చేస్తున్నారు, ముఖ్యంగా కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు పెట్టి చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఈ మధ్యకాలంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్న సందర్భంలో విద్యుత్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న పచ్చని చెట్లు నరికి వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం షార్ట్ సర్క్యూట్ వల్ల





ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అందుకే విద్యుత్తు వైర్లకు లెవెన్ కె.వి వైర్లకు చెట్లు అడ్డం తగులుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికి అక్కడ పచ్చని చెట్లను నరికి వేస్తూ తొలగించడం పట్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు, ఒకపక్క ప్రభుత్వం హరితహార కార్యక్రమం కింద కొన్ని లక్షల కోట్ల మొక్కలు నాటాలని డబ్బులు ఖర్చు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న చెట్లు విద్యుత్ శాఖ అధికారుల కరెంటు షాకుకు బలైపోతున్నాయని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే ముందు అర్థరహితంగా అవగాహన లేకుండా విద్యుత్ శాఖ ఇష్టారాజ్యంగా విద్యుత్ స్తంభాలను ఇండ్లపైన చెట్ల మధ్యల ఏర్పాటు చేయడం వల్ల



ప్రజలు కూడా తమ తమ ఇండ్లపైన విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు, అయినా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల వర్షాకాలంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే తప్ప విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని అందుకే కరెంటు సరఫరాల్లో జాప్యం జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటికంటే ముందు ఉన్న చెట్లను సంరక్షించుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, విద్యుత్ శాఖ అధికారుల పైన జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని గత కొన్ని నెలల పాటు ఏమి తెలవనట్లు పట్టనట్లు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

## తుదిశ్వాస వరకు ప్రజా శ్రేయస్సుకోసం పరితపించిన బందెల నర్సయ్య

### కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.

### సంతాప సభలో ఘననివాళు లర్పించిన నేతలు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** చుంచుపల్లి : పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, కార్మికవర్గ శ్రేయస్సుకోసం తుదిశ్వాస వరకు పరితపించిన బందెల నర్సయ్య అన్నివర్గాలకు ఆత్మీయ నేతగా చిరస్థాయిగా నిలిచిపోతాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వర్కర్స్ యూనియన్ సీనియర్ నేత బందెల నర్సయ్య సంతాప సభ ఆయన స్వగృహం రుద్రంపూర్లో ఆదివారం జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు బందెల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ వర్కర్స్ యూనియన్ దివంగత నేత యూనియన్ కొమురయ్య అనుచరుడిగా సింగరేణి కార్మికవర్గానికి ఎనలేని సేవలందించాడని, సిపిఐ, ప్రజా సంఘాల భాద్యుడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారించిన ఘనత బందెలకు దక్కుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు అనునిత్యం కృషి చేశాడని కొనియాడారు. ప్రజా, కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించే నర్సయ్యను కోల్పోవడం ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. పార్టీ, ప్రజాసంఘాల్లో నాయకుడిగా కొనసాగుతూ నిస్వార్ధంగా సేవలందించారని, నిరాడంబరుడుగా నర్సయ్య జీవితం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదర్శమన్నారు. ఇలాంటి మహానేతను కోల్పవడం బాధాకరమని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని నేటితరం నాయకులు, కార్యకర్తలు ప్రజా జీవితానికి అంకితం కావడం ద్వారా పార్టీని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిహెచ్ పీఎస్ రాష్ట్ర నాయకులు మారుపాక అనిల్, ఏసురత్నం, లక్ష్మణ్, సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, మున్నా లక్ష్మికుమారి, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, డి శంకర్, రామంజనేయులు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కోనేరు సనాయకురాయణ, సీపీఐ నాయకులు డి శేషయ్య, వి.మల్లికార్జుమున్నా, వాసిరెడ్డి మురళి, వీ.పూర్ణచందర్ రావు, జి వీరస్వామి, బరిగెల సంపూర్ణ,కె. జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్ , ఎస్.కె. ఫయోం,బరిగెల భూపేష్, తోట రాజు, జోసఫ్,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తులకు రాజకీయ పార్టీలు ప్రధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు

### రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య

అన్నపురెడ్డిపల్లి /చంద్రుగొండ**(గౌతమ్ న్యూస్ ):** మున్నూరు కాపులకురాజకీ య ప్రాధాన్యత ఇవ్వాలి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులకు రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య డిమాండ్ చేశారు. శనివారం రాత్రి జరిగిన చంద్రుగొండ మండల ఆయన్న పాలెం లో లక్ష్య ఫంక్షన్ హాల్లోల్ ఆయన మున్నూరు కాపు సంఘం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్థానిక సంస్థల్లో మున్నూరు కాపులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన చైతన్య యాత్రలో భాగంగా మండలానికి వచ్చి మున్నూరు కాపులను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే ఏ ఎన్నికల్లో నైనా మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు తమ






మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో 24% మున్నూరు కాపులు జనాభాలో తమ వాటాను కలిగి ఉన్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం మున్నూరు కాపులకు దక్కాల్సిన పదవులు రాజకీయ ప్రాధాన్యత తగ్గటం లేదన్నారు. ఇకపై మున్నూరు కాపులు చూస్తూ ఊరుకోరని ఏ రాజకీయ పార్టీలకు అండగా ఉండబోవమని, తమకు అండగా ఉండే పార్టీలకు మాత్రమే మద్దతుగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా మున్నూరు కాపులు వార్డు ,ఎంపీటీసీ ,సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,జెడ్పిటిసి, సొసైటీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అర్హత కమిటీ కన్వీనర్ ఆది కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్, కో కన్వీనర్ లంక నరసింహారావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ఉపాధ్యక్షులు రాంగిశెట్టి రాము, సహాయ కార్యదర్శి కూసాల లక్ష్మీపతి, గౌరవ సలహాదారుడు శెట్టిపల్లి కృష్ణయ్య, సీనియర్ నాయకులు భూపతి రమేష్, ఆకుల శ్రీనివాసరావు, రంగశెట్టి నరేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల రాంబాబు, ఆళ్ల వెంకటేశ్వర్లు, గంగారపు సత్యనారాయణ, వంద్రుమెట్ల కోటేశ్వరరావు, ఆది మల్ల సత్యనారాయణ, గాజుల ప్రసాద్, సుంకర రామారావు, పసుపులేటి రాధాకృష్ణ, చల్ల మల్లయ్య, మక్కా రమేష్ ,ప్రశాంత్, బూస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటారు.. అడ్డువస్తున్నాయని నరికేశారు!

### హరితహారం చెట్లను హతం చేసిన విద్యుత్ అధికారులు.

### 120 చెట్లు నరికివేత!





కొండాపూర్(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా హరిత హారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మొక్కల సంరక్షణకు కృషి చేస్తుంది. ప్రతి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం జరుగుతుంది. కానీ దీని భిన్నంగా గత నాలుగు సంవత్సరాల క్రితం నాటిన మొక్కలు.. నేడు నీడనిచ్చే చెట్లుగా మారాయి. వాటిని ' విద్యుత్ శాఖ సిబ్బంది' విద్యుత్ హైటెన్షన్ వైర్లకు అడ్డువస్తున్నాయని నరికివేశారు. మల్లెపల్లి నుండి గొల్లపల్లి కి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపుల పచ్చని పోలాల ముందు ఆహ్లాదకరమైన వాత వరణంలో రోడ్డు పై వెళ్లె వాహన దారులకు నీడనిచ్చే చెట్లను నరికివేయడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ చూసుకోవడానికి లక్షలు వెచ్చిస్తుంది. అయితే సుమారుగా నాలుగు సంవత్సరాలుగా మొక్కలు పెరిగేందుకు నిత్యం నీటి సరఫరా, ట్రీ గార్డుల ఏర్పాటు, ఎంతో శ్రమించి చెట్లను పెంచితే భాధ్యత యుతంగా చెట్లను కొట్టెయడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. 120 చెట్లకు పైగా నరికివేసినట్లు గ్రామస్థులు చెపుతున్నారు. ఈ సంఘటన పై విద్యుత్ శాఖ ఏఈ ని అడగగా! విద్యుత్ లైన్ల కిందనే చెట్లు పెంచడం, తద్వారా ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని నరికి వేయడం జరిగిందన్నారు.





## శివ్వంపేట్ మండలం బిక్య తండా గ్రామపంచాయతీ లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్నా

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్





నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్ ):** మెదక్ జిల్లా శివంపేట్ మండలం బిక్య తండా గ్రామపంచాయతీ లోని శ్రీ నల్ల పోచమ్మ జాతర మహోత్సవంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మరియు శివంపేట్ మండల నాయకులు, భిక్య తండా గ్రామపంచాయతీ లోని నాయకులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు నవీన్ గుప్తా,బాసంపలి శ్రీనివాస్, మంతురి రమేష్ కోడకంచి శ్రీనివాస్, సేరీపలి నరేష్, రవీందర్ గౌడ్, జంగం వెంకటేష్, చండి వెంకటేష్,శివ ప్రసాద్, రత్నాపూర్ మహేష్, బసంపల్లి ప్రభ లింగం. కముని నాగేష్,ఇసుగారి అరుణ్, ఈసరపు శ్రీనివాస్, రాజేందర్, రామచంద్రనాయ, క్ బీమా, సురేష్ చౌహాన్, శివ్వంపేట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, బుచ్చ నాయక్, గన్య నాయక, పుల్ సింగ్, శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ఈ ప్రభుత్వ స్థలం నాదే

### ఒక ప్రభుత్వ ఉద్యోగిని భర్త పంచాయితీకి హుకుం జారి...

### సుమారు 45 లక్షల రూపాయల విలువ గల ప్రభుత్వ భూమి కబ్జా...





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగిని భర్త, ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను కాపాల్సిన భార్య భర్తలు ఇద్దరూ ప్రశాంతి నగర్ పంచాయతీని పరిధిలో ఉన్న ఒక ప్రభుత్వ భూమిపై కన్ను పడింది. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నానే భావనతో సదరు సంబంధిత అధికారులను తమ మాటలతో మభ్యపెట్టి సుమారుగా కొన్ని లక్షల విలువగల భూమిని కబ్జా చేశారు. కబ్జా చేసిన అనంతరం ఆ స్థలంలో ఒక భవన నిర్మాణాన్ని చేపట్టాడు. నిర్మాణం చేపట్టిన తొలి దశ నుంచి పంచాయతీ శాఖ నుంచి సదరు వ్యక్తికి నిర్మాణం నిలుపదల చేయవలసిందిగా పలుమార్లు సార్లు నోటీసులు ఇచ్చిన వాటిని బేకరత్ చేస్తూ భవన నిర్మాణాన్ని చేపడుతున్నాడు. ఉన్నత అధికారుల దృష్టికి దీన్ని తీసుకెళ్లిన భవన నిర్మాణం ఆపకుండా చేపట్టడం వెనక సంబంధిత అధికారులకి భారీ ముడుపులందయనే పలు ఆరోపణలు కూడా ఉన్నాయి. అసలు భవన నిర్మాణం ప్రభుత్వ ఉద్యోగిని భర్త కట్టిస్తున్నాడా లేక ఉద్యోగినే తన భర్తను అడ్డుపెట్టుకొని తన పేరు బయటకు రాకుండా అక్కడ నిర్మాణం కొనసాగిస్తుందా అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా కబ్జాలను,అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం వెనక పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ఆక్రమ కట్టాడాలని కూల్చివేసి ప్రభుత్వ ఉద్యోగినీ గా ఉండి ప్రభుత్వ భూములను కబ్జా చేసి వాటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుకుంటున్నారు.



## అఖిల భారతియా అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా కార్యదర్శిగా బండికట్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక




బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** బయ్యారం మండలానికి చెందిన బండికట్ల శ్రీనివాస చారి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార జిల్లా కార్యదర్శి గా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోటం జరిగింది,ఈ ఎన్నికలకు ప్రత్యేక అధికారిగా తమిళనాడు చెందిన పి.వెంకటేషన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు,ఎన్నికల అబ్జార్వర్ గా కోటేశ్వరరావు ఖమ్మం,ముఖ్య అతిగా అకీల భారతియా అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యదర్శి టి వి పుల్లంరాజు హాజరైనారు, బయ్యారం నుంచి వంగ రవి, మధుకర్ రెడ్డి, రాజేష్, వీర రెడ్డి, రాము, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్ననూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

### యువత కు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న

### మానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డానియల్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మానుకోట జిల్లా పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున మాట్లాడిన వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కాబట్టి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మానుకోట జిల్లా పట్టబద్రుల ఉప ఎన్నిక జిల్లా ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ తరఫున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఎంతో మంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి ని మనం ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని, అంతేగాక దేశం లేనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టూ రి కాల్ ని పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గేలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుంది అని కోరారు. ఇలాంటి నిస్వార్థమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరలు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, రమేష్ గౌడ్, విద్యాసాగర్, వెంకన్న, సత్యనారాయణ, నాగిరెడ్డి, వరలక్ష్మి, రామచందర్ పార్టీ కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ ఇండ్లకు డిమాండ్!!

### ఇందిరమ్మ గృహాలకు మోక్షం ఎప్పుడు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** కూడు, గూడు, గుడ్డ కల్పించినప్పుడే ప్రజల జీవితాలలో వెలుగులు విరాజిల్లుతాయి, ప్రభుత్వాలు మారిన ప్రజల జీవన విధానంలో మార్పు రావడం లేదు ఎన్నికల ముందు ఊక దంపుడు




ఉపన్యాసాలు, తప్పుడు హామీలు ఇవ్వడం అధికారంలోకి రావడం ఆ తర్వాత ఇచ్చిన హామీలు గాలికి వదిలి పెడుతున్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు, 1980 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి



స్వర్గీయ ఎన్టీ రామారావు కూడు, గూడు, గుడ్డ రెండు రూపాయల వ్యక్తులు బియ్యం పేరుతోనో తెలుగుదేశం పార్టీ అప్పట్లో ప్రభంజనం సృష్టించింది ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి స్వర్గీయ మాది ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శాసించారు, కానీ పేదలకు కనీస అవసరమైన గృహ నిర్మాణాన్ని సొంత ఇంటి కలలను నెరవేర్చలేక ఘోరంగా విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి, రాష్ట్రంలో ఇప్పటికి సొంత ఇల్లు లేక ఎస్సీ ఎస్టీ బీసీ పేద ప్రజలు పూరి గుడిసెలు, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మట్టి మిద్దెలలో జీవిస్తున్నారు, కానీ ప్రభుత్వాలు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మిస్తామని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గత టీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతోనో ప్రజలను దగా చేసిందని డబల్ బెడ్ రూములు అందక పేద ప్రజలు గత ప్రభుత్వం పై పూర్తిస్థాయిలో వ్యతిరేకతలో ఉన్నారు, ఆ తర్వాత ఈ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టి ఐదు లక్షల నిర్మాణం కోసం ఖర్చు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఆచరణలో అమలు కాలేదు, ప్రభుత్వం ఒకవేళ అమలు చేసినప్పటికీ ఐదు లక్షల రూపాయలకు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతుందని ప్రజలు మీనా వేషాలు లెక్కిస్తున్నారు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి



ఐదు లక్షల రూపాయలు ఏ మాత్రం సరిపోవని ప్రజలు అంటున్నారు, అందుకే ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాన్ని ఐదు లక్షల రూపాయలు బదులు తమ సొంత ఇంటి స్థలాలలో కంటైనర్ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ మధ్యకాలంలో సొంత ఇల్లు కల నెరవేరాలంటే ప్రభుత్వాలు ఎన్ని కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టిన సాధ్యం కాదు కావున ప్రతి ఒక్కరికి కంటైనర్ ఇల్లు నిర్మాణాన్ని చేపట్టి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు,

## అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో గిరిజనాభివృద్ధి అధికారి

### తక్షణమే చర్యలు తీసుకోవాలి

### స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి

### ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్





హన్మకొండ (**గౌతమ్ న్యూస్ ):** గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమ కళ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ట్రైబల్ వెల్ఫేర్ తెలంగాణ స్టేట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ... హనుమకొండ, జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ గత మూడు సంవత్సరాల క్రితం వచ్చినప్పటినుండి గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టించింది. అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ దగ్గర నుండి మధ్యవర్తి ఒక వార్డెన్ ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తూ మామూళ్లు ముటజేప్పిన వారికి ఒక హాస్టల్ ఉండగా అదనముగా మరోక హాస్టల్ కి ఇంఛార్జి వార్డెన్ ఇస్తానని చెబుతూ ఇదేంటని అడిగిన వారిని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. జనగామ, హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఒక్కొక్క వార్డెన్లకు రెండు,మూడు హాస్టల్స్ కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ వారి నుండి హాస్టల్ లో ప్రతినెల డైట్ బిల్స్ లో 20% కమిషన్ తీసుకొని పిల్లల హాజరు శాతం 100% వేసుకోండని తనకు అనుకూలంగా ఉన్న వార్డెన్లకు చెపుతూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించిన ప్రేమ కళ పై ఏసీబీ, విజిలెన్స్ ద్వారా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి అంశంపై సమగ్రమైన విచారణ జరిపించి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ప్రక్షాళన జరిగించాలని ఆయనకు కోరారు.డిటిడిఓ ప్రేమకళారెడ్డి అక్కడితో ఆగకుండా తనపై వస్తున్న ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి అదే గిరిజన తెగకు సంబంధించిన కుసంస్కార, గిరిజన జాతి పేరు చెప్పుకొని గిరిజనేతరులకు వత్తాసు పలికే కొంతమందితో భేరాసారాలు కుదుర్చుకొని తప్పును కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నం చేస్తూ.. గిరిజన సంఘాల మధ్య చీలికకు ప్రయత్నం చేస్తున్నారన్నారు .విజిలెన్స్ కమిటీ విచారణ తర్వాత వాస్తవాలు తెలుస్తాయని జాతి ద్రోహుల తీరు బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో LHPS స్టేట్ జనరల్ సెక్రటరీ వాసునాయక్, రాష్ట్ర నాయకులు మూడవత్ నరసింహ నాయక్,నూనవత్ హన్ను నాయక్,దరావత్ భాష నాయక్ పాల్గొన్నారు.

## నలగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీలు మల్లన్న ను గెలిపించాలి

### కాంగ్రెస్ నాయకులు విజయ్



డోర్నకల్ (**గౌతమ్ న్యూస్ ):** గత పది సంవత్సరాల నుండి ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అరికడుతున్న నలగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ నాయకత్వంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు కొలిపాక విజయ్ తెలిపారు, ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కాల సుమేత్ జైన్, కాల సుశీల్ కుమార్ మాదాసి నాయకత్వంలో విద్యావంతులు విద్యార్థులను బ్యాలెట్ పేపర్ లోని రెండో వరుసలో మల్లన్న పై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచార నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రజానాయకుడు నిత్యం ప్రజల మధ్య ఉంటూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం కృషి చేసిన మల్లన్న ఈనెల 27 తారీఖున జరగబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాసేవ సంక్షేమం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మండలంలో మంచి మెజార్టీ వస్తే ప్రతి సంక్షేమ కార్యక్రమాలు నెరవేరుస్తారని తీన్మార్ మల్లన్న అభివృద్ధి పథంలో నడిపిస్తారని తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యత ఓటు రెండో వరుసలో వేసి గెలిపించాలని కోరారు.

## మానుకోట పట్టణ కేంద్రంలో జీవన్ హాస్పటల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్





మహబూబాబాద్ జిల్లా (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జీవన్ జనరల్ - సర్జికల్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాదును తలపించేలా అదునతనమైన సౌకర్యాలను వసతులను కల్పిస్తూ ఇక్కడ ఏర్పరచినటువంటి హాస్పిటల్ ను మా అన్న కూడా ప్రజలు ఆదరిస్తారని భావిస్తున్న, మానుకోట జిల్లాలో సర్జికల్ కేర్ - లాప్రోస్కోపిక్ సర్జన్ మానుకోటలో చాలా తక్కువ మంది ఉన్నారు. మైసూర్ నూతన హాస్పిటల్ ప్రారంభించడం వలన మానుకోట ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే కష్టం తప్పింది అని అన్నారు. అనంతరం హాస్పటల్ యొక్క యజమాన్యం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ హాస్పిటల్ ఓపెనింగ్ కార్యక్రమంలో మండల నాయకులు, మహబూబాబాద్ పట్టణ కేంద్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ వార్డు కౌన్సిలర్స్, వివిధ విభాగాల నాయకులు యూత్ నాయకులు, హాస్పిటల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళి, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాల శౌరి, కోనేరు చిన్ని, భూక్య దాస్రు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ వ్యక్తి సుందరయ్య - నంబూరి మధు

### (సిపిఎం మండల కార్యదర్శి)



బయ్యారం, (గౌతమ్ న్యూస్ ): పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అనీ సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు అన్నారు.స్థానిక వేజెళ్ళ సైదులురావు భవన్ లో వల్లాల వెంకన్న అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి 39 వ వర్ధంతి సభలో మధు పాల్గొని మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అనివారు తెలిపారు. మార్క్సిస్టు సైదాంతిక భావాజాలం గల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని సుందరయ్య జీవితం ఆదర్శ వంత మైనదనీ,ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలనీ వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సుందరయ్య గారి 39 వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం,బస్టాండ్ సెంటర్లో,సంత రోడ్డు ఏరియాలలో మొక్కలు నాటి తమ విజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకుడు రాజన్న, మండల నాయకులు మెరుగు వెంకన్న, ఎన్ చంటి, తిరుపతిరావు,ఎన్ బొబ్బిలి, వెన్ను మోహన్,డి పెంటయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## మేధావులు ఆలోచించి.. అవకాశం ఇవ్వాలి...

### ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గుగులోతు సంతోష్ నాయక్



హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులను కలిసి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రమ సంఖ్య 51 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి గుగులోతు సంతోష్ నాయక్ అన్నారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుండి ఎంతోమంది పట్టభద్రులు చదివి ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, నిరుద్యోగులను కూలీలుగా మారుస్తున్నారన్నారు. ఇలాంటి పార్టీలకు స్వస్తి పలికి నాకు అవకాశం





ఇస్తే మీ సమస్యలను నా సమస్యలుగా పరిగణలోనికి తీసుకొని పట్టభద్రులు అందరికీ న్యాయం చేకూరే విధంగా నా కార్యచరణ ఉంటుందని, పార్టీ పరంగా కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా మీకోసం మీ భవిష్యత్తు కోసం వస్తున్నానని వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాలో ఉన్న పట్టభద్రులందరూ తప్పక నాకు అవకాశం కల్పిస్తే భవిష్యత్తులో మీకోసం అహర్నిశలు కష్టపడడానికి, పోరాటం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు.

# పోలీసులు అరెస్టు చేసిన సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులని వెంటనే కోర్టులో ఆధారపరచాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

బయ్యారం(గౌతమ్ న్యూస్ ): బయ్యారం:..సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్స్ ఎ. రాజన్న, దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరో నలుగురు కామ్రేడ్స్ ను వెంటనే కోర్టులో హాజరు పర్చాలి. సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ కే సముద్రం అంబేద్కర్ సెంటర్ లో అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం లో భాగంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్ రాజన్న దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరొకరిని వరంగల్ పోలీసులు ఆరెపల్లి సమీపంలో అరెస్టు చేశారని, వారికి ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కెసిఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నదని,గతంలో తాడువాయి లాంటి కుట్ర కేసులు ప్రజాసంఘాల నాయకులపై ఉపరాజ ద్రోహం కేసులు కేసీఆర్ ప్రభుత్వం బనాయించిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూసపల్లి కుట్రకేసిన బనాయించడంతోపాటు విప్లవ,ప్రజాసంఘాల కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధం కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. దేవి రెడ్డి తదితరులను అరెస్టు చేసి 24 గంటలకు సమయం కావస్తున్నా వారిని అరెస్టు చేసిన విషయం ప్రకటించడం లేదని అన్నారు. వారి ప్రాణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా చట్ట ప్రకారం వారిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ కేసముద్రము, తొర్రూర్ సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వరరావు, మహ్మద్ మాదార్, బట్ట మేకల రాజు, బెజ్జంకి బ్రహ్మచారి,మునిగంటి సుధాకర్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఏర్పాటు

హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండలోని ఆఫీసర్స్ క్లబ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్ గా పాల్గొన్న ఎండి కరీం మాట్లాడుతూ.. అన్ని పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో రాష్ట్ర ఖో ఖో సంఘం పరిశీలకులు జిపి విలియమ్స్, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్






అథారిటీ పరిశీలకులు శ్రీమన్నారాయణ, జిల్లా ఒలంపిక్ సంఘం పరిశీలకులు కైలాస్ యాదవ్, డీ వై యస్ వో అనిల్ కుమార్ల సమక్షంలో ఎన్నికను ఏకగ్రీవంగా తీర్మానం చేసామన్నారు. కొత్త కార్యవర్గ%శీ%లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా జంగా రాఘవరెడ్డి,తోట శ్యామ్ ప్రసాద్. కోశాధికారి గా గట్టుకొప్పుల సురేష్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఖో ఖో క్రీడా గత 15 సంవత్సరాలుగా ఎంతో పురోగతి సాధించింది అని అన్నారు. అలాగే రాబోయే కాలంలో మన వరంగల్ జిల్లా జట్టుతో పాటు తెలంగాణ రాష్ట్ర జట్టు జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు రూ. 1000000/- 10 లక్షలతో ఒక నెలరోజుల వ్యవధిలోనే మ్యాచ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఖోఖోసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ కృష్ణమూర్తి, విశిష్ట అతిథులుగా జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు యమ్ డీ అజీజఖాన్, హైదరాబాద్ జిల్లా ఖో



ఖోసంఘం ప్రధాన కార్యదర్శి పోచప్ప , జాతీయ స్థాయి ఖో ఖో రిఫరీ సామ రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారిణీలు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త కార్యవర్గ సభ్యుల వివరాలు

1. అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి 2. ప్రధాన కార్యదర్శి శ్రీ తోట శ్యాంప్రసాద్ 3. కోశాధికారి శ్రీ గట్టికొప్పుల సురేష్

### ఉపాధ్యక్షులు

1. కత్తి కుమారస్వామి 2. కుసుమ సదానందం 3. ఎం శ్యాంసుందర్ 4. పి నరేందర్ గౌడ్ 5. జి మల్లయ్య 6. ఎస్ చందర్ 7. ఎస్ కుమారస్వామి 8. సిహెచ్ రామ్మూర్తి

### సంయుక్త కార్యదర్శులు

1. ఎం రమణ 2. కోట రాంబాబు 3. ఏ శ్రీనివాస్ 4. జి సదానందం 5. రాజారపు రమేష్ 6. వీరగోని స్వప్న 7. జి సునీత 8. జి సుదర్శన్ 9. బొజ్జం రంజిత్

### ఈ సి మెంబర్స్

1. జి లక్ష్మీనారాయణ 2. ఎల్ నాగరాజు 3. ఎడ్ల రాజు 4. ఈ రాజేందర్

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు వై మధుకర్ రాజు



బయ్యారం(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు వై మధుకర్ రాజు కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు నిరుద్యోగ సమస్యపై నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల తెలియజేసిన తీన్మార్ మల్లన్న ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్లగొండ వరంగల్ ఖమ్మం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులు గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికులుగా పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు...రేపు ఇల్లందు లో జరగబోవు సభకు విద్యావంతులు, పట్టబద్రులు, నాయకులు, కార్యకర్తలు అత్యధి సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## కన్నెబోయిన జానమ్మ బౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

### జానమ్మ కు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పించిన న్యూ డెమోక్రసీ బయ్యారం ఎస్ డి ఎల్ సి నందగిరి వెంకటేశ్వర్లు



బయ్యారం(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురంలో కామ్రేడ్ కన్నెబోయినజానమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో తుది శ్వాస వదలడం జరిగింది.ఆమె మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ. కామ్రేడ్ జానమ్మ భౌతిక కాయం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు. రామచంద్రుల మురళి. గ్రామ కమిటీ సభ్యులు పూలమాలవేసి విప్లవ నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ జానమ్మ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు కామ్రేడ్ దొరన్నకుటుంబంతో విడదీయరా నీ బంధంగా ఉంటూ. కామ్రేడ్ దొరన్న అజ్ఞాత దళాల్లోకి వెళ్ళినతొలిరోజుల్లో కామ్రేడ్ దొరన్నను పట్టించమని తన భార్యను కుటుంబాన్ని ప్రభుత్వం. పోలీసులు తీవ్ర నిర్బంధాలకు గురిచేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్న తరుణంలో దొరన్న కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించి అన్నివేళలా సహాయ సహకారాలను అందిస్తూ తమ ఇంట్లో దాచుకున్న స్నేహశీలి



ధైర్యవంతురాలు కామ్రేడ్ జానమ్మ పోలీసులతో లాటి దెబ్బలు తిని కూడా ఆ కుటుంబానికి. పార్టీకి షెల్టర్ ఇస్తూ విప్లవద్యమానికి తన శక్తి మేరకు సహకరించిన గొప్ప వ్యక్తి అని . పార్టీకి అందించిన సహాయ సహకారాలు పార్టీ మర్చిపోలేనివని కొనియాడారు. పార్టీ తరపున కామ్రేడ్ దొరన్న కుటుంబం తరఫున మరొక్కసారి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నందగిరి సత్యం. బొల్లం సమక్క. వల్లాల బిక్షం. కమటం వీరయ్య. కొండ సాయమ్మ. దిడ్డి చంద్రయ్య. రావుల వెంకటమ్మ. దిద్ది లింగయ్య.తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

### ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి..



నర్సాపూర్(గౌతమ్ న్యూస్ ): హత్నూర మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో మే20 సోమవారం రోజున బిరప్ప కామరాతి కాలాణ్యం మహోత్సవంవానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి గారికి కరపత్రం అందించి ఆహ్వానించారు దానికి వారు స్పందిస్తూ తప్పకుండా వస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాయని వీరేందర్ మండల బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాజీ సర్పంచ్ బుచ్చన్న గారి మాణిక్ రెడ్డి మాజీఉప సర్పంచ్ కౌడిపల్లి యాదగిరి నర్సాగౌఢ్ గొల్ల శ్రీనివాస్ కురుమ నర్సింలు గ్రామ కురుమ సభ్యులు పాల్గొన్నారు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.. హత్నూర మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో మే20 సోమవారం రోజున బిరప్ప కామరాతి కాలాణ్యం మహోత్సవంవానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి గారికి కరపత్రం అందించి ఆహ్వానించారు దానికి వారు స్పందిస్తూ తప్పకుండా వస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాయని వీరేందర్ మండల బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాజీ సర్పంచ్ బుచ్చన్న గారి మాణిక్ రెడ్డి మాజీఉప సర్పంచ్ కౌడిపల్లి యాదగిరి నర్సాగౌఢ్ గొల్ల శ్రీనివాస్ కురుమ నర్సింలు గ్రామ కురుమ సభ్యులు పాల్గొన్నారు

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ ప్రయాణించే హెలికాప్టర్‌కు ప్రమాదం..!



ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న బృందంలోని హెలికాప్టర్‌లలో ఒకటి ప్రమాదానికి గురైనట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుందని ఇరాన్ అంతర్గత మంత్రి తెలిపారు. ఈ ఘటన సమయంలో హెలికాప్టర్‌లో రైసీతో పాటు విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీరబ్దొల్లాహియాన్, స్థానిక అధికారులు కూడా ఉన్నారని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని జోల్ఫా ప్రాంతానికి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుందని వెల్లడించింది. అధ్యక్షుడు రైసీ ప్రయాణించే హెలికాప్టర్‌తో పాటు కాన్వాయ్‌లోని మరో రెండు హెలికాప్టర్లు కూడా ఉన్నాయని పేర్కొంది. సెమీ-అధికారిక ఫార్స్ వార్తా సంస్థ నివేదికలను అనుసరించి రైసీ కోసం ప్రార్థన చేయాలని ఇరానియన్లకు పిలుపునిచ్చింది. ఇంటీరియర్ మినిస్టర్ అహ్మద్ వహిది స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు మరిన్ని వివరాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకోగా.. అప్పటికే వర్షం, గాలులతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, 63 ఏళ్ల రైసీ 2021లో ఇరాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నైతిక చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు.

# జన్యు పరిశోధనల వెలుగులో మన మూలాలు



సుప్రసిద్ధ జర్నలిస్టు, రచయిత, పరిశోధకులు కల్లూరి భాస్కరం రచన 'ఇవీ మన మూలాలు' గొప్ప పరిశోధనాత్మక గ్రంథం. పుస్తకం వేల లక్షల సంవత్సరాల మానవ జాతి పరిణామక్రమం వలసలు, విభిన్న ప్రాంతాల ప్రజల మధ్య ఘర్షణలు, సంబంధాలు, తదితరాలపై లోతైన పరిశోధనతో మానవ జాతి యావత్తు, విభిన్న వర్గాల సంపర్కంతో కొనసాగుతున్నదని భాస్కరం సోదాహరణంగా వివరించారు. ముందుమాటలో వాడ్రేవు చిన వీరభద్రుడు రాసినట్లుగా ఇలాంటి గ్రంథ రచనకు పూనుకోవడానికి చాలా ధైర్యం కావాలి. ధైర్యం ఎందుకు కావాలంటే మనమొక అసాధారణ పరిస్థితుల్లో జీవిస్తున్నాం. వాస్తవాలను అంగీకరించకుండా, మన మతం, మన భాష, మన చరిత్రను అధికార శక్తులు తమ ఆలోచనలకు అనుగుణంగా వక్రీకరిస్తున్నాయి. తమతో అంగీకరించని వారిని దేశద్రోహులని చిత్రీకరించడం, ఏం తినాలో, ఏ రకం దుస్తులు ధరించాలో, ఏం ఆలోచించాలో, ఏం రాయాలో ఎవరిని పూజించాలో ఆదేశిస్తూ, భావ ప్రకటనా స్వేచ్ఛను అణగదొక్కుతున్న సందర్భంలో బతుకుతున్నాం. మనుషులకు, రచయితలకు, తత్వశాస్త్రవేత్తలకు, వాస్తవాలు చెప్పేవారికి సంకెళ్లు వేయవచ్చు. కాని భావాలకు సంకెళ్లు వేయలేరు. పదుల వేల సంవత్సరాల్లో మానవజాతి నిరంతరం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వల?సవెడుతూ మరింత మెరుగైన జీవితం కోసం వెతుకుతూనే ఉంది. దేశాలు, సరిహద్దులు ఏర్పడక ముందు నుండి, ప్రారంభమై 21వ శతాబ్దంలో కూడా కొనసాగుతున్నది. గత శతాబ్దంలో వలసలుగా ఉన్న దేశాల నుండి యూరోపునకు వలసలు ప్రారంభమై, ప్రతిరోజు పెరుగుతున్నాయి. యూరోపులో, అమెరికాలో వలసల పట్ల అసహనం, భయం పెరుగుతున్నది. అప్పట్లో, ఒక్క అమెరికాకు తప్ప మిగతా దేశాలకు యూరోపియన్లు వలస వెళ్లింది దోచుకోవడానికే. ఇప్పుడు యూరోపుకు వర్ధమానదేశాల వారి వలసలు ప్రాణరక్షణ కోసం, బ్రతుకు తెరువు కోసం. ఇలాంటి దశలో ఘర్షణలు, సంపర్కాలు అనివార్యం. వలసలకు వ్యతిరేకంగా మితవాద శక్తులు రాజకీయ పార్టీలుగా రూపాంతరం చెంది, ఫాసిస్టు పద్ధతులకు పాల్పడుతున్నాయి. కోట్లాది ప్రజల వలసలు సాగుతున్నాయి. ఈ ఇరవై ఏళ్లలో భారతదేశం నుండి 23 లక్షల మంది వలస వెళ్లారు. హరప్పా జనంలో ఇరాన్ జన్యువులు ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు. శ్రీలంకలో ఇప్పటికీ అడవులలో నివసించే గిరిజనులలో భారతీయుల జన్యువులు ఉన్నట్టు, సిసియంబి పరిశోధనలు వెల్లడించాయని ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వార్త వచ్చింది. గ్రహదేవతలకు సంబంధించి పురాణాల కథలలో దేవుళ్లకు, భారత పురాణాలలో దేవుళ్లకు అనేక పోలికలు పేర్ల మార్పుతో కనబడుతాయి. భారతదేశం నుండి ప్రజలు గ్రీసు, యూరోపులకు గతంలో వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లేవుగాని, ఆ ప్రాంతం నుండి భారతదేశంలోకి రావటమో, లేక ఒక పాయ ఇటు భారత్‌వైపునకు, మరొక పాయ అటు యూరోపునకు ఉమ్మడి పురాణాలతో వెళ్లి వుండే అవకాశాలు ఉన్నాయి. వాస్తవాలను సక్రమంగా అర్థం చేసుకోవడానికే వాస్తవ చరిత్ర రచన అవసరం. వేల సంవత్సరాల క్రితం ఆర్యులు భారతదేశంలోకి వచ్చారంటే, ఇప్పుడు వాళ్ళు విదేశీయుల క్రింద లెక్క కాదు. యూదులు పాలస్తీనాను వేల సంవత్సరాలనాటి తమ మాతృభూమిగా ప్రకటించుకొని ఆక్రమించుకున్నారు. అలాంటి పరిస్థితులు ఇక్కడ లేవు. ఈ వలసల పరివర్తన గురించి సిగ్గుపడాల్సింది లేదు. కాని ఈ పరివర్తనాక్రమం గురించి, జన్యువుల మూలం గురించి అంగీకరిస్తే, తర్వాత సృష్టించబడిన మతాలు, కులాలు, ఇతర కృతిమ విభజనలు అర్థం లేనివని అంగీకరించాల్సి వస్తుంది. ఉత్తర అమెరికాలోని 26 కోట్ల జనాభాలో నేటివ్ అమెరికన్లు (రెడ్ ఇండియన్స్‌గా పిలవబడేవారు) కోటి పది లక్షల మంది, మిగిలిన 25 కోట్ల మంది వలసలు వచ్చినవారే. యూరోపు, ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజలు, అంతర్వర్ణ వివాహాల నూతన సంకర జాతి ప్రజలు కలిసి, అమెరికా అయింది. వాళ్లందుకు సిగ్గుపడటం లేదు. తాము నమ్మిన అంశాలను బలపరచుకోవడానికి, వేల సంవత్సరాల చరిత్రను వక్రీకరించడం అందుకే. భాస్కరం రచన జన్యు పరిశోధనల వెలుగులో చారిత్రిక సాక్ష్యాల పునర్విచారణ. ప్రశస్త పుస్తకం అనేక అంశాలను మేధావుల, ప్రజల దృష్టిని తీసుకువస్తున్నది. అసలు పాయింట్ ఇన్ని సంపర్కాలు, సంఘర్షణల తర్వాత మా మతం, కులం, పవిత్రమైనదని, ప్రపంచంలో ఉత్తమమైనదని చెప్పడం! మత విద్వేషాలు ఒకవైపు, స్వంత మతంలోని భిన్నకులాల మీద అసాధారణమైన వివక్ష మరోవైపు- ఈ రెండూ అర్థరహితమైనవి. ఊహాజనితమైన గతాన్ని పునరుద్ధరించాలనే వివేచన లేని ఆలోచన, ప్రపంచాన్ని మొత్తం ఇస్లామీకరణ చేయాలనుకునే జీహాదిస్టుల ప్రయత్నాలు ఒకే రకమైనవి. మానవులందరిలో రక్తం ఎరుపే. నీలి రక్తం లేదు. రక్తం చెడిపోతేనే రంగు మారుతుంది. పుస్తకంలో ఆఖరు అంశం "దక్షిణ గో గ్రహణంలో ఆర్యావర్తం" ఒక కొత్త కోణం నుండి రాయబడింది. ఉత్తర భారత ఆర్యావర్త శక్తులు, దక్షిణ భారతంలో ఆర్యావర్తం విస్తృతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఇది రాజకీయ పార్టీల మధ్య నాయకత్వ ఘర్షణ కంటే సైద్ధాంతిక ఘర్షణల కంటే, ఆర్యావర్త ఆలోచనలు, భాష, సంస్కృతి, మతం, దక్షిణ భారతంపైన రుద్దటానికి జరుగుతున్న ప్రయత్నంగా అర్థం చేసుకోవాలి. ఈ వైరుధ్యాలు ఎంతకాలం సాగుతాయనే విషయం ఆయన చరిత్రకు వదిలిపెట్టారు. ఈ కొత్త కోణంలో వాస్తవం ఉంది. అది యూదుల జాత్యహంకార ధోరణిలోకి పోతున్న ప్రమాదం కనపడుతున్నది. వందల సంవత్సరాలపాటు సాగిన ఈ ప్రయత్నం, మధ్యలో ముస్లిం రాజుల దాడులు, పాలన, బ్రిటిష్ వలస పాలన కారణంగా వచ్చిన 'గ్యాప్'తో వాయిదాపడి ఇప్పుడు మళ్లీ కొనసాగుతున్నదన్న ఆయన వాదన సమంజసమైనదిగానే కనపడుతున్నది. మానవజాతి ఒక్కటే అయినా, మతాలు, భాషలు, సంస్కృతి, ఆచారాలు, భిన్నమైనవి. పరస్పర సహనం, గౌరవంతోనే దేశాలు ఐక్యంగా నిలబడుతాయి. కల్లూరి భాస్కరం ఈ పుస్తకాన్ని అనేక రెఫరెన్స్‌లతో, కొత్తకోణం నుండి ఆలోచించి రాసారు. ఇదొక గొప్ప వైజ్ఞానిక రచన. మెదడు ద్వారాలను మూసుకున్న వారికి ఇది ఎక్కదు. జ్ఞాన చక్షువులు తెరుచుకోవాల్సిన నేటి యువత దీనిని చదవాలి, చర్చించాలి. ఈ గ్రంథం ఇంగ్లీషు, హిందీ తదితర భాషలలోకి అనువదించడం చారిత్రక అవసరం.

# గాంధీల కోటపైనే అందరి కళ్లు!

ఐదోవిడతలో రాయ్‌బరేలీ, అమేఠీ.. ఈ విడతలో యూపీలో 14సీట్లకు పోలింగ్

2019లో అమేఠీ సహా 13 సీట్లు బీజేపీ సొంతం.. రాయ్‌బరేలీలో కాంగ్రెస్ గెలుపు

ఈసారి రాయ్‌బరేలీపైనా బీజేపీ గురి

ఇక్కడ రాహుల్‌గాంధీ పోటీతో ఆసక్తి

రేపు 49స్థానాలకు ఐదోవిడత పోలింగ్



న్యూఢిల్లీ, : సార్వత్రిక ఎన్నికలు ముగింపునకు వస్తున్నాయి. ఈ నెల 20వ తేదీన ఐదో విడతలో 49 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, అందులో 14 నియోజకవర్గాలు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయి. గాంధీల కుటుంబంతో ముడిపడిన రాయ్‌బరేలీ, ఆమేఠీలకు ఈ విడతలోనే ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ విడత ఎన్నికలు దేశం దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. అలాగే.. గత ఎన్నికల్లో ఒక్క రాయ్‌బరేలీని తప్ప తక్కిన 13 సీట్లనూ యూపీలో బీజేపీ కైవసం చేసుకోవడం మరో విశేషం. అలాంటిదే మరో ముఖ్యమైన సీటు లఖనవూ. 2019 నాటి ఊపును ఈసారీ కొనసాగించడంతోపాటు రాయ్‌బరేలీని కూడా దక్కించుకోవాలని బీజేపీ పట్టుదలతో ఉంది. మోదీ గ్యారంటీలు, ఉచిత రేషన్, రామమందిరం వంటి అంశాలు తమకు కలిసివస్తాయని ధీమాతో ఉంది. అయితే, అదంత ఈజీ కాదని రాయ్‌బరేలీ రాజకీయ చరిత్రను చూస్తేనే తెలుస్తుంది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో రాయ్‌బరేలీ పేరు గాంధీల కుటుంబంతో ముడిపడిపోయింది. ఇన్నాళ్లలో మూడుసార్లు తప్ప (1977, 1996, 1998) ప్రతిసారీ గాంధీలే కేతనం ఎగురవేశారు. 20 ఏళ్లపాటు సోనియాగాంధీ ఇక్కడినుంచి పార్లమెంటుకు ఎన్నిక అవుతూ వచ్చారు. ఇప్పుడు తన కుమారుడు రాహుల్‌ను ఇక్కడ నిలిపారు. 'నా బిడ్డను మీకు అప్పగిస్తున్నాను' అంటూ రాయ్‌బరేలీ ప్రజలతో సోనియా అనడం ఈ నియోజకవర్గంతో గాంధీల కుటుంబానికి ఉన్న భావోద్వేగ బంధానికి నిదర్శనం. ఈ గాంధీల కోటపైనే బీజేపీ గురిపెట్టి ప్రచారాన్ని ఉధృతం చేసింది. కమలం పక్షాన రాష్ట్ర మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్ పోటీలో ఉన్నారు. అయితే, గాంధీల విజయం రాయ్‌బరేలీలో పక్కా అని, మెజారిటీ ఎంత అనేదే తెలియాల్సి ఉన్నదని ఓ రిక్షా కార్మికుడు అనడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి పెద్దఎత్తున వీచిన 2019 ఎన్నికల్లోనూ సోనియా 1.67 లక్షల భారీ మెజారిటీతో గెలిచారు.

'కూటమి'పైనే కాంగ్రెస్ భారం..

ఐదో విడతలో బీజేపీపై పోరుకు ఇండియా కూటమిపార్టీలపైనే కాంగ్రెస్ ఆధారపడనుంది. ఈ విడతలో మొత్తం 49 స్థానాలకుగాను, కాంగ్రెస్ కేవలం 18 చోట్ల మాత్రమే పోటీ చేస్తోంది. మిగతా స్థానాలలో కూటమి పార్టీలైన శివసేన(యూబీటీ), ఎస్పీ, ఆర్జేడీ, ఎన్సీపీ(శరద్‌పవార్) తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. ఇక బీజేపీ 40 చోట్ల పోటీ చేస్తోంది. మిగతా చోట్ల శివసేన(షిండే), ఇతర ఎన్డీఏ పక్షాలు బరిలో ఉన్నాయి. కాగా, జమ్మూలోని బారాముల్లాకు బీజేపీ దూరంగా ఉంది. ఆర్టికల్ 370తో జమ్మూకశ్మీర్‌లో తమపార్టీకి సానుకూల పవనాలున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నప్పటికీ ఇక్కడ అభ్యర్థిని ప్రకటించకపోవడం గమనార్హం. ఇక... మహారాష్ట్ర(13), పశ్చిమబెంగాల్(7), బిహార్, ఒడిశా(5), జార?ండ్(3), లద్దాఖ్(1) స్థానాల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

బరిలో ప్రముఖులు..

బిహార్‌లోని సరన్ నుంచి ఆర్జేడీ అధినేత లాలూ కుమార్తె రోహిణి అచార్య, హాజీపూర్ నుంచి రాంవిలాస్ పాశ్వాన్ చిరాగ్, ముంబై నార్త్ నుంచి కేంద్రమంత్రి గోయల్, ముంబై నార్త్ సెంట్రల్ బరిలో.. ముంబై దాడుల కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ బీజేపీ తరపున బరిలో ఉన్నారు. బారాముల్లాలో ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.

గాంధీలు దూరం..

ఆమేఠీ మరో కాంగ్రెస్ కంచుకోట. అయితే, ఈసారి గాంధీలు ఆమేఠీకి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో రాహుల్‌ను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఓడించి.. గాంధీల పరంపరకు గండికొట్టారు. ఈసారి గాంధీలు ఆమేఠీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ తరపున కేఎల్ శర్మ పోటీలో ఉన్నారు. ఆమేఠీలోనూ, రాయ్‌బరేలీలోనూ ప్రచారాన్ని ప్రియాంక తన భుజాలపై వేసుకుని.. ప్రతిష్ఠాత్మక విజయం కోసం శ్రమిస్తున్నారు. మరోవైపు.. స్మృతి ఆమేఠీలో బీజేపీకి మరోసారి విజయం అందించడానికి చెమటోడుస్తున్నారు స్మృతి ఇరు. ఇక...సీనియర్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లఖ్‌నవూలో హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. ఇక.. కైసర్‌గంజ్ సీటు ఇటీవలి వివాదాల కారణంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహిళా రెజ్లర్‌ల ఆగ్రహానికి, ఢిల్లీ ఆందోళనలకు కేంద్ర బిందువుగా ఉన్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు, కైసర్‌గంజ్ సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు బీజేపీ సీటు నిరాకరించింది. ఆయన కుమారుడు కరణ్ భూషణ్ సింగ్‌ను బరిలోకి దింపింది.

# మత స్వేచ్ఛను కాపాడతాం!

అయోధ్య నిర్మాణం పూర్తిచేస్తాం..

రామ మందిరం కూలుస్తామన్న మోదీ వ్యాఖ్యలు దారుణ అబద్ధాలు

ఇండియా' కూటమి నేతల ఫైర్

బుల్డోజర్ సంస్కృతి బీజేపీదేనని ఎద్దేవా




ముంబై, మే 18: ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య రామమందిరాన్ని బుల్డోజర్‌తో నేలమట్టం చేస్తారన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కూటమి పార్టీల అగ్రనేతలు నిప్పులు చెరిగారు. అయోధ్య నిర్మాణాన్ని పూర్తి చేయడంతోపాటు దేశంలో మత స్వేచ్ఛను కాపాడతామని స్పష్టం చేశారు. తన అబద్ధాలతో మోదీ ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదో దశ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం ఇండియా కూటమి అగ్రనేతలు కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, శివసేన(యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్‌లు ముంబైలో సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ఖర్గే మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లకు ఎలాంటి భంగం వాటిల్లదని, అవి అలానే కొనసాగుతాయని తెలిపారు. "మేం ఎవరి మీదా బుల్డోజర్ ప్రయోగించలేదు. బుల్డోజర్ సంస్కృతి బీజేపీదే. మోదీకి అబద్ధాలు చెప్పడం, ప్రజలను తపుదోవ పట్టించడం అలవాటైపోయింది" అని అన్నారు. "ఆయన(మోదీ) ఎక్కడికి వెళ్లినా సమాజాన్ని విభజించేలా మాట్లాడుతున్నారు" అని దుయ్యబట్టారు. "నా 53 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రధానిని ఎప్పుడూ చూడలేదు. సమాజాన్ని విభజించడం మోదీకి అలవాటుగా మారింది. విపక్షాలను విచ్ఛిన్నం చేసేందుకు బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు" అని ఖర్గే నిప్పులు చెరిగారు. మహారాష్ట్రలోని 48 పార్లమెంటు స్థానాలకు 46 స్థానాలను ఇండియా కూటమి కైవసం చేసుకుంటుందన్నారు.

వారికి కూటమి వ్యతిరేకం కాదు

ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ.. బీజేపీ నకిలీ పార్టీ అని, ఆర్ఎస్ఎస్ నకిలీ సంఘ్ అని దుయ్యబట్టారు. బీజేపీకి జన్మనిచ్చిన సంస్థను ఆ పార్టీ ఎప్పుడో వదిలేసిందని విమర్శించారు. జూన్ 4 నుంచి దేశానికి మంచి రోజులు రాబోతున్నాయని చెప్పారు. ఇండియా కూటమి హిందువులకు వ్యతిరేకం కాదని తేల్చి చెప్పారు. బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు.

మమత మాతోనే

బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తత్వంమతోనే ఉంటారని, ప్రభులో భాగస్వామ్యం అవుతామని ఆమె ఇటీవలే చెప్పారని ఖర్గే వ్యాఖ్యానించారు. మమతను నమ్మలేమన్న అధిర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. అధిర్ ఎలాంటి నిర్ణయాలూ తీసుకునే స్థాయిలో లేరని వ్యాఖ్యానించారు. "ఈ విషయంపై నిర్ణయం తీసుకునేది నేను, లేదా హైకమాండ్. మా నిర్ణయాలతో ఏకీభవించలేని వారు బయటకు పోవచ్చు" అని అధిర్‌ను ఉద్దేశించి ఖర్గే అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో.. మావోయిస్టులదని వ్యాఖ్యానించిన ప్రధానిపై ఖర్గే మండిపడ్డారు. "మీ(మోదీ) సలహాదారు ఎవరండీ? ఇది హాస్యాస్పదం. ప్రజలను ప్రతిసారీ మోసం చేయలేరు" అని అన్నారు.

# తమిళనాడులో విజృంభిస్తున్న డెంగ్యూ..

- 4 వేల మందికి పైగా పీడితులు




చెన్నై: రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రారంభానికి ముందే డెంగ్యూ జ్వరం విజృంభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 4 వేలమందికి పైగా డెంగ్యూ జ్వర పీడితులు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలందుకుంటున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. 'ఎడిస్' దోమకాటు వల్ల డెంగ్యూ జ్వరం వ్యాప్తి నివారించేలా ఆరోగ్యశాఖ అవసరమైన చర్యలను వేగవంతం చేస్తోంది. అయినప్పటికీ, వర్షం కారణంగా నీటిగుంటలు, కూలర్లలో మిగిలిన నీరు, పాత టైర్లు, చెత్తకుండీలు, డ్రైనేజీ కాలువల్లో ఎడిస్ దోమలు పెరుగుతుండడం వల్ల వాటిని నిర్మూలించేందుకు మలేరియా విభాగ సిబ్బంది ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ఈ నేపథ్యంలో, వర్షాకాలం ప్రారంభం కాకముందే డెంగ్యూ జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంపై ఆరోగ్యశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో జనవరిలో 1,200 మందికి పైగా డెంగ్యూ జ్వరపీడితులకు చికిత్సలందించినట్లు మెడికల్ రికార్డుల్లో నమోదైంది. నివారణ చర్యలు ముమ్మరం చేయడం వల్ల ఈ సంఖ్య మార్చి, ఏప్రిల్ నెలల్లో తగ్గింది. అయినప్పటికీ, మళ్లీ పలు జిల్లాల్లో డెంగ్యూతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. 2023లో రాష్ట్రంలో 8,953 మంది డెంగ్యూ జ్వరానికి గురికాగా, వారిలో చికిత్సలు ఫలించక ముగ్గురు మరణించారు. ఈ ఏడాది ఒక్కరు మాత్రమే ఈ జ్వరంతో మరణించినట్లు అధికారులు తెలిపారు. పెరంబలూరు, తేని, నామక్కల్, అరియలూరు, తిరువణ్ణామలై, దిండుగల్, కృష్ణగిరి, మదురై, కోయంబత్తూర్, తంజావూరు జిల్లాల్లో అంటువ్యాధుల వ్యాప్తికి కారణమైన క్రిముల నిర్మూలనకు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో డెంగ్యూ మాత్రమే కాకుండా చిన్న అమ్మవారు, విరేచనాలు, దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. జ్వరం వచ్చిన ఐదవ రోజు నుంచి రెండు, మూడు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని, కడుపు నొప్పి, రక్తస్రావం, నీరసం, బీపీ తగ్గిపోవడం, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలుంటే వెంటనే బాధితులు వైద్యులను సంప్రదించాలని ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు.

# స్మృతి ఇరానీపై ప్రియాంక సంచలన వ్యాఖ్యలు.. గత ఐదేళ్లలో...




ఢిల్లీ : కేంద్రమంత్రి, బీజేపీ అమేఠీ లోక్‌సభ స్థానం అభ్యర్థి స్మృతి ఇరానీని టార్గెట్ చేసుకొని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో ఆమె అమేఠీ అభివృద్ధి గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, అసలు ఈ ప్రాంతాన్ని బీజేపీ ఏమాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఈ ఐదేళ్ల కాలంలో అమేఠీ ఎన్నో కష్టాలను ఎదుర్కొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిషోరి లాల్ శర్మకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఆమె ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "గత ఐదేళ్లలో అమేఠీ ఎన్నో కష్టాలను చవిచూసింది. ఈ ప్రాంతం చాలా నష్టపోయింది. స్మృతి ఇరాని, బీజేపీ వాళ్లు అమేఠీ అభివృద్ధి గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. వాళ్లు మిమ్మల్ని తప్పుదారి పట్టించడం వల్లే గత ఎన్నికల్లో (2019) రాహుల్ గాంధీ ఓడిపోయారు" అని ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో కిషోరి లాల్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఆయన తన జీవితమంతా ఈ అమేఠీకే అంకితం చేశారని చెప్పారు. గత 40 ఏళ్లుగా కిషోరి లాల్‌కు అమేఠీతో అనుబంధం ఉందని.. తన తండ్రి రాజీవ్ గాంధీతోనూ కలిసి పని చేసిన చరిత్ర ఆయనకుందని పేర్కొన్నారు. అంతేకాదు.. తన తల్లి సోనియా గాంధీతో పాటు సోదరుడు రాహుల్ గాంధీతోనూ కిషోర్ లాల్ కలిసి పని చేశారని గుర్తు చేశారు. అమేఠీ తన ఇల్లు అని, ఈ ప్రాంతం ఓ కుటుంబం లాంటిదతామెప్పుడూ దూరంగా ఉండమని ప్రియాంక గాంధీ నొక్కి చెప్పారు. తమని.. దీనికి కుటుంబ సభ్యుల తరహాలోనే అమేఠీ ప్రాంత ప్రజలను చూసుకుంటామని, అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. కిషోరి లాల్‌తో పాటు రాహుల్ సైతం అమేఠీ తమ కుటుంబమని చెప్తూ ఉంటారని చెప్పిన ఆమె.. తాను అమేఠీతో పాటు రాయ్‌బరేలీ కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటానని మాటిచ్చారు. కాగా.. కాంగ్రెస్ కంచుకోట అయిన అమేఠీలో ఆ పార్టీ ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. కానీ.. 2019లో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓడిపోయారు. ఈసారి కిషోరి లాల్ ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

# మా పార్టీ నామరూపాలు లేకుండా చేసేందుకు మోడీ కుట్ర

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీపై ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కీలక ఆరోపణలు చేశారు. ఆదివారం కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ అరెస్ట్‌కు నిరసనగా ఆప్ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఆప్‌ను అంతం చేసేందుకు ప్రధాని మోడీ కుట్ర చేస్తున్నాడని మండిపడ్డారు. బీజేపీ నేతలు ఆపరేషన్ చీపురు మొదలు పెట్టారని అన్నారు. మరోవైపు బిభవ్ కుమార్‌ను అరెస్టు చేసిన తర్వాత, అతన్ని నాలుగు గంటల పాటు విచారించారు. అర్ధరాత్రి పోలీసులు బీభవ్‌ను తీస్ హజారీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు బిభవ్‌ను 5 రోజుల పోలీసు రిమాండ్‌కు పంపింది. దీంతో సీఎం కేజ్రీవాల్, ఆప్ ఎమ్మెల్యేలు ఇవాళ బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్తుండటంతో పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని చెప్పారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

# దేశ రాజధాని ఢిల్లీలో ఆప్ మరియు బీజేపీ




ఢిల్లీ : భారత రాజధాని అయిన ఢిల్లీలో రోజు రోజుకు రాజకీయ దుమారం పెరిగిపోతుంది. ఇక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీల మధ్య పచ్చగడ్డి వేస్తే మండిపోతుంది. ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ పై కేజ్రీవాల్ పీఏ బి భవ్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈ ఇష్యూ పై స్పందించిన సీఎం కేజ్రీవాల్ దమ్ముంటే తమను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. అలాగే ఈ రోజు ఢిల్లీలోని బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని తమ ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముట్టడిస్తామని పిలుపునిచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్ జైల్లో ఉండి ఇటీవల ఎన్నికల ప్రచారం కోసం బెయిల్ బయటకొచ్చారు. నాటి నుంచి బీజేపీని టార్గెట్ గా చేసుకున్న ఆయన విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. తనని, తన నేతలను జైల్లో పెట్టి లొంగదీసుకోవాలని చూస్తున్నారని.. బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే ఆప్ మంత్రులతో పాటు తనను కూడా మరోసారి జైలుకు పంపుతారని ఎన్నికల ప్రచారంలో చెప్పుకొస్తున్నారు. కాగా దీనిపై స్పందించిన బీజేపీ.. తప్పు చేసిన వారు ఎవరైన జైలుకు వెళ్లడం ఖాయమని.. అప్ మంత్రులు పలువురు త్వరలోనే జైలుకు పోవడానికి సిద్ధమయ్యారని బీజేపీ విమర్శలు కురిపిస్తుంది. దీంతో ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీ %జం% ఢిల్లీగా వాతావరణం మారిపోయింది. తాజాగా ఆప్ పిలుపుతో బీజేపీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున పోలీసులు, కేంద్ర బలగాలు మోహరించారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.?

## ప్రధాని మోడీ ప్రచారంలో ఆరుదేశాల రాయబారులు



ఢిల్లీ : ప్రధాని మోడీ బహిరంగ సభలో ఆరుదేశాల రాయబారులు పాల్గొన్నారు. సింగపూర్ హై కమిషనర్ సైమన్ వాంగ్, నేపాల్ రాయబారి శంకర్ పి శర్మతో సహా 20 మంది దౌత్యవేత్తల బృందం మోడీ బహిరంగ సభలో పాల్గొంది. ఈశాన్య ఢిల్లీలో నిర్వహించిన సభకు మోడీ హాజరయ్యారు. ఆ సభలోనే 20 మంది బృందం పాల్గొంది. ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలకు మే 25న ఒకే దశలో ఓటింగ్ జరగనుంది. ఈశాన్య ఢిల్లీ లోక్‌సభ స్థానంలో బీజేరీ పీ తరఫున మనోజ్ తివాబరిలో ఉన్నారు. ఆయనకు పోటీగా కాంగ్రెస్ నుంచి కన్హయ్య కుమార్‌పై ఎన్నికల బరిలో నిలిచారు. భారత్ లోని నేపాల్ రాయబారి శంకర్ పి శర్మ మాట్లాడుతూ ఆరుగురు రాయబారులతో సహా.. దాదాపు 20 మంది ప్రముఖులు ఈ ర్యాలీలో పాల్గొన్నారని తెలిపారు. నేపాల్ మాదిరిగానే భారత్ లో ఎన్నిక ర్యాలీలు ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని పేర్కొన్నారు.

## పిరికిపందలు వద్దు.. బబ్బర్ షేర్‌లు కావాలి



ఢిల్లీ : బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీకి పిరికిపందలు అవసరం లేదని అన్నారు. తమకు బబ్బర్ షేర్ (సింహాలు)లు కావాలని అన్నారు రాహుల్ గాంధీ. సీబీఐ, ఈడీ దాడులకు భయపడేవారు వద్దని బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఢిల్లీలో నిర్వహించిన ప్రచారంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీతో ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాను రెడీ అని అన్నారు. కొందరు వ్యాపారవేత్తలతో మోడీకి ఉన్న సంబంధాలపై ఆయన్ని ప్రశ్నిస్తానన్నారు. ఎన్నికల బాండ్లను ఎలా దుర్వినియోగం చేశారనే వాటిపైనే ప్రశ్నలు అడుగుతానని అన్నారు. తాను అడిగే ప్రశ్నలకు మోడీ జవాబు చెప్పలేరని.. అందుకే తనతో చర్చకు నిరాకరిస్తున్నారని విమర్శించారు. అంబానీ, అదానీల నుంచి టెంపోల నిండా డబ్బు కాంగ్రెస్ కు ఏమైనా అందిందా? అని మోడీ చేసిన కామెంట్లను గుర్తు చేశారు. అయితే, ఈ వ్యవహారంపై విచారణకు మాత్రం మోడీ అంగీకరించని రాహుల్ అన్నారు. రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్న.. బీజేపీ నుంచి దేశాన్ని రక్షించుకోవడమే అందరి బాధ్యత కావాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే అగ్నివీర్ స్కీంను తీసేస్తామని.. జీఎస్టీని సరళీకృతం చేస్తామని.. చిరు వ్యాపారులకు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇకపోతే, 'ఇండియా' కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాల్లో ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నాయి. మూడు స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయగా.. నాలుగింట్లో ఆప్ పోటీ చేస్తుంది. ఆరోవిడతలో భాగంగా ఈనెల 25న ఢిల్లీలో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు రానున్నాయి.

## కాంగ్రెస్, జేఎంఎంలు జార్ఖండ్‌ను దోచుకున్నాయి



హైదరాబాద్ : కాంగ్రెస్, జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) పార్టీలపై ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలకు అభివృద్ధి అంటే ఏంటో తెలియదని కేవలం దోచుకోవడం మాత్రమే తెలుసని ఆరోపించారు. జార?ండ్‌లోని జంషెడ్ పూర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచార ర్యాలీలో భాగంగా ప్రసంగించారు. 'కాంగ్రెస్, జేఎంఎంలకు అభివృద్ధి గురించి ఏమీ తెలియదు. అబద్ధాలు చెప్పడం. పదే పదే బిగ్గరగా మాట్లాడటం వారి ఏకైక పని. అంతేగాక పేదల సంపదను దోచుకోవడమే వారి లక్ష్యం' అని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను లాక్కునేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రతి రోజూ మోడీపై దుర్భాషలాడుతున్నారని చెప్పారు. జార?ండ్ ఎంతో సంపన్నమైన రాష్ట్రం అయినప్పటికీ ప్రస్తుతం బలహీనంగా మారిందని తెలిపారు. జేఎంఎం-కాంగ్రెస్ తమ ఖజానాను మాత్రమే నింపుకున్నాయని, రాష్ట్రం పేరు వినగానే నోట్ల కట్టలు గుర్తుకొస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని స్పష్టం చేశారు. జంషెడ్ పూర్‌లో బీజేపీకి అనుకూలంగా ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరోసారి కొవిడ్ కలకలం..
## వారం రోజుల్లోనే 25,900 కేసులు నమోదు




ఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగించిన కొవిడ్ మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. తాజాగా సింగపూర్‌లో వారం రోజుల్లోనే భారీగా కేసులు నమోదయ్యాయి. మే 5 నుంచి 11 వరకు 25,900 కి పైగా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో సింగపూర్ ప్రభుత్వం పౌరులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆదేశించింది. అలాగే కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆ దేశ ఆరోగ్య మంత్రి ఓంగ్ యే కుంగ్ సూచించారు. కొవిడ్ ప్రారంభ దశలో ఉన్నామని రోజు రోజుకూ కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. ఇది రాబోయే రెండు నుంచి నాలుగు వారాల్లో గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. మే 5 నుంచి 11 వరకు 25,900 కేసులు రాగా.. అంతకుముందు వారంలో 13,700 కేసులు నమోదయ్యాయి. గత వారం కంటే ప్రస్తుతం 90శాతం కేసులు పెరగడం గమనార్హం. అలాగే కొవిడ్‌తో ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఆస్పత్రిలో చేరేవారి సంఖ్య వారం ముందు 181 ఉండగా.. అది ప్రస్తుతం 250కి పెరిగింది. అంతేగాక ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ లో చేరే వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోందని ఓంగ్ యే కుంగ్ వెల్లడించారు. దానికి తగినట్టుగా ఆస్పత్రుల్లో సదుపాయాలు సిద్ధంగా ఉంచామని తెలిపారు. కేసుల పెరుగుదల నేపథ్యంలో అత్యవసరం కాని కేసులను ఆస్పత్రుల్లో లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోగులను ఆస్పత్రుల్లో చేర్చాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోనే చికిత్స అందించే విధానాన్ని కూడా సింగపూర్ ఆరోగ్య శాఖ పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వ్యక్తులు, వైద్యపరంగా బలహీనంగా ఉన్న వ్యక్తులు, తీవ్రమైన వ్యాధికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు కొవిడ్-19 వ్యాక్సిన్ అదనపు డోస్‌ను తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం సింగపూర్‌లో కేపీ1, కేపీ2 వేరియంట్ కేసులే ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. ఇవి ఇతర వేరియంట్ల కంటే ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని తెలుస్తోంది. కాగా, 2019 డిసెంబర్‌లో చైనాలో వెలుగుచూసిన కొవిడ్ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు

# 'ప్రజల చేత ఛీ కొట్టించుకున్నారు.. మీతో మాకు పోలికేంటి?'..



హైదరాబాద్ : చీమలపుట్టలో పాములు చేరినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. అనేక స్కాములు, అవినీతి కార్యక్రమాలకు ఆ పార్టీ నెలవు అని, 40 ఏళ్లపాటు సగటు భారతీయుడు తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజల చేత ఛీ కొట్టించుకున్న పార్టీ అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గతిలేక ప్రజలు అధికారంలోకి తీసుకొస్తే వారి డాబు, దర్పం, వసూళ్ళు మళ్లీ మొదలయ్యాయన్నారు. ఎంతకాలం ఈ దౌర్జన్యం భరించాలో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆదివారం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ బై పోల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లాలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం పాటించిన బీజేపీకి కాంగ్రెస్ తో పోలిక ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఇర్రలవెంట్ అని, ఆ పార్టీ గురించి ప్రజల్లో చర్చ జరగడం లేదన్నారు. కేసీఆర్ తీరును అర్థం చేసుకున్న తర్వాత ఆయన్ను గౌరవించడం అధర్మం అని, కొనసాగించడం రాష్ట్రానికి క్షేమమే కాదు అని ప్రజలు ఇంటికి పంపించారన్నారు.

కాంగ్రెస్ పార్టీ నైజం తెలిసిన వాడిని:

కాంగ్రెస్ పార్టీ నైజం తెలిసిన వాడినని ఆ పార్టీ హామీల వల్ల ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు మాట్లాడుతున్నారని హెచ్చరించారు. అమలు కానీ అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. కానీ మోడీ దేశం ముఖ్యం అని భావించి ప్రపంచంలో దేశాన్ని మంచి స్థానంలో పెట్టాలని కృషి చేస్తున్నారని, పవర్ ఓరియెంటెడ్ కాకుండా పీపుల్స్ ఓరియెంటెడ్ పాలన అందిస్తున్నారన్నారు. అందువల్లే 10 ఏళ్ల పాలన తర్వాత కూడా ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని దేశ ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేధావులంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎవరి క్యారెక్టర్ ఏమిటి? ఎవరి కమిట్మెంట్ ఏంటో చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ సంకీర్ణ రాజకీయాలకు స్వస్తి పలికారని.. 1వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదవ ఆర్థిక వ్యవస్థకు తీసుకు వచ్చారన్నారు. దీనిని మూడవ స్థానానికి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నట్లు చెప్పారు.

ప్రజలకు బాధ వస్తే అంతిమ భారం దేవుని మీదనే ఉంటుందని ఈ విషయం కొంత మంది నాయకులు మర్చిపోతున్నారు కానీ ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ రామ మందిరాన్ని నిర్మించి దేశానికి అంకితం చేసిన నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. సామాజిక సమతుల్యాన్ని పాటించిన పార్టీ బీజేపీ అన్నారు. 27 మంది ఓబీసీలు, 12 మంది దళిత, 8 మంది గిరిజన ఐదు మంది మైనారిటీ మంత్రులు ఉన్న ఏకైక క్యాబినెట్ నరేంద్ర మోడీ క్యాబినెట్ అన్నారు. ఒక మహిళను ఆర్థిక మంత్రి చేసిన ఘనత మోడీదని, యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ మహిళా బిల్లును పెట్టలేకపోయింది కానీ దానిని అమలు చేసి చూపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. 33% మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించామని మీకు మాకు పోలిక ఏంటని విమర్శించారు.

22వ తేదీ వరకు అక్కడే:

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగాంగా ఈటల రాజేందర్ మరో నాలుగు రోజులు నల్గొండ జిల్లాలోనే మకాం వేయనున్నారు. ఈ మేరకు ఇవాళ నల్గొండ చేరుకున్న ఆయన ఈనెల 22వ తేదీ వరకు అక్కడే ఉండి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# ఐదో విడత పోలింగ్?కు అంతా రెడీ..
# 49 లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు




ఢిల్లీ : సోమవారం జరిగే లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 49 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. రాయ్‌బరేలి నుంచి రాహుల్‌గాంధీ, అమేథీ నుంచి స్మృతి ఇరానీ , లక్నో నుంచి రాజ్‌నాథ్ లాంటి ప్రముఖులు ఈ దఫా ఎన్నికల బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యింది. ఈనెల 20వ తేదీన 49 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఐదో దశలో యూపీ లో 14, మహారాష్ట్రలో 13, బెంగాల్ లో 7 స్థానాలు, బీహార్‌లో 5, ఒడిశాలో 5, జార?ండ్‌లో 3, జమ్ముకశ్మీర్, లడఖ్ లలో ఒక్కో స్థానంలో పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ పూర్తయ్యింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లో బీజేపీ , ఇండియా కూటమి మధ్య పలు స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంది. అయితే ఈ దఫాలో రెండు నియోజకవర్గాల పైనే అందరి కళ్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు కంచుకోటలైన ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, అమేథీలో ఆసక్తికర పోటీ నెలకొంది. రాయ్‌బరేలిలో సోనియాగాంధీ స్థానంలో రాహుల్‌గాంధీ పోటీలో ఉన్నారు. అమేథీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ అభ్యర్థిగా కేఎల్ శర్మ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారంలో అన్ని తానై నడిపించారు ప్రియాంకాగాంధీ. అమేథీతో పాటు రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలి నియోజకవర్గాల్లో ఆమె సుడిగాలి పర్యటనలు చేశారు. అమేథీలో చివరిరోజు భారీ రోడ్‌షో నిర్వహించారు . బీజేపీ కూడా అదేస్థాయిలో ప్రచారం చేసింది. అమేథీలో స్మృతి ఇరానీకి మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. 2024 పార్లమెంట్ ఎన్నికలను కేంద్రం ఎన్నికల సంఘం మొత్తం ఏడు దశల్లో నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే మొత్తం నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా.. ఐదో దశకు సంబంధించిన ఎన్నికల ప్రచారం ముగిసింది. కాగా ఈ ఐదో దశలో లక్నో నుంచి రక్షణ మంత్రి రాజ్ నాథ్, అమేథీ నుంచి స్మృతి ఇరానీ, కైసర్ గంజ్ నుంచి బ్రిజ్‌భూషణ్ కుమారుడు కరణ్ పోటీలో ఉన్నారు. ఐదో దశలో మొత్తం 659 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. అదనపు బలగాలను పోలింగ్ కేంద్రాల దగ్గరకు తరలించారు.

## నోటా నొక్కితే.. అభ్యర్థులే గల్లంతు.. ఫలితాలే తారుమారు.. నోటాకు అంత పవర్ ఉందా?




నోట్.. నోటా.. ఏది కావాలి. డబ్బు తీసుకుని మా పార్టీకి ఓటేస్తావా? తీసుకోకుండా నోటాకి వేస్తావా? తేల్చుకో ఓటరు మహాశయా. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న ట్రెండ్ ప్రకారం పైసా లేనిదే బయటికొచ్చే ప్రసక్తే లేదు. తమకు డబ్బు అందిందా ఓటు వేస్తాం.. లేకుంటే ఇంట్లోనే ఉండిపోతాం. అలా కాకుండా డబ్బు తీసుకోం.. ఓటు మాత్రం వేస్తాం. అనేవారు మాత్రం నోటాకే ఎక్కువగా నొక్కుతున్నారు. ఈ నోటా వల్లే కొన్ని నియోజకవర్గాల్లో ఫలితాలు మారిపోతున్నాయి. కొందరు అభ్యర్థుల భవిష్యత్ నిర్ణయించబడుతోంది. అంతపవర్ ఉంది ఈ నోటాలో. చివరికి పవన్ నోట కూడా నోటాపై ఆవేదన వ్యక్తమైందంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నోటా మీట.. నొక్కితే బాక్సు బద్దలవ్వాలి.. అభ్యర్థుల గుండెలు పగిలిపోవాలి. ఈ మాట ఎందుకు చెబుతున్నామో.. వచ్చే కొద్ది నిమిషాల్లోనే అందరికీ అర్థం అవుతుంది. ఈవీఎం బాక్సుపై సైలెంటుగా చివరి స్థానంలో ఉండే నోటా%ొ% ఎంత వయొలెన్స్‌ని క్రియేట్ చేస్తోందో చాలామందికి తెలియదు. నోటా ఓట్లు పెరిగే కొద్దీ.. కొంత మంది అభ్యర్థుల అడ్రస్‌లు గల్లంతవుతుంటాయి.. పార్టీల పవర్ పడిపోతుంటుంది.. ప్రజాస్వామ్య పదును మాత్రం పెరుగుతూ ఉంటుంది. ఒక్కో నోటా ఓటు ఎంత విలువైనదో.. ఎన్నికల్లో బరిలో దిగే పార్టీలను అడిగితే ఈజీగా చెబుతాయి. వంద నోటా ఓట్లు పోలైన నియోజకవర్గంలో.. 99 ఓట్ల తేడాతో ఓడిన అభ్యర్థిని అడిగితే ఆ కడుపులో ఉన్నదంతా కక్కుతారు. అంత పవర్ ఉంటుంది ఈ నోటాలో. ఏదో లో నాతో అంత ఈజీ కాదని హీరోయిన్ చెబుతుంది. ఎన్నికల్లోనూ అంతే.. నోటాతో అంత ఈజీ కాదు. అభ్యర్థులకు రక్త కన్నీరు తెప్పిస్తున్న నోటా అసలు ఉండాలా వద్దా? నోటాకి ఓటు వేయాలా వద్దా? నోటా.. నాకు ఈ అభ్యర్థులెవరూ నచ్చలేదు. అందుకే నోటాకి ఓటు వేస్తున్నా అనేది ఓటర్ వాదన. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూస్తే.. నోటా ఓట్లు షాక్‌కు గురిచేస్తున్నాయి. కొంత మంది అభ్యర్థులను దారుణంగా ఓడించాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం లక్షా 68వేల ఓట్లు నోటాకి పడ్డాయంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఒక్కో నియోజకవర్గంలో వేలల్లో నోటా ఓట్లు పోలయ్యాయి. చేవెళ్ల నియోజకవర్గంలో గెలిచిన అభ్యర్థికి వచ్చిన ఆధిక్యం కేవలం 268 ఓట్లు.. అదే నోటాకి పోలైన ఓట్లు 1,423. దేవరకద్రలో ఆధిక్యం 1,392 అయితే.. నోటాకి వచ్చిన ఓట్లు 1,706. ఇక జుక్కల్, యాకుత్‌పురాలో ఆధిక్యానికి, నోటాకి పెద్ద తేడా లేదు. ఇలా తెలంగాణ ఎలక్షన్స్‌లో నోటా పవర్ చూపించింది. ఒకవేళ నోటానే లేకుంటే.. అదే ఓట్లు రెండో అభ్యర్థికి పడుంటే పరిస్థితి వేరేలా ఉండేది. తెలంగాణలో 0.73శాతం నోటా ఓట్లు పోలయ్యాయి. అధికార ప్రతిపక్ష పార్టీకి కేవలం ఒకటిన్నర శాతం ఓట్ల తేడా ఉంది. అంటే.. నోటా రోజు రోజుకు ప్రభుత్వాలను డిసైడ్ చేసే స్థాయికి ఎదుగుతోంది. ఇంకాస్త ముందుకు పోతే.. 2019 ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో నోటా ప్రభావం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఒక్కో నియోజకవర్గంలో వేలల్లో ఓట్లు నమోదయ్యాయి. మల్కాజ్‌గిరిలో 17వేలు, వరంగల్ ఎస్సీ నియోజకవర్గంలో 18వేలు, మెదక్, ఖమ్మంలో 15వేలు, గిరిజన నియోజకవర్గం అయిన ఆదిలాబాద్‌లో 13వేల నోటా ఓట్లు పడ్డాయంటే.. అక్కడి ప్రజల్లో, ఆ ఓటర్లలో ఎంత చైతన్యం ఉందో అర్థం అవుతోంది. 2019 ఎంపీ ఫలితాల్లో మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా గెలిచిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి.. 10వేల 919ఓట్ల మెజార్టీతో గెలిస్తే.. ఆ సమయంలో నోటాకి పోలైన ఓట్లు 17వేల 893. ఇక భువనగిరి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 5వేల219ఓట్ల తేడాతో తన సమీప ప్రత్యర్థిపై నెగ్గితే, నోటాకి పోలైన ఓట్లు 12వేల 21. జహీరాబాద్‌లో 6,229ఓట్ల మెజార్టీతో గెలిచారు బీబీపాటిల్. ఆసమయంలో నోటాకి 11వేల 140 మంది నొక్కారు. అంటే.. ఈ నియోజకవర్గాల్లోనోటానే కీలకంగా మారింది. నోటా అనే ఆప్షన్ లేకుంటే.. ఆసమయంలో ఫలితాలు తారుమారు అయ్యుండేవి కూడా. అంత పవర్ ఉంది ఈ నోటాకి. అందుకే నోటాతో అంత ఈజీకాదు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, అభ్యర్థి వ్యతిరేక ఓట్లు, ఫ్రస్ట్రేటెడ్ ఓటర్స్ దీనికి నొక్కుతుండడం వల్ల ఫలితాలు తిరగబడుతున్నాయి. ఎవరూ నచ్చలేదని నిర్ణయించుకుని ఓటేసే ప్రజలు 100 మందిలో ఒకరిద్దరు ఉంటే ఎక్కువ. అటూ ఇటూగా సగటున 1 శాతం లోపే ఈ గుర్తుకు ఓట్లు పోలవుతుంటాయి. ఈ మధ్యన 2023 ఏడాది చివర్లో జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో చత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 1.5 శాతం ఓట్లు నోటాకు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. తద్వారా ఆ మేరకు ఓటర్లు తమ నిరసన వ్యక్తం చేసినట్టు రికార్డవుతోంది. ఇక నోటా బాధితులు ఎవరు? ప్రధాన పార్టీలా? చిన్న పార్టీలా? ఎందుకు ఈ పరిస్థితి వస్తోంది? అభ్యర్థుల తలరాతలు ఎలా మారుతున్నాయి అనేదానికి చిన్న ఉదాహరణే.. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ. కొత్త పార్టీయే.. 2019లో తొలిసారి పోటీ చేసిన ఈ పార్టీ.. చాలా చోట్ల నోటా వల్ల బాధింపబడింది. పవన్ రెండు చోట్లా ఓడిపోవడానికి కారణం కూడా నోటా ఓటర్లే. అందుకే నోటాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు జనసేన చీఫ్ పవన్ కల్యాణ్. నోటాకి ఓటేసే మేధావులు అంటూ ఆయన సంబోధించడం ఆయనలోని ఆక్రోషానికి తార్కాణం.ఇలా అభ్యర్థులు నోటాపాట్లు పడుతున్నారు. అటు ఓటర్లను తమకు ఓటు వేయమని అభ్యర్థించడమే కాదు.. బాబ్బాబు నోటాకి మాత్రం ఓటు వేయొద్దని ప్రచారం చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్, బీజేపీ కన్నా నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. 2019లో ఏపీలోని 25 లోకసభ స్థానాల్లో నోటాకు 1.5 శాతం ఓట్లు పడ్డాయి. బిజెపికి కేవలం 0.96 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాంగ్రెసుకు మాత్రం 1.29 శాతం ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలోని 175 శాసనసభ స్థానాల్లో నోటాకు 1.28 శాతం ఓట్లు పడగా, బీజేపీకి 0.84 శాతం, కాంగ్రెసుకు 1.17 శాతం ఓట్లు పోలయ్యాయి. అంటే జాతీయ పార్టీలను అంతగా వ్యతిరేకిస్తున్నారు ప్రజలు. అవసరం అయితే నోటాకైనా నొక్కుతాం కానీ.. సదరు పార్టీలు అక్కర్లేదన్న వాదన కనిపిస్తోంది. ఈ నోటాతో తెలుగు రాష్ట్రాల్లో ఇంత మంది బాధిత పార్టీలు, బాధిత అభ్యర్థులు కనిపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్ సభ స్థానాల్లో అరకు ఒకటి. ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న అరకు పేరుతోనే ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటైంది. దాదాపు 15.39 లక్షల మంది ఓటర్లున్న ఈ ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం 2019 సార్వత్రిక ఎన్నికల్లో నోటా ఓట్లు ఎక్కువగా పోలైన నియోజకవర్గాల్లో దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. 2019 ఎన్నికల్లో బీహార్‌లోని గోపాల్‌గంజ్ (ఎస్సీ) నియోజకవర్గంలో అత్యధికంగా 'నోటా'కు ఓట్లు పోలైతే, ఆ తర్వాతి స్థానంలో అరకు(ఎస్టీ) రిజర్వ్ నియోజకవర్గం నిలిచింది. గోపాల్‌గంజ్‌లో 51,660 ఓట్లు 'నోటా'కి రాగా, గిరిజన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఉన్న అరకు లోక్‌సభ నియోజకవర్గంలో 47,977 ఓట్లు నోటాకు పోలయ్యాయి. 2014లో అరకు నియోజకవర్గంలో 'నోటా'కి 16,562 ఓట్లు రాగా, అది 2019 ఎన్నికల్లో సుమారు 48 వేలకు పెరిగింది. ఇది పాలకులపై ఓటర్లకున్న అసంతృప్తిని తెలియజేస్తోందంటున్నారు రాజకీయ వేత్తలు. నిజానికి భారతదేశంలో ఈవియం లు మొదటిసారిగా 1982లో కేరళలోని ఉత్తర పరవూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో అందుబాటులోకి వచ్చాయి. 2004 లోక్‌సభ ఎన్నికల నుండి దేశవ్యాప్తంగా ప్రతి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్ ప్రక్రియ పూర్తిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఎన్నికల్లో ఏ అభ్యర్థికి ఓటు వేయకూడదని కొందరు వ్యక్తులు ఉంటారు.. అలాంటి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం "నోటా" సదుపాయాన్ని కల్పించింది. భారత ఎన్నికల సంఘం డిసెంబర్ 2013 అసెంబ్లీ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో చివరి ఆప్షన్‌ను "%చీూూ%"గా ప్రవేశపెట్టింది. 2013కి ముందు కూడా నోటా సదుపాయం ఉన్నా.. దానికి పెద్ద ప్రాసెస్ ఉండేది. 2013 తర్వాత నోటా బటన్ వచ్చాక ప్రజల్లో అవగాహన భారీగా పెరిగింది. ఎన్నికల్లో పోటీ వ్యక్తులు నచ్చకపోవడం, అభ్యర్థుల నేర చరిత్ర, స్థానిక సమస్యల కారణంగా ప్రజలు ఎవరికీ ఓటు వేయకూడదన్న ఓటర్లు నోటాకి నొక్కి.. తమ నిరసనను తెలియజేస్తున్నారు. 100 ఓట్లలో 99 నోటాకు పడి, ఒక అభ్యర్థికి ఒక ఓటు వస్తే, ఆ అభ్యర్థి విజేతగా పరిగణిస్తారు. మిగిలిన ఓట్లు చెల్లనివిగా ప్రకటించడం జరుగుతుంది. ప్రజలు తిరస్కరించిన అభ్యర్థులను మళ్లీ పోటీ చేయడానికి వీల్లేకుండా చేయాలన్న వాదన దేశంలోని కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలయింది. నోటా నిబంధనలలో ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మొదట్లో నోటాను అక్రమ ఓటుగా పరిగణించారు. అంటే, మిగతా అభ్యర్థులందరి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే, రెండో అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తూ వచ్చారు. చివరకు 2018లో దేశంలోనే తొలిసారిగా నోటాకు అభ్యర్థులకు సమాన హోదా కల్పించారు. డిసెంబర్ 2018లో హర్యానాలోని ఐదు జిల్లాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని చోట్ల నోటా అత్యధిక ఓట్లను పొందింది. అటువంటి పరిస్థితిలో అభ్యర్థులందరినీ అనర్హులుగా ప్రకటించారు. ఆ తర్వాత మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. మహారాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఇలాంటి సంస్కరణే తీసుకొచ్చి 2018లో స్థానికసంస్థల ఎన్నికల్లో

## ఏపీ విద్యార్థులకు తెలంగాణ సర్కారు గుడ్‌న్యూస్



తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల్లోని కన్వీనర్ కోటా సీట్లలో ఈసారికి ఏపీ విద్యార్థులూ చేరొచ్చని వెల్లడించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పాత విధానమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కొత్త విద్యాసంవత్సరం(2024-25)లో ఇంజినీరింగ్ తదితర వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో గతంలో మాదిరిగానే ప్రవేశాలు నిర్వహించనున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా కన్వీనర్ కోటాలోని 15 శాతం నాన్‌లోకల్ సీట్లకు పోటీ పడి దక్కించుకోవచ్చు. ఈ విషయంపై ఎప్‌సెట్ ఫలితాల విడుదల సందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. జూన్ 2లోపు ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్ వెలువరించడంతో ఏపీ విద్యార్థులు కూడా రాష్ట్రంలో ప్రవేశాలు పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఉమ్మడి రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లోనూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సీట్లు పొందేందుకు వీలు కల్పించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కన్వీనర్ కోటాలోని 15 శాతం స్థానికేతర(నాన్‌లోకల్) సీట్లకు వారు కూడా ప్రవేశాలకు పోటీపడేలా, అప్పటివరకు ఉన్న విధానాన్ని పదిసంవత్సరాల పాటు పొడిగించారు. 2014 జూన్ 2న అమలులోకి వచ్చిన ఈ విధానం, 2024 జూన్ 2 వరకు అమల్లో ఉంటుంది. 2014 నుంచీ ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగానే రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా నాన్‌లోకల్ కోటా కింద ఏపీ విద్యార్థులు సీట్లు పొందుతున్నారు. ఇక, ఎప్‌సెట్‌తోపాటు వివిధ కోర్సుల్లో కన్వీనర్ కోటా కింద ఉన్న సీట్లలో 85 శాతం తెలంగాణ స్థానికత ఉన్న విద్యార్థులకు కేటాయిస్తున్నారు. మిగితా 15 శాతంలో ఏపీ విద్యార్థులు సీటు దక్కించుకోవచ్చు.

## రైతు రుణామాఫీపై రేవంత్ కు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు..!!



తెలంగాణ మంత్రివర్గ సమావేశానికి ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. శనివారం జరగాల్సిన మంత్రివర్గ సమావేశం ఎన్నికల సంఘం అనుమతి రాకపోవటంతో వాయిదా పడింది. అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష చేసారు. కేబినెట్ భేటీలో రైతు రుణమాఫీతో పాటుగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...ఉమ్మడి రాజధానిలో ఏపీకి కేటాయించిన ఆస్తుల పైన నిర్ణయం తీసుకోవాలని భావించారు. కానీ, ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది.

### ఈసీ అనుమతి

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగియటంతో సీఎం రేవంత్ మంత్రివర్గ సమావేశానికి నిర్ణయించారు. ఆ భేటీలో రైతు రుణమాఫీతోపాటు, రాష్ట్ర ఆదాయం పెంపు, వర్షాకాల సీజన్ లో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ ప్రధానంగా చర్చించే విధంగా అజెండా ఫిక్స్ అయింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోవాలని భావించారు. ఆగస్టు 15 నాటికి రైతు రుణ మాఫీఅమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో పలు మార్లు హామీ ఇచ్చారు. ఇందు కోసం కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయ్యారు.

### షరుతులు వర్తిస్తాయి

అయితే, ఎన్నికల సంఘం అనుమతి రాక ఆ సమావేశం జరగలేదు. ఇప్పుడు తాజాగా ఎన్నికల సంఘం కేబినెట్ భేటీకి అనుమతి ఇస్తూనే కొన్ని షరతులు విధించింది. కేబినెట్ సమావేశం నిర్వహించుకోవచ్చని చెబుతూనే.. రైతు రుణమాఫి, ఉమ్మడి రాజదాని అంశాలపై చర్చించకుండా.. కేబినెట్‌లో అత్యవసరమైన విషయాలపైనే చర్చించాలని షరతులతో కూడిన అనుమతినిచ్చింది. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు కేబినెట్ భేటీకి వెళ్లకూడదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దీంతో..రైతు రుణమాఫీ అమలు దిశగా ప్రభుత్వం అధికారిక నిర్ణయం ఎన్నికల కోడ్ పూర్తయిన తరువాతనే ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### కోడ్ తరువాతే రుణమాఫీ నిర్ణయం

రైతుల రుణమాఫీ అమలు దిశగా రేవంత్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. రుణమాఫీ కోసం దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరం. ఇందుకు సంబంధించి రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే అధికారులు బ్యాంకర్లతో ఈ అంశం పైన చర్చించి ప్రతిపాదనలు సిద్దం చేసారు. కేబినెట్ సమావేశం జరిగితే..అందులోనే రైతు కార్పోరేషన్ పై నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఇప్పుడు ఈ నిర్ణయం వాయిదా పడనుంది. ఇప్పుడు ఎన్నికల సంఘం మంత్రివర్గ భేటీకి అనుమతి ఇవ్వటం సమావేశం నిర్వహణ పైన ప్రభుత్వం సమయం ఖరారు చేయాల్సి ఉంది. ఈ భేటీలో ధాన్యం కొనుగోళ్ల పురోగతిని కేబినెట్ సమీక్షించనుంది. జూన్ నెల అరంభం నుంచి ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికపై చర్చ జరుగనుంది.

## రుతుపవనాలు వచ్చేశాయి కానీ - వాతావరణ శాఖ బిగ్ అలర్ట్..!!



రుతువపనాల ఆగమనం మొదలైంది. నైరుతి రుతుపవనాలు అండమాన్ ను తాకాయి. నిర్దేశిత సమయం కంటే వేగంగా కదులు తున్నాయి. ఇంకా వేసవి పూర్తి కాకముందే రుతుపవనాల కదలికతో ఉపశమనం కలగనుంది. ఈనెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది తొలు త ఈశాన్యంగా పయనించి 24వ తేదీ నాటికి మధ్య బంగాళా ఖాతంలోకి ప్రవేశించి అక్కడ వాయుగుండంగా బలపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్ కు రుతుపవనాలు నైరుతి రుతుపవనాలు అండమాన్ ను తాకినట్లు అధికారులు నిర్ధారించారు. అంచనాలకు తగినట్లుగానే రుతుపవనాల్లో కదలిక కనిపిస్తోందని వెల్లడించారు. జూన్ 1న కేరళను తాకుతాయని స్కైమెట్ అంచనా వేస్తోంది. ఇదే సమయంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్స్ ఇచ్చింది. ఈనెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భూ ఉపరితలం నుంచి అల్పపీడనం/వాయుగుండం వైపు పొడిగాలు లు వీస్తాయని, ఆ ప్రభావంతో కోస్తా, రాయలసీమల్లో ఈనెల 23 నుంచి ఎండ తీవ్రత పెరిగి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. 22న అల్పపీడనం కోస్తాలో 25వ తేదీ వరకు వేడి వాతావరణం ఉంటుందన్నారు. దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రానున్న రెండు మూడు రోజుల్లో అల్పపీడనం ఏర్పడి వాయుగుండంగా మారే క్రమంలో నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలోని అనేక ప్రాంతాల్లోకి విస్తరించే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఈనెల 31కల్లా కేరళను నైరుతి రుతుపవనాలు తాకుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే, జూన్ ఒకటినే కేరళను రుతుపవనాలు తాకుతాయని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ తెలిపింది. వాయుగుండగా మారే ఛాన్స్ పసిఫిక్ మహా సముద్రంలో బలమైన ఎల్‌నినో బలహీనపడి ఈ నెలాఖరుకు తటస్థ పరిస్థితుల్లోకి మారుతుందని, ఆగస్టు నాటికి లానినాగా బలపడుతుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే, ఆ అంచనాల కంటే ఆలస్యం గా లానినా అభివృద్ధి చెందుతుందని స్కైమెట్ పేర్కొంది. తమిళనాడులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని నుంచి కర్ణాటక, రాయలసీమ, తెలంగాణ మీదుగా దక్షిణ ఛత్తీస్ గఢ్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఆ ప్రభావంతో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల శనివారం వర్షాలు కురిశాయి. రాను న్న 24 గంటల్లో రాయలసీమలో పలుచోట్ల, కోస్తాలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# మీ ఆఫీస్కు వస్తాం.. జైల్లో పెట్టండి

బీజేపీపై కేజ్రీవాల్ ఆగ్రహంన్యూఢిల్లీ: ప్రతిపక్ష నేతలను అణగతొక్కేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శిం చారు. బీజేపీ బెదిరింపులకు ఆమ్ ఆద్మీ పార్టీ లొంగకపోవడంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అయినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఆప్ రాజ్యసభ సభ్యురాలు, ఢిల్లీ మాజీ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ స్వాతి మాలివాల్పై దాడి కేసులో తన పిఎ బిబవ్ కుమార్ను ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్ట్ చేసిన అనంతరం కేజ్రీవాల్ తన ఎక్స్ ఖాతాలో ఒక వీడియోను పోస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తమ పార్టీ ముఖ్య నేతలందరినీ తీసుకుని ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయానికి వస్తానని, అక్కడ మీకు కావాల్సిన వాళ్లను అరెస్ట్ చేసి జైల్లో పెట్టవచ్చని కేజ్రీవాల్ సవాల్ చేశారు. బిజెపి ఇప్పటికే మనీశ్ సిసోడియాను, సంజరు సింగ్ను జైల్లో పెట్టిందని, ఇప్పుడు తన పిఎను కూడా అరెస్ట్ చేసిందని ఆయన అన్నారు. రాఘవ్ చద్దా లండన్ నుంచి వస్తున్నాడని వాళ్లే చెబుతున్నారని, తనను కూడా వీళ్లు జైల్లో పెడతారని చెప్పారు. ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్ను, అతిషిని కూడా జైల్లో పెడతామని చెబుతున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. కేంద్రం ఇలా తమ వెంట పడుతుండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. 'బిజెపి చేయలేని విధంగా ఢిల్లీలో నాణ్యమైన విద్యను అందించడమే మేం చేసిన తప్పు. నగర పౌరుల కోసం మొహల్లా క్లినిక్లు ఏర్పాటు చేసి మంచి వైద్యం, మందులు అందించడమే మేం చేసిన తప్పు. బిజెపి అలా చేయలేదు. అందుకే మొహల్లా క్లినిక్లను బంద్ చేయాలని చూస్తోంది' అని కేజ్రీవాల్ విమర్శించారు.




### స్వాతి చెప్పేవన్నీ అసత్యాలే.. : అతిషి

స్వాతిమలివాల్ తనపై జరిగిన దాడి కేసులో చెప్పేవన్నీ అసత్యాలేనని ఆప్ మంత్రి అతిషి అన్నారు. స్వాతిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, వాటి నుంచి తప్పించుకోవడానికే స్వాతి బిజెపితో కుమ్మక్కై బిభవ్ కుమార్ తనపై దాడి చేశారని ఆరోపిస్తున్నారని అతిషి మండిపడ్డారు. కేజ్రీవాల్ ఇంట్లో రికార్డయిన సిసిటివి ఫుటేజ్ వీడియోను శనివారం ఆప్ బయటపెట్టింది. ఈ వీడియోపై ఆప్ మంత్రి అతిషి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'సిసి టివి ఫుటేజీ ప్రకారం.. స్వాతి ఎఫ్ఐఆర్లో చేర్చిన ఆరోపణలు అన్నీ అసత్యాలే. ఇంకా ఆమెనే పోలీసుల్ని బెదిరించడం వీడియోలో కనిపిస్తోంది. బిభవ్ కుమార్ని సైతం ఆమె తీవ్రంగా దూషించారు. కేజ్రీవాల్ నివాసం నుంచి ఆమె బయటకు వచ్చేటప్పుడు ఎటువంటి గాయాలు లేకుండా బయటకు వెళ్తున్నట్లు కనిపిస్తుంది.' అని తెలిపారు.

# మీడియాలో కొరవడిన తటస్థత

### పక్షపాతంతో వ్యవహరిస్తోంది- అందుకే ప్రెస్మీట్లు పెట్టడం లేదు : ప్రధాని మోడీ ఆరోపణ

### బడా సంస్థలు బాకా ఊదుతున్నా కస్సుబుస్సు



న్యూఢిల్లీ: భారతీయ మీడియాలో 'తటస్థత కొరవడడం' వల్లే తాను పాత్రికేయుల సమావేశాలు నిర్వహించలేదని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం నాడు సెలవిచ్చారు. ఇప్పుడు పాత్రికేయులు తమ అభిప్రాయాలు, భావాలనే ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అయితే ఇక్కడ ప్రధాని ఒక విషయాన్ని మరిచారు. ప్రధాన స్రవంతి మీడియాలోని మెజారిటీ సంస్థలు మోడీకే బాకాలూదుతున్నాయనే విషయాన్ని ఆయన విస్మరించారు. 'నేను పార్లమెంటుకు జవాబుదారీని. ఇవాళ పాత్రికేయులు తమ ప్రాధాన్యతలతో గుర్తింపు పొందారు. మీడియా ఇక ఎంత మాత్రం నిస్పాక్షిక సంస్థ కాబోదు' అని మోడీ వ్యాఖ్యానించారు. పార్లమెంటుకు తాను జవాబుదారీని అని చెబుతున్న ప్రధాని, సభలో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు ఎన్నడూ సమాధానాలు ఇవ్వలేదు. 'గోడీ మీడియా'లో భాగంగా భావించే ఆజ్తక్ హిందీ ఛానల్కు మోడీ ఇంటర్వ్యూ ఇస్తూ 'మీ విశ్వాసాలు ప్రజలకు తెలుసు. గతంలో మీడియాకు గుర్తింపు ఉండేది కాదు. ఎవరు రాస్తున్నారు, దాని భావాలేమిటి వంటి విషయాలను ఎవరూ పట్టించుకునే వారు కాదు. అయితే ఆ పరిస్థితి ఇకపై ఉండబోదు' అని చెప్పారు. రాజకీయాల్లో కొత్త సంస్కృతి అభివృద్ధి చెందిందని, ప్రభుత్వ పనితీరు కంటే మీడియా మేనేజ్మెంట్ చుట్టూనే అది తిరుగుతోందని అన్నారు. అయితే ఆ సంస్కృతి ఎలా, ఎందుకు వృద్ధి చెందిందో ఆయన వివరించలేదు. మరో ఆంగ్ల పత్రికకు మోడీ ఇంటర్వ్యూ ఇస్తూ 'నేను అప్రజాస్వామిక వాదిని కాను. ప్రజాస్వామ్యం అంటే మీడియాలో ప్రచురితమయ్యే వార్త ఒక్కటే కాదు' అని ఎత్తిపొడిచారు. రిపోర్టర్స్ విత్ అవుట్ బోర్డర్స్ సంస్థ రెండు వారాల క్రితం పత్రికా స్వేచ్ఛ సూచికను విడుదల చేసింది. ఆ సూచికలో 176 దేశాల్లో భారత్ 159వ స్థానంలో నిలిచింది. అయినప్పటికీ భారతీయ మీడియా పక్షపాతంతో వ్యవహరిస్తోందని మోడీ ఆరోపించారు.

### ఇవన్నీ ప్రభుత్వ బాకాలే

ఆంగ్ల న్యూస్ ఛానల్స్ అయిన టైమ్స్ నౌ, రిపబ్లిక్ టీవీ, ఇండియా టుడే, సీఎన్ఎన్ న్యూస్ 18, వియన్ను ప్రేక్షకులు ఎక్కువగా చూస్తుంటారు. వియన్, దాని సోదర సంస్థ జీ న్యూస్లకు సుభాష్ చంద్ర యజమాని. ఆయనకు బీజేపీతో సంబంధం ఉంది. 2016లో ఆయన హర్యానా నుండి స్వతంత్ర అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయనకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారు. సీఎన్ఎన్ న్యూస్ 18 ఛానల్కు దేశంలోనే అత్యంత సంపన్నుడైన పారిశ్రామికవేత్త ముకేష్ అంబానీ అధిపతి. ఆయన ప్రధానికి సన్నిహిత మిత్రుడన్న విషయం తెలిసిందే. సంచలనాలకు పెట్టింది పేరైన రిపబ్లిక్ టీవీ తరచుగా మతతత్వ భావాలను ప్రచారం చేస్తూ ఉంటుంది. రాజీవ్ చంద్రశేఖర్ సహ వ్యవస్థాపకుడుగా 2017లో ఇది ప్రారంభమైంది. అప్పుడు ఆయన రాజ్యసభలో స్వతంత్ర సభ్యుడు. బీజేపీతో రాజకీయ సంబంధాలు ఉన్నాయి. కేరళలో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్కు వైస్ ఛైర్మన్గా వ్యవహరించారు. ఇప్పుడాయన బీజేపీ సభ్యుడు. నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి. ఈ ఛానల్కు రెండవ సహ వ్యవస్థాపకుడైన అర్నబ్ గోస్వామికి కూడా బీజేపీతో సంబంధాలు ఉన్నాయి. ఆయన తండ్రి 1990 ప్రాంతంలో బీజేపీలో చేరారు. గౌహతి స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేశారు. అనేక బడా మీడియా సంస్థలకు రెండు లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్య సంస్థలు యజమానులుగా వ్యవహరిస్తున్నాయి. వాటిని ఇప్పటికీ వ్యవస్థాపక కుటుంబాలే నియంత్రిస్తున్నాయి. ఆ కుటుంబాలు మీడియాలోనే కాకుండా ఇతర రంగాలలో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయి. టైమ్స్ నౌ ఛానల్కు సాహూ జైన్ యజమాని. ఆయనకు బెన్నెట్, కోలెమన్ అండ్ కంపెనీ గ్రూపు కూడా ఉంది. తన యాంకర్లు నావికా కుమార్, రాహుల్ శివశంకర్ చేత తరచుగా ప్రభుత్వానికి అనుకూలంగా కథనాలు వండి వారిస్తూ ఉంటారు. ఇటీవలే కుమార్, టౌమ్స్ నౌకు చెందిన మరో యాంకర్ సుశాంత్ సిన్హాలకు మోడీ ఇంటర్వ్యూ ఇచ్చారు. ముస్లింలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన ఆ సందర్భంగా హితవు పలికారు. భారతీయ మీడియా పక్షపాతపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించడానికి ముందు ఆయన గురువారం తన ఎదురుగా ఆజ్తక్కు చెందిన అంజనా ఓం కశ్యప్, శ్వేతా సింగ్, సుధీర్ చౌదరి, రాహుల్ కన్వల్ను కూర్చోబెట్టుకొని వారిని 'పిరికివారు'గా సంబోధించారు. అందుకు బదులుగా వారందరూ ఓ వెర్రినవ్వు నవ్వి ఊరుకున్నారు.

# ఈసీ అనుమతిస్తే సరే.. లేకుంటే ఢిల్లీకి

### క్యాబినెట్ భేటీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం- అనుమతి కోసం రాత్రి వరకు నిరీక్షణ

### నిరాకరణతో మంత్రివర్గ సమావేశం రద్దు

### సోమవారం వరకు వేచిచూద్దాం

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశానికి సోమవారంలోగా ఈసీ అనుమతిస్తే ఓకే%ొా% లేదంటే ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గత రెండు నెలలుగా రాష్ట్రంలో పేరుకుపోయిన సమస్యలపై శనివారం నిర్వహించ తలపెట్టిన క్యాబినెట్ భేటీకి ఈసీ అనుమతి నిరాకరించింది. ఈ నేపథ్యంలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల క్రితమే మంత్రివర్గ సమావేశంపై నిర్ణయం తీసుకుని ఎన్నికల సంఘం అనుమతి కోరినప్పటికి శనివారం రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి ఎలాంటి అనుమతి రాలేదు.

హైదరాబాద్ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాన్ని రద్దు చేశారు. ఏ క్షణమైనా ఈసీ నుంచి అనుమతి వస్తుందని మంత్రులందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి చూశారు. ఆ పర్మిషన్ రాకపోవడంతో సీఎం, మంత్రులతో పాటు సీఎస్ వెనుదిరిగి వెళ్లారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న ఉండటంతోనే ఎన్నికల సంఘం క్యాబినేట్ భేటీకి అనుమతి నిరాకరించినట్టు తెలుస్తోంది.



### రైతులు, ఇతరుల్లో నిరాశ

రాష్ట్ర మంత్రివర్గ భేటీ రద్దు కావడంతో ఆ సమావేశంపై గంపెడాశలు పెట్టుకున్న రైతులు, ఇతర వర్గాలు నిరాశకు గురయ్యారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సంక్షేమ పథకాలు ఆగిపోయాయనీ, క్షేత్ర స్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పలుమార్లు సర్కార్పై విమర్శలు గుప్పించింది. రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టులోపు వెంటనే రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు సీఎంను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళికకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసింది. అందుకు సంబంధించిన నిధుల సమీకరణతో పాటు విభజన చట్టంలో కొలిక్కిరాని సమస్యలపై చర్చించాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు సైతం ముగియనుంది. వివిధ కార్పొరేషన్లు, సంస్థల విభజన వ్యవహారం ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా కొలిక్కి రాలేదు. విభజన చట్టం 9, 10వ షెడ్యూల్లలోని పలు అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఉమ్మడి ఏపీలో దాదాపు 91 కార్పొరేషన్లుండగా, ఆర్టీసీ, ఎస్ఎఫ్సీ వంటి 23 కార్పొరేషన్ల ఆస్తుల పంపకం ఎటూ తేలలేదు. పదో షెడ్యూల్లో మొత్తం 142 సంస్థలుండగా, తెలుగు అకడమీ లాంటి 30 సంస్థలపై ఇరు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయా లున్నాయి. విభజన చట్టం ప్రకారం పదేండ్లు ముగిసిన నేపథ్యంలో వీటి స్వాధీనానికి తీసుకోవాల్సిన చర్యలు, అనంతరం ఎదురయ్యే పరిస్థితులపై క్యాబినెట్లో చర్చించాలని భావించారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల మరమ్మతులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పిం చింది. ఆ నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యా చరణపై ఈ సమావేశంలో చర్చించి మంత్రి వర్గ సమావేశంలో తగు నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. అయితే మంత్రి వర్గ సమా వేశానికి ఈసీ అనుమతి నిరాకరించడంతో సీఎం స్వయంగా రంగంలోకి దిగి ఢిల్లీకి వెలుతామంటూ ప్రకటించడం ప్రాధాన్యతను

### రాహుల్ గాంధీ-అఖిలేష్ యాదవ్ సభలో తొక్కిసలాట..

# కార్యకర్తల మధ్య ఘర్షణ..



ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రయాగ్ రాజ్‌లో జరగాల్సిన కాంగ్రెస్-సమాజ్‌వాదీ(ఎస్పీ) పార్టీల ఎన్నికల ర్యాలీ రసాభసాగా మారింది. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. కార్యకర్తల అత్యుత్సాహంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రసంగించకుండానే సభ వేదిక నుంచి వెళ్లిపోయారు. ఒక్కసారిగా గుంపులు గుంపులుగా కార్యకర్తలు బహిరంగ సభ వేదిక వద్దకు దూసుకువచ్చారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ నేపథ్యంలో భద్రతకు ఇబ్బంది కావడంతో ఇరువురు నేతలు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ప్రయాగ్ రాజ్ జిల్లాలోని ఫుల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని పాడిలాలో ఈ రోజు జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడకుండా వెళ్లిపోయారు. కాంగ్రెస్, ఎస్పీ కార్యకర్తలు అదుపు తప్పి వేదికపైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. పార్టీ కార్యకర్తలు శాంతించాలని, సంయమనం పాటించాలని అఖిలేష్, రాహుల్ పదేపదే అభ్యర్థించినప్పటికీ, కార్యకర్తలు వీటిని పట్టించుకోలేదు. కార్యకర్తలనను అదుపు చేసేందుకు పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఫుల్‌పూర్ ర్యాలీ నుంచి ఇరువురు నేతలు అలహాబాద్ ఎంపీ పరిధిలోని కరాచానాలోని ముంగారి వద్దకు వెళ్లారు. ఈ ర్యాలీలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. జనం బారికేడ్లు బద్దలు కొట్టి వేదిక పైకి చేరుకునేందుకు ప్రయత్నించారు. ఉత్తర్ ప్రదేశ్లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు గెలిచిన పార్టీనే ఢిల్లీ సింహాసాన్ని అధిష్టిస్తుంది. గత రెండు పర్యాయాలుగా ఈ రాష్ట్రం నుంచి బీజేపీ మెజారిటీ స్థానాలను సాధించింది. ఈ సారి క్లీన్ స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్-ఎస్పీలు పొత్తులో పోటీ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే మే 20 రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలీతో పాటు అమేథీకి ఎన్నికలు జరగనున్నాయి.

## పల్నాడు జిల్లా పోలీసులపై సిట్ కు ఫిర్యాదు చేశాం



ఎన్నికల సమయంలో, పల్నాడు జిల్లాలో పోలీసు వ్యవస్థ దారుణంగా ఫెయిల్ అయిందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లాలో సిట్ బృందం పర్యటిస్తోందని..ఆ బృందాన్ని కలిసి తాను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తొండపి అనే గ్రామంలో ఘర్షణల తో ఊరు ఊరంతా వలస పోవాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఆ స్థాయిలో గ్రామంలో దాడులు జరిగాయన్నారు. పోలీసు అధికారులు జోక్యం చేసుకొని తొండపి గ్రామంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. సీట్ విచారంలో పోలీసులే దోషులుగా తేలుతారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల పాత్ర పై దర్యాప్తు చేయాలన్నారు. టీడీపీ నాయకుల నుంచి డబ్బులు తీసుకున్న పోలీసులు పలనాడు జిల్లాలో సరిగా పనిచేయలేదని ఆరోపించారు. ఇదే విషయాన్ని సిట్, అధికారులకు వివరించినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు పలు ప్రాంతాల్లో ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారని గుర్తుచేశారు. బీజేపీ, జనసేన, టీడీపీల కూటమి కొంతమంది ప్రభుత్వ అధికారుల మీద ఫిర్యాదులు చేశారన్నారు.ఎక్కడైతే కూటమి సభ్యులు ఫిర్యాదులు చేసి అధికారులను తప్పించారో, అక్కడే హింస చెలరేగిందన్నారు. గత రెండు ఎన్నికలలో జరగని హింస ఇప్పుడు జరిగిందని తెలిపారు. కొత్తగా ఎస్పీని పంపిస్తే సరిగ్గా పనిచేయలేకపోయారని చెప్పారు. మార్పులు చేర్పుల వల్లే ఈ కుట్ర జరిగిందా, లేక చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ కలిసి కుట్ర చేశారా? అని ప్రశ్నించారు. కూటమి నాయకులు, నకిలీ ఓట్లను తమకు అనుకూలంగా మార్చుకొని గెలవాలని చూశారన్నారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే ఇంటి మీద రాళ్లు వేశారని చెప్పారు. నా అల్లుడు కారు పగలగొట్టారని చెప్పారు. కేసు పెడితే పోలీసులు పట్టించుకోలేదని.. ఫిర్యాదు చేస్తే ఘటన స్థలానికి రాలేదని పోలీసులపై మండిపడ్డారు.

### తిరుపతిలో విచారణ వేగం పెంచిన సిట్..

## రాత్రి వరకు పూర్తయ్యే అవకాశం




తిరుపతిలో సిట్ బృందం చేపట్టిన విచారణ కొనసాగుతోంది. మరో రెండు, మూడు గంటలు పాటు విచారణ సాగే అవకాశం ఉంది. దాడి ఘటనపై పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను, దాడి సమయంలోని తీసినా వీడియోలు సిట్ పరిశీలిస్తోంది. చంద్రగిరిలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై సిట్ బృందం విచారణ జరుపుతోంది. మహిళా యూనివర్సిటీ పీఎస్ లో నమోదైన 8 కేసుల వివరాలపై ఆరా తీస్తోంది. పులివర్తి నాని పై దాడి జరిగిన ప్రాంతం సహా కూచువారిపల్లిలో సర్పంచ్ ఇంటిని పరిశీలించింది. గ్రామస్థుల వివరాలు సిట్ సేకరించింది. రామిరెడ్డిపల్లిలో పోలింగ్ బూత్ పరిశీలించి గ్రామస్థుల వివరాలు ఆరా తీసింది. తిరిగి మహిళా యూనివర్సిటీకి చేరుకున్న సిట్ బృందం అక్కడ విచారణ కొనసాగిస్తోంది. ఈ ఘటనలో ఎవరెవరు ఉన్నారు. దాడికి పాల్పడ్డ ఇరు వర్గాల గురించి పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు అందించనుంది. విచారణ తరువాత ఇవాళ రాత్రికి సిట్ ఐజీకి నివేదిక అందజేయనుంది. కాగా.. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై విచారణకు ప్రత్యేక విచారణ బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా నియమించారు. పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై విచారించి నివేదిక ఇవ్వాలని డీజీపీ ఆదేశించారు. ఈ క్రమంలోనే సిట్ బృందం వేగంగా విచారణ జరుపుతోంది.

## సార్... చంద్రబాబునాయుడు ఆన్ డ్యూటీ!



రాష్ట్రంలో ఎన్నికలు ముగిశాయి. ఏ పార్టీకా పార్టీ గెలుపు తమదేనని, ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని, జూన్ 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రకటిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ అనంతరం కూడా అల్లర్లు జరుగుతుంటే ఆపద్ధర్మ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడుతున్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్ లండన్ పర్యటనకు వెళ్లారు. గవర్నర్ కు లేఖ సరిగ్గా ఇటువంటి సమయంలోనే చంద్రబాబు తనలో ఉన్న పాలనా దక్షతను బయటపెట్టారు. మూడు కీలక అంశాలపై సమీక్షలు జరిపారు. గవర్నర్ తోపాటు ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని అందులో తెలియజేశారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కిన సంగతి తెలిసిందే. రాజకీయంగా లబ్ధి కలిగించుకునేందుకే ఎన్నికలకు ముందు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. పోలింగ్ అయిన తర్వాత ప్రభుత్వం పట్టించుకోలేదు. నిధులను కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. దీనిపై చంద్రబాబు గవర్నర్ కు లేఖ రాయగా, ఆయన ఆదేశాల మేరకు నిధులు విడుదలయ్యాయి. ఫలితాల తర్వాతా కేంద్ర బలగాలు ఏపీలో అల్లర్లకు సంబంధించి కేంద్ర బలగాలను పెట్టాలంటూ ఈసీకి లేఖ రాశారు. స్పందించిన ఈసీ ఫలితాల అనంతరం కూడా రెండు వారాలపాటు బలగాలు ఏపీలోనే కొనసాగాలంటూ తీర్పునిచ్చింది. మరోవైపు ప్రభుత్వ జీవోలు దాయడానికి ఈ ఆఫీస్ అప్ గ్రేడేషన్ ప్రక్రియను ప్రారంభించగా, అది జీవోలను తొలగించేందుకేనంటూ చంద్రబాబు అనుమానం వ్యక్తం చేశారు. తక్షణం వాటిని నిలిపివేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఈసీ అప్ గ్రెడేషన్ ప్రక్రియను నిలిపివేయించింది. చంద్రబాబునాయుడు సమీక్షలు జరిపి కోరడంతో.. గవర్నర్, ఈసీ ఆమోద ముద్ర వేయడం చూస్తుంటే చంద్రబాబు అప్పుడే ముఖ్యమంత్రిగా డ్యూటీ ఎక్కేశారంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరంగా చెబుతున్నాయి.

# ఆసక్తికరంగా ఆ రెండు స్థానాలు

### అమేథీ, రాయబరేలీపైనే అందరి దృష్టి- గాంధీ కుటుంబానికి కంచుకోటలుగా రెండు నియోజకవర్గాలు

### ఈ సారి పట్టు నిలుపుకుంటే బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినట్టే : రాజకీయ విశ్లేషకులు




రాహుల్ రాయబరేలీ నుంచి పోటీ చేస్తుండగా.. అమేథీ నుంచి ఇరానీపై గాంధీ కుటుంబానికి దగ్గరి వ్యక్తి అయిన కిషోరీ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు. యూపీలో కాంగ్రెస్కు అతిపెద్ద మిత్రపక్షమైన సమాజ్వాదీ పార్టీ(ఎస్పీ) జాతీయ అధికార ప్రతినిధి అమీక్ జమీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో బీజేపీకి సవాలు విసురుతున్న కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి యూపీలోని 80 సీట్లలో 20 వరకు గెలుచుకోగలదని ఆయన జోస్యం చెప్పారు.

న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో యూపీలోని రాయబరేలీ, అమేథీ లోక్సభ స్థానాలు ప్రత్యేకమైనవి. ఎందుకంటే.. ఆ రెండు స్థానాలు కాంగ్రెస్కు కంచుకోటలు. రాయబరేలీకి ఇందిరాగాంధీ, ఆమె భర్త, అలాగే సోనియా గాంధీలు ప్రాతినిధ్యం వహించారు. ఇక అమేథీ నుంచి రాజీవ్ గాంధీ, సోనియా, రాహుల్ గాంధీలు విజయం సాధిస్తూ వచ్చారు. గత లోక్సభ ఎన్నికల్లో అమేథీ నుంచి రాహుల్ గాంధీ ఓడిపోయినా.. రాయబరేలీ నుంచి మాత్రం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విజయం సాధించారు. ఇప్పుడు ఇదే రాయబరేలీని సోనియా గాంధీ ప్రస్తుతం రాహుల్ గాంధీ కోసం త్యజించారు. దీంతో రాయబరేలీ నుంచి రాహుల్ బరిలో నిలవటంతో ఈ స్థానం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. '2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయినప్పటికీ రాయబరేలీ, అమేథీ స్థానాలను మాత్రం గాంధీ కుటుంబం గెలవగలిగింది. అప్పటి వరకు ఈ రెండు నియోజకవర్గాలు గాంధీ కుటుంబానికి పర్యాయపదాలుగా ఉన్నాయి. భారత రాజకీయాలలో గాంధీ కుటుంబం 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు దేశాన్ని పాలించింది. మూడు తరాల ప్రధానులు.. జవహర్లాల్ నెహ్రూ, అతని కుమార్తె ఇందిరా గాంధీ, మనవడు రాజీవ్ గాంధీలు ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, దాని నుంచి బయటికి వచ్చినప్పుడు.. అమేథీ, రాయబరేలీలు వేరు చేయబడ్డాయి. ఆ రెండు స్థానాలు చాలా వరకు ఆ కుటుంబానికి అండగా నిలిచాయి' అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేశారు. 2019లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అమేథీలో 55,000 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడి పోయారు. జాతీయ స్థాయిలో 2014లో సోనియాగాంధీ రాయబరేలీ స్థానాన్ని నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద రాష్ట్రం యూపీలో గెలిచిన ఏకైక స్థానం ఇదే.ఇప్పుడు.. ఐదేండ్ల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరు.. మోడీ వర్సెస్ రాహుల్గా మారింది. రాహుల్ ఈసారి రాయబరేలీ నుంచి బరిలోకి దిగుతున్నారు. బీజేపీకి చెందిన స్మృతి ఇరానీ అమేథీ నుంచి మళ్లీ ఎన్నికకు ప్రయత్నిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో పార్టీ నుంచి గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. అమేథీ, రాయబరేలీ స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ రాయబరేలీని గెలుచుకుని అమేథీని నిలబెట్టుకుంటే.. అది యూపీ నుంచి గాంధీ కుటుంబాన్ని, కాంగ్రెస్ను సమర్థవంతంగా తుడిచిపెట్టినట్టవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిస్తే.. జాతీయంగా ఎవరు పాలించాలనేది తరచుగా నిర్ణయించే రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక ఊపుకు బీజం పడుతుందని వారు విశ్లేషిస్తున్నారు. అమేథీ, రారు బరేలీ స్థానాలలో రాజకీయ గాలులు కాంగ్రెస్ వైపు వీస్తున్నాయనీ, ఇది మొత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అలాగే దీని ప్రభావం దేశం మొత్తమ్మీదా పడి కాంగ్రెస్ పూర్వవైభవం పొందే అవకాశానికి దారి తీస్తుందని చెప్తున్నారు. రారుబరేలీలో కాంగ్రెస్ కేవలం మూడుసార్లు మాత్రమే ఓడిపోయింది. 1975లో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించినందుకు కాంగ్రెస్కు వ్యతిరేకంగా ప్రజలు ఎదురు తిరిగారు. 1996, 1998లలో.. బీజేపీ జాతీయ స్థాయిలో పుంజుకున్నప్పుడు, కేంద్రంలో మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు.. ఇక్కడ నుంచి కాంగ్రెస్ను ఓడించింది.

# గాంధీల కోటపైనే అందరి కళ్లు!

### ఐదోవిడతలో రాయ్‌బరేలీ, అమేథీ.. ఈ విడతలో యూపీలో 14సీట్లకు పోలింగ్

### 2019లో అమేథీ సహా 13 సీట్లు బీజేపీ సొంతం.. రాయ్‌బరేలీలో కాంగ్రెస్ గెలుపు

### ఈసారి రాయ్‌బరేలీపైనా బీజేపీ గురి

### ఇక్కడ రాహుల్‌గాంధీ పోటీతో ఆసక్తి



న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలు ముగింపునకు వస్తున్నాయి. ఈ నెల 20వ తేదీన ఐదో విడతలో 49 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, అందులో 14 నియోజకవర్గాలు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయి. గాంధీల కుటుంబంతో ముడిపడిన రాయ్‌బరేలీ, ఆమేథీలకు ఈ విడతలోనే ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ విడత ఎన్నికలు దేశం దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. అలాగే.. గత ఎన్నికల్లో ఒక్క రాయ్‌బరేలీని తప్ప తక్కిన 13 సీట్లనూ యూపీలో బీజేపీ కైవసం చేసుకోవడం మరో విశేషం. అలాంటిదే మరో ముఖ్యమైన సీటు లఖనవూ. 2019 నాటి ఊపును ఈసారీ కొనసాగించడంతోపాటు రాయ్‌బరేలీని కూడా దక్కించుకోవాలని బీజేపీ పట్టుదలతో ఉంది. మోదీ గ్యారంటీలు, ఉచిత రేషన్, రామమందిరం వంటి అంశాలు తమకు కలిసివస్తాయని ధీమాతో ఉంది. అయితే, అదంత ఈజీ కాదని రాయ్‌బరేలీ రాజకీయ చరిత్రను చూస్తేనే తెలుస్తుంది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో రాయ్‌బరేలీ పేరు గాంధీల కుటుంబంతో ముడిపడిపోయింది. ఇన్నాళ్లలో మూడుసార్లు తప్ప (1977, 1996, 1998) ప్రతిసారీ గాంధీలే కేతనం ఎగురవేశారు. 20 ఏళ్లపాటు సోనియాగాంధీ ఇక్కడినుంచి పార్లమెంటుకు ఎన్నిక అవుతూ వచ్చారు. ఇప్పుడు తన కుమారుడు రాహుల్‌ను ఇక్కడ నిలిపారు. 'నా బిడ్డను మీకు అప్పగిస్తున్నాను' అంటూ రాయ్‌బరేలీ ప్రజలతో సోనియా అనడం ఈ నియోజకవర్గంతో గాంధీల కుటుంబానికి ఉన్న భావోద్వేగ బంధానికి నిదర్శనం. ఈ గాంధీల కోటపైనే బీజేపీ గురిపెట్టి ప్రచారాన్ని ఉధృతం చేసింది. కమలం పక్షాన రాష్ట్ర మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్ పోటీలో ఉన్నారు. అయితే, గాంధీల విజయం రాయ్‌బరేలీలో పక్కా అని, మెజారిటీ ఎంత అనేదే తెలియాల్సి ఉన్నదని ఓ రిక్షా కార్మికుడు అనడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి పెద్దఎత్తున వీచిన 2019 ఎన్నికల్లోనూ సోనియా 1.67 లక్షల భారీ మెజారిటీతో గెలిచారు.

#### 'కూటమి'పైనే కాంగ్రెస్ భారం..

ఐదో విడతలో బీజేపీపై పోరుకు ఇండియా కూటమిపార్టీలపైనే కాంగ్రెస్ ఆధారపడనుంది. ఈ విడతలో మొత్తం 49 స్థానాలకుగాను, కాంగ్రెస్ కేవలం 18 చోట్ల మాత్రమే పోటీ చేస్తోంది. మిగతా స్థానాలలో కూటమి పార్టీలైన శివసేన(యూబీటీ), ఎస్పీ, ఆర్జేడీ, ఎన్సీపీ(శరద్‌పవార్) తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. ఇక బీజేపీ 40 చోట్ల పోటీ చేస్తోంది. మిగతా చోట్ల శివసేన(షిండే), ఇతర ఎన్డీఏ పక్షాలు బరిలో ఉన్నాయి. కాగా, జమ్ములోని బారాముల్లాకు బీజేపీ దూరంగా ఉంది. ఆర్టికల్ 370తో జమ్మూకశ్మీర్‌లో తమపార్టీకి సానుకూల పవనాలున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నప్పటికీ ఇక్కడ అభ్యర్థిని ప్రకటించకపోవడం గమనార్హం. ఇక... మహారాష్ట్ర(13), పశ్చిమబెంగాల్(7), బిహార్, ఒడిశా(5), జార?ండ్(3), లద్దాఖ్(1) స్థానాల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

#### బరిలో ప్రముఖులు..

బిహార్‌లోని సరన్ నుంచి ఆర్జేడీ అధినేత లాలూ కుమార్తె రోహిణి అచార్య, హాజీపూర్ నుంచి రాంవిలాస్ పాశ్వాన్ చిరాగ్, ముంబై నార్త్ నుంచి కేంద్రమంత్రి గోయల్, ముంబై నార్త్ సెంట్రల్ బరిలో.. ముంబై దాడుల కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ బీజేపీ తరపున బరిలో ఉన్నారు. బారాముల్లాలో ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.

#### గాంధీలు దూరం..

ఆమేథీ మరో కాంగ్రెస్ కంచుకోట. అయితే, ఈసారి గాంధీలు ఆమేథీకి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో రాహుల్‌ను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఓడించి.. గాంధీల పరంపరకు గండికొట్టారు. ఈసారి గాంధీలు ఆమేథీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ తరపున కేఎల్ శర్మ పోటీలో ఉన్నారు. ఆమేథీలోనూ, రాయ్‌బరేలీలోనూ ప్రచారాన్ని ప్రియాంక తన భుజాలపై వేసుకుని.. ప్రతిష్ఠాత్మక విజయం కోసం శ్రమిస్తున్నారు. మరోవైపు.. స్మృతి ఆమేథీలో బీజేపీకి మరోసారి విజయం అందించడానికి చెమటోడుస్తున్నారు. ఇక...సీనియర్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లఖ్‌నవూలో హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. ఇక.. కైసర్‌గంజ్ సీటు ఇటీవలి వివాదాల కారణంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహిళా రెజ్లర్‌ల ఆగ్రహానికి, ఢిల్లీ ఆందోళనలకు కేంద్ర బిందువుగా ఉన్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు, కైసర్‌గంజ్ సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు బీజేపీ సీటు నిరాకరించింది. ఆయన కుమారుడు కరణ్ భూషణ్ సింగ్‌ను బరిలోకి దింపింది.

## భారత్- మాల్దీవుల ఘర్షణలో భారీగా లాభపడుతున్న పొరుగుదేశం 6 నెలల్లోనే రిచ్

భారత్, మాల్దీవుల మధ్య జరుగుతున్న ఘర్షణ వాతావరణంలో మూడో దేశం లాభపడుతోంది. భారత పర్యాటకులు మాల్దీవులను బహిష్కరించడంతో..పొరుగున ఉన్న శ్రీలంక లబ్ది పొందుతోంది. భారతీయ పర్యాటకులు ఇప్పుడు శ్రీలంకకు పెద్ద సంఖ్యలో వెళ్తున్నారు.. అక్కడ చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. శ్రీలంకకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 2022తో పోలిస్తే 2023లో దాదాపు రెట్టింపు అయింది. ఓ రిపోర్ట్ ప్రకారం.. 2022 సంవత్సరంలో 123,004 మంది భారతీయ పర్యాటకులు వెకేషన్ కోసం శ్రీలంకకు వెళ్లగా,2023లో 302,844 మంది భారతీయ పర్యాటకులు వెకేషన్ కోసం శ్రీలంకకు వెళ్లారు. 2024లో దాదాపు 6 లక్షల మంది భారతీయ పర్యాటకులు వస్తారని శ్రీలంక ప్రభుత్వం అంచనా వేసింది. భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు శ్రీలంక పర్యాటక శాఖ ప్రత్యేక ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని నగరాల్లో రోడ్ షోలకు ప్లాన్ చేస్తున్నారు. భారత్-మాల్దీవుల మధ్య నెలకొన్న ఉద్రిక్తత వల్ల తాము లాభపడ్డామని శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండో స్వయంగా అంగీకరించారు. CNBCతో ఆయన మాట్లాడుతూ.. భారతీయ పర్యాటకులు మాల్దీవులను బహిష్కరించారని,దీని వల్ల తాము ప్రయోజనం పొందామన్నారు. 2030 నాటికి పర్యాటక రంగంలో అత్యధికంగా ఖర్చు చేసే దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో నిలుస్తుందని ఆయన చెప్పారు.

#### శ్రీలంకలో అత్యధిక సంఖ్యలో

శ్రీలంక పర్యాటక శాఖ ప్రకారం..2023లో మొత్తం 1,487,303 మంది పర్యాటకులు శ్రీలంకకు వెకేషన్ కోసం వెళ్లగా.. అందులో 30,2844 మంది భారతీయ పర్యాటకులు ఉన్నారు. జూలై 2023 నుండి భారతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పర్యాటక శాఖ లెక్కల ప్రకారం.. జనవరిలో 13759, ఫిబ్రవరిలో 13714, మార్చిలో 18959, ఏప్రిల్‌లో 19915, మేలో 23016, జూన్‌లో



26830, జూలైలో 23461, ఆగస్టులో 30593, సెప్టెంబర్‌లో 30063, నవంబర్‌లో 28203, నవంబర్‌లో 28203 డిసెంబర్‌లో 43973 మంది భారతీయ పర్యాటకులు శ్రీలంకకు వెళ్లారు.

#### మాల్దీవుల శకం ముగిసింది!

మాల్దీవుల ఓవరాక్షన్ కారణంగా అక్కడికి విహారయాత్రకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య ఇప్పుడు సగానికి తగ్గింది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 42,638 మంది భారతీయ పర్యాటకులు మాల్దీవులకు వెకేషన్ కోసం వెళ్లారు. గత ఏడాది ఇదే 4 నెలల్లో.. 73,785 మంది భారతీయ పర్యాటకులు అక్కడికి చేరుకున్నారు. డేటా ప్రకారం, ఈ సంవత్సరం మాల్దీవులకు జనవరిలో 15,006 మంది, ఫిబ్రవరిలో 11,252 మంది, మార్చిలో 7,668 మంది, ఏప్రిల్‌లో 8,712 మంది భారతీయ పర్యాటకులు వెళ్లారు.

#### ఈ డేటాను తెలుసుకోవడం కూడా ముఖ్యం

మాల్దీవులు ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా పర్యాటకంపై ఆధారపడిన దేశం. గత కొన్నేళ్లుగా భారతీయ పర్యాటకులు ఇందులో అతిపెద్ద సహకారం అందించారు. 2021, 2022 సంవత్సరాల్లో భారతదేశం మాల్దీవుల అతిపెద్ద పర్యాటక మార్కెట్‌గా కొనసాగింది. అక్కడికి వెళ్ళే మొత్తం పర్యాటకులలో భారతదేశం సహకారం 23%గా ఉండింది. 2021 సంవత్సరంలో 2.9 లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్లగా, 2022లో 2.4 లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్లారు. 2023 గణాంకాలను పరిశీలిస్తే, గతేడాది కూడా 2.9 లక్షల మంది భారతీయ పర్యాటకులు సెలవుల కోసం మాల్దీవులకు వెళ్లారు. కానీ భారతదేశంతో మాల్దీవుల సంబంధాలు క్షీణించినప్పటి నుండి అక్కడికి వెళ్లడం పూర్తిగా తగ్గించారు మనోళ్లు.

#### భారత్-మాల్దీవులు సంబంధాలు ఎందుకు క్షీణించాయి?

కొన్ని నెలల క్రితం, చైనా మద్దతుతో మహ్మద్ ముయిజూ మాల్దీవుల అధ్యక్షుడైనప్పుడు.. అతను భారతదేశంపై నెగిటీవ్ ప్రకటనలు చేయడం ప్రారంభించాడు. మాల్దీవులలో ఉన్న భారత సైనికులను దేశం నుంచి పంపిచడంపై మొండిగా వ్యవహరించాడు. పదే పదే గడువులు ఇవ్వడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఈ ఏడాది ప్రారంభంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌కు వెళ్లి అక్కడి బీచ్‌లు, ప్రకృతి దృశ్యాలను తిలకించారు. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు మోదీ. దీని తర్వాత సోషల్ మీడియాలో మాల్దీవులను బహిష్కరించే ట్రెండ్ మొదలైంది. చాలా టూరిజం వెబ్‌సైట్‌లు మాల్దీవుల బుకింగ్‌లను రద్దు చేసి లక్షద్వీప్‌ను ప్రచారం చేయడం ప్రారంభించాయి. భారతీయ పర్యాటకులందరూ మాల్దీవుల పర్యటనను రద్దు చేసుకున్నారు. అప్పటి నుంచి మాల్దీవులు కోలుకోలేకపోయింది.



# థై షో తో బ్యూటీ పేపరింగ్ మాములుగా లేదే!



ప్రగ్యా జైశ్వాల్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. చిట్టిపొట్టి దుస్తుల్లో మంటలు రేపిన సంద ర్భాలెన్నో. ఫ్యాషన్ వరల్డ్ లో తనకంటూ ఓ ప్రత్యేకమైన ఐడెంటిటీని సంపాదించుకుంది. చేతిలో సినిమాలు లేకపోయినా ఇంకా కాంపిటీషన్ లో ఉంది అంటే? అందుకు కారణం ప్రగ్యా లో ఆ రకమైన అప్పిరియన్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. సందర్భాన్ని బట్టి చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో అగ్గిరాజేస్తుంది. బికినీ..టూపీస్..థై ఎలివేషన్స్ లతో మంటలు పుట్టిస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా థై షోతో గుబులు పుట్టించే బాధ్యత మరోసారి తీసుకుంది. వైట్ కలర్ షర్ట్ లో ప్రగ్యా థై ఎలివేషన్ పీక్స్ లో ఉంది. టాప్ నుంచి థై వరకూ షర్ట్ తోనే మ్యానేజ్ చేసింది. ఒకవైపు వైట్..మరోవైపు లైట్ బ్లూ కలర్ డిజైన్ షర్ట్ లో తనలో బ్యూటీని పర్ఫెక్ట్ గా లాంచ్ చేసింది. అక్కడ నుంచి రచ్చ మామూలుగా లేదు. ఇక అమ్మడి స్కిన్ టోన్ గురించైతే చెప్పేదేముంది. పాల నురుగుల సౌందర్యంతో ఆహా అనిపిస్తుంది. మునుపటి కంటే మరింత సౌందర్యవంగా హైలైట్ అవుతుంది. అమ్మడి వయసు 36 దాటినా 26 బ్యూటీలా మెరిసిపోతుంది. ప్రగ్య కూడా మంచి ఫిట్ నెస్ ఫ్రీక్. చక్కని డైట్ ఫాలో అవుతుంది. అందుకే అంత అందంగా హైలైట్ అవుతుంది. ఇదే డిజైనర్ లో వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా లో బ్యూటీని ఫ్యాన్స్ అంతే ఆస్వాదిస్తున్నారు. అమ్మడి నుంచి ఎలాంటి ఫోటోలు లీకైనా అభిమానులకు పండగనే. ఈసారి ఆ ఉత్సాహం రెట్టింపు అయింది. ఇక ప్రగ్యాజైశ్వాల్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు..హిందీ..తమిళ్ లో సినిమాలు చేసినా ఎక్కడా నిలదొక్కుకోలేకపోయింది. ఈ రెండు భాషలకంటే బెటర్ గా తెలుగులోనే సినిమాలు చేసింది. ఈ మధ్యనే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న - ఖేల్ ఖేల్ మే- చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుంది.

# పిచ్చెక్కించే లేడీ విలన్

ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు నాగిని సీరియల్ ద్వారా సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ మౌనీ రాయ్. సుదీర్ఘ కాలంగా హిందీ ప్రేక్షకులను అలరిస్తున్న మౌనీ రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా నటించి సర్ ప్రైజ్ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అలరించింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా కూడా అందాల ఆరబోత విషయంలో మౌనీ రాయ్ ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈ మధ్య కాలంలో ఈమె సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు కుర్రకారుకు కూడా పిచ్చెక్కించే విధంగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి బ్లాక్ డ్రెస్ లో అందాల నడుము నాభి ని చూపిస్తూ క్లీ వేజ్ షో తో పిచ్చెక్కించే విధంగా ఉన్న ఈమె అందంకు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. అసలు ఈమె అందుకు హీరోయిన్ స్థాయి ఆఫర్లు రావాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తే ఈమె అందంను సద్వినియోగం చేసుకోవడంలో మేకర్స్ విఫలం అంటూ మరి కొందరు అంటున్నారు. మొత్తానికి తాజా ఫోటోలు చూసి పిచ్చెక్కి పోతుంది అంటూ కుర్రకారు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న మౌనీ రాయ్ ముందు ముందు మరింతగా వెండి తెర మరియు ఓటీటీ స్క్రీన్ పై రెచ్చి పోవడం ఖాయం అని కూడా టాక్ వినిపిస్తుంది.



# కేన్స్‌లో రఫ్ఫాడించిన శోభిత



కేన్స్‌లో రఫ్ఫాడించిన శోభిత ధూళిపాల తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ కొనసాగుతున్న 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అరంగేట్రం చేసింది. ఈ బ్యూటీ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని వేడెక్కిస్తున్నాయి. రకరకాల వెరైటీ డిజైనర్ లుక్ లతో శోభితా ధూళిపాళ మతులు చెడగొడుతోంది. ట్యాలెంటెడ్ బ్యూటీ మునుపెన్నడూ లేనంత హాట్ గా కనిపిస్తోందంటూ కితాబును అందుకుంది. / కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ నుంచి శోభిత క్యాట్ వాక్ లకు సంబంధించిన చాలా ఫోటోలు సోషల్ మీడియాల్లో వైరల్ గా దూసుకెళు తున్నాయి. శోభిత అందమైన డిజైనర్ దుస్తుల్లో మరోసారి మతులు చెడగొట్టింది. తాజాగా ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోషూట్ లో శోభిత ఎంతో ప్రత్యేకంగా కనిపిస్తోంది. పూర్తిగా బాడీ హగ్గింగ్ ఫ్రాక్ లో శోభిత హొయలు పోయింది.

ఈ ఫ్రాక్ లో తెలుగమ్మాయి అందచందాల ఎలివేషన్ కట్టి పడేస్తోందని చెప్పాలి. శోభిత స్ట్రైకింగ్ ఫోజ్‌లు, భంగిమలు సంథింగ్ హాట్ అన్న కామెంట్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. శోభితతో పాటు ఈ కార్యక్రమానికి కేన్స్ రెగ్యులర్ సెలబ్రిటీ ఐశ్వర్య రాయ్ కూడా హాజరయ్యారు. అదితి రావ్ హైదరీ , కియారా అద్వానీ కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాయినయ్యారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.... దేవ్ పటేల్ నటించి తొలిసారి దర్శకత్వం వహించిన - మంకీ మ్యాన్ - లో శోభిత తన అద్భుతమైన నటనతో మెప్పించింది. ఇందులో పిటోబాష్, జతిన్ మాలిక్, సికందర్ ఖేర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# ప్రకృతిలో అనసూయ అందాల జలజల!





అనసూయ యాంకరింగ్ కిగుడ్ బై చెప్పేసి సినిమాల్లో కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. %-%రంగస్థలం%-% తర్వాత అమ్మడి కెరీర్ పూర్తిగా కొత్త టర్నింగ్ తీసుకుంది. నటిగా పెద్ద పెద్ద అవకాశాలు రావడంతో నటిగా ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుంది. అనసూయ లాంటి హాట్ బ్యూటీకి కీలకపాత్ర ఇస్తే సినిమాకి ఎన్నో రకాలుగా ప్లస్ అవుతుంది. స్టార్ సినిమాలు పక్కనబెడితే! అనసూయతోనే సినిమాలు చేయాలని నవతరం దర్శక-నిర్మాతలు అంతే ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే లేడీ ఓరియేంటెడ్ ఆఫర్లు సైతం వస్తున్నాయి. కానీ అనసూయ మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఫేంని దృష్టిలో పెట్టుకుని కొత్త సినిమాలకు కమిట్ అవుతుంది. ఇదంతా అనసూయ ప్రోఫెషనల్ కెరీర్ గురించి...మరి సోషల్ మీడియా యాక్టివిటీ గురించైతే చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు హాట్ ఫోటోలో కుర్రాళ్ల గుండెల్లోనే అంతే హాట్ టాపిక్ అవుతుంటుంది. అంతకు మించి విమర్శలు కూడా ఎదుర్కుంటుంది అన్నది తెలిసిందే. కామెంట్లపైనా...ట్రోలింగ్ లపైనా అనసూయ రియాక్షన్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. తాజాగా అనసూయ బర్త్ డేని ప్రకృతి అందంలో ఎంతో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. కుటుంబంతో కలిసి కాకులు దూరని కారడవి..చీమలు దూరని చిట్టడివిలోకి వెళ్లిపోయింది. పచ్చని ప్రకృతి అందాన్ని ఆస్వాదిస్తూ వేడుక చేసు కుంది. సెలయేర్లు..కొండ కొనల మధ్య ఆడుతూ పాడుతూ వేడుకను ఆస్వాదించింది. ఈ సందర్భంగా తనలో బ్యూటీని సైతం అంతే హైలైట్ చేసింది. జీన్స్ నిక్కరు ధరించి థై బ్యూటీతో కుర్రాళ్లలో ప్రకంపనలు రేపింది. టాప్ లో పసుపు వర్ణం షోల్డర్ లెస్ ధరించినా నిక్కర్ బ్యూటీ మాత్రం సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. అమ్మడి అలంకరణ ..ముఖంలో ఆచిరు నవ్వుకి యువత ఫిదా అవుతుంది. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ గామారాయి. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.

# సోనియా గాంధీ రాయ్‌బరేలిని వదిలేసి ఇప్పుడు కొడుకు కోసం ఓట్లు అడుగుతున్నారు..



సోనియాగాంధీ టార్గెట్‌గా ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. రాయ్‌బరేలీని వదిలేసి, తన కొడుకు రాహుల్ గాంధీ కోసం సోనియాగాంధీ ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కుటుంబ ఆధారిత పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంషెడ్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సోనియా గాంధీ ప్రచారానికి వెళ్లి, తన కొడుకును వారికి అప్పగిస్తున్నానని చెబుతున్నారని, రాయ్‌బరేలీలో ఎక్కువ కాలం పార్టీ తరుపున పనిచేసిన ఒక్క కార్యకర్త కనిపించలేదా..? అని ప్రధాని ప్రశ్నించారు. సోనియా గాంధీ కోవిడ్ తర్వాత ఒక్కసారి కూడా తన నియోజకవర్గాన్ని సందర్శించలేదని, ఇప్పుడు తన కొడుకు కోసం ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. వారు రాయ్‌బరేలీని కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు. శనివారం రాయ్‌బరేలీలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సోనియాగాంధీ, తన కుమారుడు(రాహుల్ గాంధీ)ని రాయ్‌బరేలీ ప్రజలకు అప్పగిస్తున్నానని, అతడు మిమ్మల్ని నిరాశపరచడని ఆమె అన్నారు. మరోవైపు రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యువరాజు వయనాడ్ నుంచి రాయ్‌బరేలీకి పారిపోయాడని, ఇది తన తల్లి సీటు అని అందరికీ చెబుతూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. "8 ఏళ్ల పిల్లాడు చదువుకోవడానికి బడికి వెళ్లినప్పుడు కూడా తన నాన్న చదివిన బడి అయినప్పటికీ ఇది మా నాన్న బడి అని చెప్పడని, కాంగ్రెస్ పార్లమెంట్ స్థానాన్ని తన పూర్వీకుల ఆస్తిగా భావిస్తోంది. జార?ండ్ అలాంటి కుటుంబ ఆధారిత పార్టీల నుంచి రక్షించబడింది"అని ప్రధాని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడతలో ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీలకు మే 20న ఎన్నికలు జరగబోతున్నాయి. గతంలో కాంగ్రెస్ కంచుకోటలుగా ఉన్న ఈ స్థానాలను మళ్లీ దక్కించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2019 ఎన్నికల్లో అమేథీలో కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయారు. 2004 నుంచి రాయ్‌బరేలీకి ఎంపీగా ఉన్న సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఈ స్థానం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారు.

## ప్రపంచంలోని హిమానీనదాలన్నీ కరిగిపోతే ఏమౌతుందో తెలుసా



వెనిజులాలో ఉన్న ఐదు మంచుపర్వతాలు ఇప్పటికే అదృశ్యమయ్యాయి. ఇప్పుడు చివరి హిమానీనదం కూడా కరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న హిమానీనదాల పరిమాణం ఎంత ఉందో ఇప్పటి వరకు తెలియదు. కానీ అవన్నీ కరిగిపోతే సముద్రం సమీపంలో ఉన్న నగరాలన్నీ మునిగిపోతాయి. సైన్స్‌పై పనిచేసే ఇంటర్నేషనల్ క్రయోస్ఫియర్ క్లైమేట్ ఇనిషియేటివ్.. దాని ఎక్స్ ఖాతాలో వెనిజులా ఆధునిక కాలంలో మొదటి దేశం అని ప్రకటించింది. 2011 సంవత్సరం నాటికి.. ఈ దేశంలోని ఐదు హిమానీనదాలు అదృశ్యమయ్యాయి. హిమానీనదం అంటే ఏమిటి?.. ఇది పర్వతాల మీద చాలా మందపాటి మంచు పొర. రెండు రకాల హిమానీనదాలు ఉన్నాయి. మొదటిది ఆల్పైన్ లేదా లోయలో కనుగొనబడింది. రెండవది పర్వతాలు. ఈ హిమానీనదాలు నదులలో నీటికి ప్రధాన వనరు. వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు ఈ మంచు కరిగి నదుల్లో కలుస్తుంది. ప్రపంచంలోని చాలా హిమానీనదాలు అంటార్కిటికాలో ఉన్నాయి. ఈ ఖండం ఉనికిలో లేకుంటే భూమిపై జీవనం సాధ్యం కాదు. ఈ ఖండం చుట్టూ ఉన్న దక్షిణ మహాసముద్రం అదనపు వేడిలో 75 శాతం గ్రహిస్తుంది. ఇది కాకుండా సముద్రంలో ఎక్కువ భాగం నీరు దాని హిమానీనదాల కరగడం వల్ల చేరుతుంది. వాతావరణంలో మార్పులు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆర్కిటిక్‌లోని 95% పురాతన, మందమైన మంచు గుట్టలు ఇప్పటికే పోయాయి. ఇప్పుడు అంటార్కిటికాలో కూడా అదే జరుగుతోంది. మంచు పర్వతాలు మందపాటి మంచు పొరలను కలిగి ఉంటాయి. కాబట్టి వాటి పరిమాణం ఎంత ఉంటుందో అంచనా వేయడం కష్టం. ఇవన్నీ కరిగిపోతే సముద్ర మట్టం 230 అడుగుల మేర పెరుగుతుంది. దీని కారణంగా సమీపంలోని అన్ని నగరాలు, గ్రామాలు మునిగిపోతాయి. అంటార్కిటికా, గ్రీన్‌ల్యాండ్‌లోని కొన్ని భాగాలు మాత్రమే కరిగి సముద్రం వైపు వెళితే.. భూమి యొక్క భ్రమణం మారుతుందని నాసా కూడా చెబుతోంది. ఉదాహరణకు, గ్రీన్‌ల్యాండ్‌లోని మంచు పూర్తిగా కరిగిపోయి.. కరిగిన నీరు సముద్రంలోకి ప్రవహిస్తే ప్రపంచ సముద్ర మట్టాలు దాదాపు 23 అడుగుల మేర పెరుగుతాయి. సామూహిక కదలిక భూమి భ్రమణాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రపంచంలోని అనేక నగరాలు పూర్తిగా నాశనమవుతాయి. లండన్, వెనిస్, నెదర్లాండ్స్ నుంచి ఫ్లోరిడా, శాన్ డియాగో వరకు ప్రతిదీ సముద్రం కింద ఉంటుందిఫ్లోరిడా, శాన్ డియాగో దాదాపుగా నాశనమవుతాయి. అదే సమయంలో ఫ్లోరిడా, శాన్ డియాగో లోని తీర ప్రాంతాలు కూడా మునిగిపోతాయి

## ఆ రెండే మా ఓటమికి కారణాలు - కేటీఆర్..!!



తెలంగాణలో వరుస ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అన్నింటా విజయం సాధించాలని ప్రయత్నిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లు సాధిస్తామని ధీమాగా చెబుతోంది. బీఆర్ఎస్ సైతం భారీ అంచనాలతో ఉంది. బీజేపీ ఈ సారి గణనీయంగా సీట్లు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ సమయంలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సైతం మూడు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది.

### మరోసారి విజయం

తెలంగాణలో ఇప్పటి వరకు జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఎన్నికల్లోనూ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు వేసే ముందు పార్టీతో పాటు అభ్యర్థి గుణగణాలను చూడాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఒక వైపు బిట్స్ పిలానీలో చదువుకున్న అభ్యర్థి , మరో పార్టీ వైపు బ్లాక్ మెయిలర్, లాబీయింగ్ ..పైశాచిక ఆనందం పొందే అభ్యర్థి ఉన్నారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అభ్యర్థులను చూసి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

### దేవుడి పేరుతో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయోధ్య గుడి కట్టారని చెబుతూ.. బీజేపీ అభ్యర్థి ఓట్లు అడుగుతున్నారని.. తాము యాదాద్రి గుడి కట్టామని... గుడి పేరుతో తాము ఇంతవరకు ఓట్లు అడగలేదని చెప్పారు. తాము ప్రాజెక్టులు కట్టామని.. అవి కూడా దేవుళ్ల పేరు మీద కట్టామని అయినా తాము దేవుడి పేరుతో ఏ ఎన్నికల్లోనూ ఓట్లు అడగట్లేదని స్పష్టం చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు ఒక మెడికల్ కళాశాల కూడా లేదన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు మెడికల్ కళాశాలను ప్రకటించారని తెలిపారు.

### ఓటమి కారణాలు

అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటమికి రెండు కారణాలు ఉన్నాయని.. ఒకటి చేసిన పనిని చెప్పుకోలేదని.. రెండోది కొన్నివర్గాలను దూరం చేసుకోవడంతోనే ఓడిపోయామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు నాట్లు వేస్తున్నప్పుడు రైతు బంధు వచ్చింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఓట్లు వేస్తున్నప్పుడు మాత్రమే రైతు బంధు వేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇక..లోక్ సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ మెజార్టీ సీట్లు సాధించబోతోందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేసారు.

# జన్యు పరిశోధనల వెలుగులో మన మూలాలు

సుప్రసిద్ధ జర్నలిస్టు, రచయిత, పరిశోధకులు కల్లూరి భాస్కరం రచన 'ఇవీ మన మూలాలు' గొప్ప పరిశోధనాత్మక గ్రంథం. పుస్తకం వేల లక్షల సంవత్సరాల మానవ జాతి పరిణామక్రమం వలసలు, విభిన్న ప్రాంతాల ప్రజల మధ్య ఘర్షణలు, సంబంధాలు, తదితరాలపై లోతైన పరిశోధనతో మానవ జాతి యావత్తు, విభిన్న వర్గాల సంపర్కంతో కొనసాగుతున్నదని భాస్కరం సోదాహరణంగా వివరించారు. ముందుమాటలో వాడ్రేవు చిన వీరభద్రుడు రాసినట్లుగా ఇలాంటి గ్రంథ రచనకు పూనుకోవడానికి చాలా ధైర్యం కావాలి. ధైర్యం ఎందుకు కావాలంటే మనమొక అసాధారణ పరిస్థితుల్లో జీవిస్తున్నాం. వాస్తవాలను అంగీకరించకుండా, మన మతం, మన భాష, మన చరిత్రను అధికార శక్తులు తమ ఆలోచనలకు అనుగుణంగా వక్రీకరిస్తున్నాయి. తమతో అంగీకరించని వారిని దేశద్రోహులని చిత్రీకరించడం, ఏం తినాలో, ఏ రకం దుస్తులు ధరించాలో, ఏం ఆలోచించాలో, ఏం రాయాలో ఎవరిని పూజించాలో ఆదేశిస్తూ, భావ ప్రకటనా స్వేచ్ఛను అణగదొక్కుతున్న సందర్భంలో బతుకుతున్నాం. మనుషులకు, రచయితలకు, తత్వశాస్త్రవేత్తలకు, వాస్తవాలు చెప్పేవారికి సంకెళ్లు వేయవచ్చు. కాని భావాలకు సంకెళ్లు వేయలేరు. పదుల వేల సంవత్సరాల్లో మానవజాతి నిరంతరం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వల?సవెడుతూ మరింత మెరుగైన జీవితం కోసం వెతుకుతూనే ఉంది. దేశాలు, సరిహద్దులు ఏర్పడక ముందు నుండి, ప్రారంభమై 21వ శతాబ్దంలో కూడా కొనసాగుతున్నది. గత శతాబ్దంలో వలసలుగా ఉన్న దేశాల నుండి యూరోపునకు వలసలు ప్రారంభమై, ప్రతిరోజు పెరుగుతున్నాయి. యూరోపులో, అమెరికాలో వలసల పట్ల అసహనం, భయం పెరుగుతున్నది. అప్పట్లో, ఒక్క అమెరికాకు తప్ప మిగతా దేశాలకు యూరోపియన్లు వలస వెళ్లింది దోచుకోవడానికే. ఇప్పుడు యూరోపుకు వర్ధమానదేశాల వారి వలసలు ప్రాణరక్షణ కోసం, బ్రతుకు తెరువు కోసం. ఇలాంటి దశలో ఘర్షణలు, సంపర్కాలు అనివార్యం. వలసలకు వ్యతిరేకంగా మితవాద శక్తులు రాజకీయ పార్టీలుగా రూపాంతరం చెంది, ఫాసిస్టు పద్ధతులకు పాల్పడుతున్నాయి. కోట్లాది ప్రజల వలసలు సాగుతున్నాయి. ఈ ఇరవై ఏళ్లలో భారతదేశం నుండి 23 లక్షల మంది వలస వెళ్లారు. హరప్పా జనంలో ఇరాన్ జన్యువులు ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు. శ్రీలంకలో ఇప్పటికీ అడవులలో నివసించే గిరిజనులలో భారతీయుల జన్యువులు ఉన్నట్టు, సిసియంబి పరిశోధనలు వెల్లడించాయని ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వార్త వచ్చింది. గ్రహదేవతలకు సంబంధించి పురాణాల కథలలో దేవుళ్లకు, భారత పురాణాలలో దేవుళ్లకు అనేక పోలికలు పేర్ల మార్పుతో కనబడుతాయి. భారతదేశం నుండి ప్రజలు గ్రీసు, యూరోపులకు గతంలో వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లేవుగాని, ఆ ప్రాంతం నుండి భారతదేశంలోకి రావటమో, లేక ఒక పాయ ఇటు భారత్‌వైపునకు, మరొక పాయ అటు యూరోపునకు ఉమ్మడి పురాణాలతో వెళ్లి వుండే అవకాశాలు ఉన్నాయి. వాస్తవాలను సక్రమంగా అర్థం చేసుకోవడానికే వాస్తవ చరిత్ర రచన అవసరం. వేల






సంవత్సరాల క్రితం ఆర్యులు భారతదేశంలోకి వచ్చారంటే, ఇప్పుడు వాళ్ళు విదేశీయుల క్రింద లెక్క కాదు. యూదులు పాలస్తీనాను వేల సంవత్సరాలనాటి తమ మాతృభూమిగా ప్రకటించుకొని ఆక్రమించుకున్నారు. అలాంటి పరిస్థితులు ఇక్కడ లేవు. ఈ వలసల పరివర్తన గురించి సిగ్గుపడాల్సింది లేదు. కాని ఈ పరివర్తనాక్రమం గురించి, జన్యువుల మూలం గురించి అంగీకరిస్తే, తర్వాత సృష్టించబడిన మతాలు, కులాలు, ఇతర కృతిమ విభజనలు అర్థం లేనివని అంగీకరించాల్సి వస్తుంది. ఉత్తర అమెరికాలోని 26 కోట్ల జనాభాలో నేటివ్ అమెరికన్లు (రెడ్ ఇండియన్స్‌గా పిలవబడేవారు) కోటి పది లక్షల మంది, మిగిలిన 25 కోట్ల మంది వలసలు వచ్చినవారే. యూరోపు, ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజలు, అంతర్వర్ణ వివాహాల నూతన సంకర జాతి ప్రజలు కలిసి, అమెరికా అయింది. వాళ్లందుకు సిగ్గుపడటం లేదు. తాము నమ్మిన అంశాలను బలపరచుకోవడానికి, వేల సంవత్సరాల చరిత్రను వక్రీకరించడం అందుకే. భాస్కరం రచన జన్యు పరిశోధనల వెలుగులో చారిత్రిక సాక్ష్యాల పునర్విచారణ. ప్రశస్త పుస్తకం అనేక అంశాలను మేధావుల, ప్రజల దృష్టిని తీసుకువస్తున్నది. అసలు పాయింట్ ఇన్ని సంపర్కాలు, సంఘర్షణల తర్వాత మా మతం, కులం, పవిత్రమైనదని, ప్రపంచంలో ఉత్తమమైనదని చెప్పడం! మత విద్వేషాలు ఒకవైపు, స్వంత మతంలోని భిన్నకులాల మీద అసాధారణమైన వివక్ష మరోవైపు- ఈ రెండూ అర్థరహితమైనవి. ఊహాజనితమైన గతాన్ని పునరుద్ధరించాలనే వివేచన లేని ఆలోచన, ప్రపంచాన్ని మొత్తం ఇస్లామీకరణ చేయాలనుకునే జీహాదిస్టుల ప్రయత్నాలు ఒకే రకమైనవి.

మానవులందరిలో రక్తం ఎరుపే. నీలి రక్తం లేదు. రక్తం చెడిపోతేనే రంగు మారుతుంది. పుస్తకంలో ఆఖరు అంశం "దక్షిణ గో గ్రహణంలో ఆర్యావర్తం" ఒక కొత్త కోణం నుండి రాయబడింది. ఉత్తర భారత ఆర్యావర్త శక్తులు, దక్షిణ భారతంలో ఆర్యావర్తం విస్తృతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఇది రాజకీయ పార్టీల మధ్య నాయకత్వ ఘర్షణ కంటే సైద్ధాంతిక ఘర్షణల కంటే, ఆర్యావర్త ఆలోచనలు, భాష, సంస్కృతి, మతం, దక్షిణ భారతంపైన రుద్దటానికి జరుగుతున్న ప్రయత్నంగా అర్థం చేసుకోవాలి. ఈ వైరుధ్యాలు ఎంతకాలం సాగుతాయనే విషయం ఆయన చరిత్రకు వదిలిపెట్టారు. ఈ కొత్త కోణంలో వాస్తవం ఉంది. అది యూదుల జాత్యహంకార ధోరణిలోకి పోతున్న ప్రమాదం కనపడుతున్నది. వందల సంవత్సరాలపాటు సాగిన ఈ ప్రయత్నం, మధ్యలో ముస్లిం రాజుల దాడులు, పాలన, బ్రిటిష్ వలస పాలన కారణంగా వచ్చిన 'గ్యాప్'తో వాయిదాపడి ఇప్పుడు మళ్లీ కొనసాగుతున్నదన్న ఆయన వాదన సమంజసమైనదిగానే కనపడుతున్నది. మానవజాతి ఒక్కటే అయినా, మతాలు, భాషలు, సంస్కృతి, ఆచారాలు, భిన్నమైనవి. పరస్పర సహనం, గౌరవంతోనే దేశాలు ఐక్యంగా నిలబడుతాయి. కల్లూరి భాస్కరం ఈ పుస్తకాన్ని అనేక రెఫరెన్స్‌లతో, కొత్తకోణం నుండి ఆలోచించి రాసారు. ఇదొక గొప్ప వైజ్ఞానిక రచన. మెదడు ద్వారాలను మూసుకున్న వారికి ఇది ఎక్కదు. జ్ఞాన చక్షువులు తెరుచుకోవాల్సిన నేటి యువత దీనిని చదవాలి, చర్చించాలి. ఈ గ్రంథం ఇంగ్లీషు, హిందీ తదితర భాషలలోకి అనువదించడం చారిత్రక అవసరం.

# స్థానిక సంస్థల్లో సమవాటాకై బీసీలు పోరాడకతప్పదు!

పార్లమెంటు ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వీటిని నిర్వహించాలంటే మొదట బీసీ కులగణన అత్యవసరంగా జరగాలి. దీనికి ముందుగా మొత్తం బీసీ కులాలకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీ కులగణన జరుపుతామని రాహుల్ గాంధీ దగ్గర నుంచి కాంగ్రెస్ నేతలందరూ పదే పదే చెప్పారు. ఆ పార్టీ కులగణన చేస్తుందని, బడుగులకు న్యాయం చేస్తుందని బీసీ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు జూన్ 4న రానున్నాయి. ఎన్నికల్లో బీసీలను తమవైపు తిప్పుకునేందుకు బీసీ కులగణన వాగ్దానం చేశారా? లేక చిత్తశుద్ధితోనే బీసీ కులగణన చేయటానికి సిద్ధపడతారా అన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది. మొత్తం తెలంగాణకు సంబంధించిన సామాజిక వర్గాలు ఎవరెవరు ఏ రకంగా ఉన్నారు? వాళ్ళ జీవనవిధానం ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ స్థితిగతుల లెక్కలు తీయాలి. రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాలకు సంబంధించిన వారందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు రావాలి. అలాగే బీసీ వర్గాల్లో ఎంబీసీలకు, సంచారజాతులకు, అందరికీ న్యాయం జరగాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని వాగ్దానం చేశారు. 42 శాతాన్ని ఏ లెక్క ప్రకారం కేటాయిస్తారు? బీసీలెంతమందో తెలియకుండా ఇంత శాతం అని ఎలా చెబుతారు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నాయి. బీసీ(ఏ) గ్రూపులో 57 కులాలు, బీసీ(బీ) గ్రూపులో 234 కులాలు, బీసీ(సీ) గ్రూపులో ఒక కులం, బీసీ(డి) గ్రూపులో 35, బీసీ(ఇ)లో 14 కులాలున్నాయి. రాష్ట్రంలో ఉన్న 130 కులాల్లో స్థానిక సంస్థల్లో 7 నుంచి 10 కులాలకు మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. మిగతా 120 కులాలు, అత్యంత వెనుకబడిన కులాలు, సంచార, అర్ధసంచార కులాలకు కనీస ప్రాతినిధ్యం లేదు. ఈ కులాలపై ఇంతవరకు సమగ్ర అధ్యయనం లేదు. వాళ్ళ దుర్భర జీవన విధానాన్ని స్వాతంత్ర్యం వచ్చాక పట్టించుకున్న పాలకులు లేరు. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు వ్యతిరేకమైనది. పార్లమెంటులో పంచాయతీ రాజ్ చట్టాన్ని రాజ్యాంగ సవరణ చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు పెంచటం సాధ్యం కాదు.



బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినా, 50 శాతం మించకుండా మాత్రమే చేయాలి. బీసీ కులగణన చేయాలంటే సుమారు 8 నెలల నుంచి ఒక సంవత్సర కాలం పడుతుంది. జనాభా గణనలాగే ఉపాధ్యాయుల చేత దీనిని చేయించాలి. ఇది బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాలి. బీసీ కమిషన్ నివేదిక ఇవ్వకపోతే దానికి చట్టబద్ధత ఉండదు. బీసీ కులగణన అధ్యయనంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకు స్పష్టత లేదు. విధి విధానాలు ఖరారు చేశాక రెండు దశల్లో సమగ్రంగా అధ్యయనం చేయాలి. కులగణన చేయకుండా రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెడితే అది బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేసినట్టు అవుతుంది. కులగణన కోసం బీసీలంతా సంఘటితంగా నినదించాలి. నేటికీ గ్రామాల్లో ఆధిపత్య వర్గాల పెత్తనమే నడుస్తోంది. ఊళ్లలో 50 శాతంగా ఉన్న బీసీలకు స్థానిక నాయకత్వాలు లేవు. తెలంగాణలో ఇంకా ఆధిపత్య వర్గాల కనుసన్నల్లోనే పంచాయతీ వ్యవస్థ నడుస్తోంది. రాష్ట్రంలో 12,769 గ్రామాలున్నాయి. బీసీ కులగణన జరిపి, పంచాయతీరాజ్ చట్టసవరణ చేసి, రిజర్వేషన్లు కేటాయిస్తే 6000కు పైగా గ్రామపంచాయతీలు వీరికి చెందుతాయి. మొత్తం 33 జిల్లా పరిషత్‌లలో సగం స్థానాలు వస్తాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్లలో సగానికి పైగా బీసీలకు రావాలి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు వర్గాలకు 50 శాతానికి పైగా సీట్లు లభించేలా కృషిచేయాలి. అన్ని పార్టీలు బీసీ నినాదాలిస్తున్నాయి. బీసీలు మాత్రం ఆచరణ కోసం చూస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ జనాభాకు అనుగుణంగా వాటా దక్కించుకుంటే తెలంగాణ రాజకీయ చిత్రం మారిపోతుంది. అది సామాజిక తెలంగాణకు తొలి అడుగు అవుతుంది. రాష్ట్రంలో 12,769 గ్రామాలున్నాయి. బీసీ కులగణన జరిపి, పంచాయతీరాజ్ చట్టసవరణ చేసి, రిజర్వేషన్లు కేటాయిస్తే 6000కు పైగా గ్రామపంచాయతీలు వీరికి చెందుతాయి. కులగణన చేయకుండా రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెడితే అది బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేసినట్టు అవుతుంది. కులగణన కోసం బీసీలంతా సంఘటితంగా నినదించాలి.

# ఉక్రెయిన్‌పై మరో పెద్ద దాడి!

నాటో కూటమి కుట్రలో భాగస్వామిగా మారి తన ఉనికికి ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాడు 813వ రోజులోకి ప్రవేశించింది. ఒక వైపు అనేక ప్రాంతాల నుంచి జెలెన్‌స్కీ సేనలు ప్రాణాల రక్షణకు వెనక్కు తగ్గుతుండగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున దాడి చేసేందుకు పుతిన్ సైన్యం సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు. దిగజారుతున్న మిలిటరీ మనోధైర్యాన్ని నిలబెట్టేందుకు అమెరికా పెద్ద ఎత్తున ఆయుధ, ధనసాయం చేసేందుకు పూనుకుంది. మరోవైపున వచ్చే నెలలో ఉక్రెయిన్ వైఖరికి అనుగుణంగా స్విట్జర్లాండ్‌లో తలపెట్టిన శాంతి సదస్సుకు తమ ప్రతినిధులను పంపుతున్నట్లు ఇప్పటి వరకు 50 దేశాల నుంచి వర్తమానం అందినట్లు ఆ దేశ అధ్యక్షురాలు వియోలా వెల్లడించారు. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించలేదన్నారు. రష్యా దాడులు తీవ్రం కానున్న పూర్వ రంగంలో తలపెట్టిన విదేశీ పర్యటనలన్నింటినీ వాయిదా వేసుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. గత నెలలో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా సీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు వ్లదిమిర్ పుతిన్ చైనా వెళ్లాడు.1949లో కమ్యూనిస్టు చైనా ఆవిర్భావాన్ని సోవియట్ యూనియన్ గుర్తించి 75 సంవత్సరాలు గడచిన సందర్భంగా బీజింగ్‌లో గురువారం నాడు ఏర్పాటు చేసిన ఒక ఒక ఉత్సవ కార్యక్రమంలో సీ జిన్‌పింగ్-పుతిన్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో పశ్చిమ దేశాలు విధించిన మరిన్ని ఆంక్షలు, మిలిటరీకి అవసరమైన ఆయుధాలు, ఇతర సామగ్రి, ప్రపంచ రాజకీయాల గురించి సీ జిన్‌పింగ్‌తో చర్చలు జరిపే అవకాశం ఉంది. తాము సరఫరా చేసే పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలతో సహా ఆయుధాలను ఆత్మ రక్షణకు తప్ప రష్యా భూభాగంపై దాడులు జరపటానికి వినియోగించరాదని తాము కోరుతున్నామని, అయితే ఉక్రెయిన్ ఏం చేసేదీ తెలియదన్నట్లుగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పాడు. పశ్చిమ దేశాలు ఎలాంటి ప్రచారం చేసినా, ఎన్ని ఆయుధాలు ఇచ్చినా చొచ్చుకు వస్తున్న పుతిన్ సేనలను నివారించటంలో విఫలం కావటమే గాక అనేక ప్రాంతాల నుంచి




ఉక్రెయిన్ మిలిటరీ వెనక్కు తగ్గుతున్నది. ఉక్రెయిన్ ఆక్రమణ కంటే దాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది. రెండవ పెద్ద పట్టణమైన ఖార్‌కివ్‌ను పట్టుకోవటం రష్యా లక్ష్యం కాదని, దాన్ని నాశనం చేసేందుకు అవసరమైన బాంబు దాడులు జరపవచ్చుని, వాటిని అడ్డుకొనేందుకు తమ వద్ద అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు లేవని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ఆ పట్టణ పరిసరాలపై పుతిన్ మిలిటరీ కేంద్రీకరించటంతో ఇప్పటికే కొన్ని చోట్ల నుంచి జెలెన్‌స్కీ సేనలు వెనక్కు తగ్గాయి. మరోవైపు రిజర్వు దళాలతో సహా మిలిటరీని ఆ నగరం వెలుపల కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు. రష్యా సరిహద్దుల నుంచి ఈ ప్రాంతం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అమెరికా ఇచ్చిన ఆయుధాలను రష్యాపై దాడులకు వినియోగిస్తే పరిణామాలు మరో రూపం తీసుకుంటాయి. తనపై అమెరికా జరిపిన ప్రత్యక్ష దాడిగానే రష్యా పరగణిస్తుంది. అలాంటి పరిస్థితిని ఎన్నికలకు ముందు జో బైడెన్ కోరుకోవటం లేదు. ఖార్‌కివ్ ప్రాంతంలో రష్యా పైచేయి సాధిస్తే గనుక అది ప్రమాద ఘంటిక అవుతుందని బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ వ్యాఖ్యానించటమే కాదు, అప్పుడప్పుడూ మద్దతు ఇవ్వటమేగాక అన్ని సమయాల్లో ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వాలని అన్నాడు. అమెరికా ప్రకటించిన 60 బిలియన్ డాలర్ల సాయం చాలా ఆలశ్యమైందని కూడా అన్నాడు. ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా తటస్థంగా ఉంది. సైనిక చర్యను ఖండించలేదు. నేరుగా రష్యాకు ఆయుధాలను అందించటంలేదు గానీ తయారీకి అవసరమైన సాయం చేస్తున్నట్లు పశ్చిమ దేశాలు ఆరోపిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి చైనా ప్రతిపాదించిన శాంతి పథకం గురించి చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ మరోసారి స్పష్టం చేశాడు. తమ సమస్య గురించి చైనా నాయకత్వం అర్థం చేసుకున్నదని అన్నాడు. మిలిటరీ చర్యకు ముందు రెండు దేశాలూ ఎలాంటి పరిమితులు లేని భాగస్వాములుగా ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. తాజా పర్యటనలో ఇది మరింత విస్తరించనుందని నూతన మార్గాలకు బాట వేస్తుందని రష్యా ఒక ప్రకటనలో తెలిపింది. నివురు గప్పిన నిప్పులా ఉన్న పరిస్థితిలో ఎవరి ఎత్తుగడలతో వారు ముందుకు పోతున్న పూర్వ రంగంలో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ సంక్షోభం ఏ మలుపు తిరిగేదీ అనూహ్యమే.

## వరుస ఓటముల నుంచి ప్లేఆఫ్ దాకా..
## సన్ రైజర్స్ రికార్డు బద్దలు కొట్టిన ఆర్సీబీ



చెన్నై జట్టుతో చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్లో.. బెంగళూరు రేపు వైపే వెళ్ళింది. ఉత్కంఠ గా సాగిన మ్యాచ్ లో 27 పరుగుల తేడాతో విజయాన్ని సాధించి ప్లే ఆఫ్ చేరుకుంది.. వరుసగా ఆరు మ్యాచ్ లలో విజయాన్ని సాధించి.. తిట్టిన వారి నోటితోనే పొగిడించుకుంటున్నది. సొంత మైదానంలో.. వర్షం ఇబ్బంది పెట్టినప్పటికీ.. అద్భుతమైన ఆటతీరుతో చెన్నై జట్టును ఓడించింది. ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభంలో చెన్నై చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారాన్ని తీర్చుకుంది. ఇదే సమయంలో బెంగళూరు అనేక రికార్డులను బద్దలు కొట్టింది. ఐపీఎల్ చరిత్రలో ఒక సీజన్లో 150 సిక్స్ లు కొట్టిన తొలి జట్టుగా బెంగళూరు చరిత్రకెక్కింది. ఐపీఎల్ మాత్రమే కాకుండా ఒక టి20 టోర్నీలో ఒక జట్టు 150 సిక్సులు కొట్టడం ఇదే తొలిసారి. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా చెన్నై జట్టు జరిగిన మ్యాచ్లో బెంగళూరు ఈ అరుదైన ఘనతను సాధించింది. ఈ మ్యాచ్లో బెంగళూరు మొత్తం 16 సిక్సులు కొట్టి ఆ రికార్డును సొంతం చేసుకుంది. ఇదే సమయంలో హైదరాబాద్ జట్టు పేరు మీద ఉన్న ఘనతను అధిగమించింది. ఇప్పటివరకు హైదరాబాద్ 146 సిక్స్ లతో ఈ జాబితాలో ముందు వరుసలో ఉంది. దీనిని బెంగళూరు అధిగమించింది. బెంగళూరు బ్యాటర్లలో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ నాలుగేసి సిక్స్ లు కొట్టారు. ఫాఫ్ డూ ప్లెసిస్, గ్రీన్ తలా మూడు సిక్స్ లు బాదారు. దినేష్ కార్తీక్, మ్యాక్స్ వెల్ చెరో సిక్స్ కొట్టారు. ఈ మ్యాచ్లో ముందుగా బెంగళూరు బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 218 రన్స్ చేసింది. డూ ప్లెసిస్ 54, రజత్ పాటిదార్ 41, విరాట్ కోహ్లీ 47 పరుగులతో విధ్వంసాన్ని సృష్టించారు. చెన్నై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 2 వికెట్లు తీశాడు. మిచెల్ శాంట్నర్, తుషార్ దేశ్ పాండే చెరో వికెట్ తీశారు. ఈ మ్యాచ్లో 218 రన్స్ చేయడం ద్వారా బెంగళూరు సరికొత్త చరిత్రను సృష్టించింది. ఈ సీజన్లో ఎక్కువసార్లు 200 కంటే ఎక్కువ పరుగులు చేసిన జట్టుగా ముంబై ఇండియన్స్, కోల్ కతా తో సమానంగా నిలిచింది. ఈ సీజన్లో బెంగళూరు తో పాటు, కోల్ కతా కూడా ఆరుసార్లు 200 కంటే ఎక్కువ పరుగులు చేసింది.. గత సీజన్లో ముంబై ఇండియన్స్ ఆరుసార్లు 200 కంటే ఎక్కువ పరుగుల స్కోరు నమోదు చేసింది. అయితే ఆ స్థాయిలో ఆడినప్పటికీ ముంబై గత ఏడాది విజేతగా నిలవలేకపోయింది. ఈ ఏడాది కూడా దారుణమైన ఆటతీరుతో లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఇక తాజా విజయంతో బెంగళూరు దర్జాగా ప్లే ఆఫ్ వెళ్ళింది.

## కోట్లల్లో నష్టం వచ్చినప్పటికీ..
## అభిమానుల కోసం కావ్య పాప సంచలన నిర్ణయం..



ఐపీఎల్ అంటే క్యాష్ రీచ్ లీగ్ అంటారు. పెద్దపెద్ద కార్పొరేటర్లు టీమ్ లను లీడ్ చేస్తారు కాబట్టి.. వారికి డబ్బే పరమావధి అనుకుంటారు. టికెట్ల అమ్మకం నుంచి జెర్సీల విక్రయం వరకు ప్రతిదీ డబ్బుతోనే ముడిపడి ఉంటుంది. ఇక మధ్య మధ్యలో సంజీవ్ గోయెంకా వంటి వారు తమ కార్పొరేట్ తనాన్ని రుచి చూపిస్తూనే ఉంటారు.. అయితే ఇలాంటి పరిస్థితుల్లో మిగతా జట్ల ఓనర్లు ఏమోగానీ.. హైదరాబాద్ జట్టు ఓనర్ కావ్య మారన్ మాత్రం సరికొత్త నిర్ణయం తీసుకుంది. కోట్లలో నష్టం వస్తున్నప్పటికీ అభిమానుల కోసం డోంట్ కేర్ అన్నట్టుగా వ్యవహరించింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఐపీఎల్ 17వ సీజన్లో భాగంగా మే 16 గురువారం నాడు హైదరాబాద్, గుజరాత్ జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ ను వీక్షించేందుకు హైదరాబాద్ అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. అయితే విపరీతంగా కురిసిన వర్షం హైదరాబాద్ అభిమానుల ఆశలపై నీళ్లు చల్లింది. దీంతో వారు వీళ్ళకు వేలు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన టికెట్లకు జస్టిఫై లేకుండా పోయింది. దీంతో అభిమానుల బాధను అర్థం చేసుకున్న కావ్య ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్, గుజరాత్ జట్ల మధ్య మ్యాచ్ చూసేందుకు ఉప్పల్ మైదానానికి వచ్చిన ప్రేక్షకులకు డబ్బు తిరిగి ఇస్తామని ప్రకటించింది. త్వరలోనే ప్రేక్షకుల డబ్బును వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు సన్ రైజర్స్ యాజమాన్యం వెల్లడించింది. పేటీఎం లేదా పేటీఎం ఇన్సైడర్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసిన వారి ఖాతాల్లో డబ్బు తిరిగి జమకానుంది. దీనికోసం సన్ రైజర్స్ యాజమాన్యం అభిమానులకు మెయిల్స్ చేయడం మొదలుపెట్టింది. అయితే ఇందులో చాలామంది అభిమానులు బ్లాక్ లో టికెట్లు కొనుగోలు చేశారు. దీనికోసం వేలకు వేలు ఖర్చు చేశారు. అలాంటి వారికి కావ్య పాప సాయం అందదు. వారికి ఒక పైస కూడా వెనక్కి వచ్చే అవకాశం లేదు. దీంతో బ్లాక్లో టికెట్లు కొన్న వారు మొత్తం బాధపడిపోతున్నారు. ఇదే సమయంలో బ్లాక్ లో టికెట్లు విక్రయించిన వారు పండగ చేసుకుంటున్నారు.. ఎందుకంటే అటు టికెట్ ధరను రెట్టింపుకు విక్రయించి.. చివరికి సన్ రైజర్స్ యాజమాన్యం ఇచ్చే రీఫండ్ వారికి అదనపు ప్రయోజనాన్ని చేకూర్చనుంది. అయితే తమ విషయంలోనూ ఉదారత చూపాలని బ్లాక్ మార్కెట్లో టికెట్లు కొన్న అభిమానులు సన్ రైజర్స్ యాజమాన్యానికి విన్నవిస్తున్నారు.. మరి వీరి విన్నపాన్ని కావ్య మారన్ అంగీకరిస్తుందా? లేదా? అనేది చూడాల్సి ఉంది.

## ఎవరికీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదు




బెంగళూరు: తాను ఎవరికీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదని.. తన ప్రదర్శనే ప్రామాణికమని స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అన్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నా.. అతడి స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఇలా స్పందించాడు. "కొన్ని విమర్శలకు స్పందించాల్సిన అవసరం లేదు. మైదానంలో ఏం చేయగలనో నాకు తెలుసు. ఎలాంటి ఆటగాడినో.. నా సత్తా ఏంటో ఎవరికి నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. మ్యాచ్‌లు ఎలా గెలిపించాలో నేనెవరినీ అడగలేదు. అనుభవంతో నేర్చుకున్నా. నన్నెవరూ ఏమీ అనొద్దు లాంటి మాటలు చెప్పను. అలాగే నేనెలా ఆడాలన్న విషయంలో ఎవరి ఆమోదం అవసరం లేదు" అని కోహ్లి చెప్పాడు. కోహ్లి స్ట్రైక్‌రేట్ తక్కువగా ఉండటంపై దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన తనకు నచ్చలేదన్న రోహిత్‌శర్మ వ్యాఖ్యలతో కోహ్లి ఏకీభవించాడు. "ఇంపాక్ట్ నిబంధన విషయంలో రోహిత్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నా. ఇది అభిమానులకు వినోదం ఇస్తున్నా.. ఆట సమతూకాన్ని దెబ్బ తీస్తోంది. బ్యాటర్లు చెలరేగుతుంటే బౌలర్లకు ఏం చేయాలో అర్థం కావట్లేదు. ప్రతి జట్టులోనూ బుమ్రా, రషీద్ లాంటి బౌలర్లు ఉండరు. బ్యాట్, బంతికి మధ్య సమతూకం ఉంటేనే ఆట అందంగా కనబడుతుంది. క్రికెట్ అంటే ఫోర్లు, సిక్స్‌లే కాదు. సమతూకం ఉంటే 160 పరుగులను కూడా కాపాడుకోవచ్చు. ఈ నిబంధనను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టామని.. బీసీసీఐ కార్యదర్శి జైషా ఇటీవలే అన్నాడు. దీనిపై చర్చించి ఆటకు మేలు కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తున్నా" విరాట్ పేర్కొన్నాడు.

## 25న న్యూయార్క్‌కు ఇండియా ప్లేయర్లు

న్యూఢిల్లీ: టీ20 వరల్డ్ కప్‌కు ఎంపికైన టీమ్‌లో మెజారిటీ ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్‌తో కలిసి ఈ నెల 25న న్యూయార్క్‌కు వెళ్లనున్నారు. ఐపీఎల్ ఫైనల్ ముగిసిన తర్వాత మిగతా ప్లేయర్లు యూఎస్‌ఏ చేరుకోనున్నారు. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరని జట్లలోని వరల్డ్ కప్ ఆటగాళ్లు ఆదివారమే మెగా టోర్నీ కోసం న్యూయార్క్ ఫ్లైట్ ఎక్కాల్సింది. కానీ, టీమిండియా జూన్1న బంగ్లాదేశ్‌తో వామప్ మ్యాచ్ ఆడనున్న నేపథ్యంలో షెడ్యూల్‌లో బీసీసీఐ మార్పులు చేసింది. మొదటి బ్యాచ్ వచ్చే శనివారం ప్రయాణం కానుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్, బుమ్రా, పంత్, అర్షదీప్, అక్షర్ పటేల్‌తో పాటు సపోర్ట్ స్టాఫ్ న్యూయార్క్ బయల్దేరుతారని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ ఫైనల్ ఆడే క్రికెటర్లు ఈ పోరు ముగిసిన తర్వాతి రోజే ఫ్లైట్ ఎక్కనున్నారు. కాగా, జూన్ 2న మొదలయ్యే వరల్డ్ కప్‌లో ఇండియా జూన్ 5న న్యూయార్క్‌లో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. జూన్ 9న పాకిస్తాన్‌తో తలపడనుంది.

# గెలి చేసిన వారికి.. బౌలింగ్ తో సమాధానం..
# ఆర్సీబీ ఓవర్ నైట్ స్టార్ యష్ జర్నీ తెలుసా



ఓ ఎండ్ లో మహేంద్ర సింగ్ ధోని కాచుకుని ఉన్నాడు. మరో ఎండ్ లో రవీంద్ర జడేజా ఆవురావూరు మంటూ ఎదురుచూస్తున్నాడు.. అప్పటికి ధోని కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. బెంగళూరు కెప్టెన్ డూ ప్లెసిస్ నమ్మకంతో అతడికి బౌలింగ్ అందించాడు. తొలి బంతి వేయడమే ఆలస్యం ధోని అమాంతం స్టేడియం అవతలికి పంపించాడు. దీంతో ఎంపైర్లు కొత్త బంతిని అందించారు. బెంగళూరు అభిమానులు మునివేళ్ల మీద నిలబడ్డారు. ధోని ఏమైనా అద్భుతం చేస్తాడా అంటూ.. భయపడుతూ కళ్ళు మూసుకున్నారు. కానీ, కళ్ళు తెరిచి చూసేలోగా చెన్నై ఓడిపోయింది.. బెంగళూరు గెలిచింది.. ఒకే ఓవర్ లో ఐదు సిక్సులు ఇచ్చి.. మానసికంగా కుంగిపోయిన ఓ బౌలర్.. అదే స్థాయిలో రాటు తేలాడు . అంతకుమించి అనే సామెత లాగా రాకెట్ లాగా దూసుకొచ్చాడు. బెంగళూరు జట్టును గెలిపించాడు.. తను కూడా ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు. యష్ దయాళ్ గత సీజన్లో రింకూ సింగ్ చేతిలో బలయ్యాడు. ఐదు బంతులకు ఐదు సిక్సులు ఇచ్చి.. మానసికంగా డీలా పడిపోయాడు.. అలాంటి క్రమంలో అతడిని బెంగళూరు జట్టు కొనుగోలు చేసింది. ఈ సీజన్లో అతనికి ఆడే అవకాశం కల్పించింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న యష్.. 13 మ్యాచ్ లలో 15 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ప్లే ఆఫ్ కు అత్యంత కీలకమైన చెన్నైతో జరిగిన మ్యాచ్ లో రెండు వికెట్లు పడగొట్టాడు. చివరి ఓవర్ లో అత్యంత పొదుపుగా బౌలింగ్ వేసి, ధోనిని పెవిలియన్ పంపించాడు. కన్నడ అభిమానుల పాలిట దేవుడయ్యాడు.. గత ఏడాది యష్ గుజరాత్ జట్టులో ఆడాడు. రింకూ సింగ్ బ్యాటింగ్ దెబ్బకు అతడు ఏడ్చినంత పని చేశాడు. ఆ సమయంలో యష్ ప్రతిభను బెంగళూరు మేనేజ్మెంట్ గుర్తించింది. అతడిని తుది జట్టులోకి తీసుకుంది. కీలక బౌలర్ గా మార్చింది.. రాజస్థాన్ వద్దనుకున్న అతడిని.. తను దగ్గరికి తీసుకొని రాటు తేలేలా చేసింది. ప్లే ఆఫ్ కు వెళ్లే మ్యాచ్లో.. అది కూడా చివరి ఓవర్ వేసే బాధ్యతను డూ ప్లెసిస్ యష్ కు ఇచ్చాడంటేనే అతనిపై ఏ స్థాయిలో నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. కెప్టెన్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యష్ బౌలింగ్ వేశాడు. చెన్నై జట్టు ఆశలపై నీళు చల్లుతూ.. బెంగళూరును గెలిపించాడు. చివరి ఓవర్ వేసే క్రమంలో.. ధోని భారీ సిక్సర్ కొట్టిన తర్వాత.. యష్ స్కోర్ బోర్డు వైపు చూడలేదట. తను అత్యంత ఆత్మవిశ్వాసంతో బంతులు సంధించాడట. బౌలింగ్ వేసేటప్పుడు బెంగళూరు జట్టు తనకు ఇచ్చిన ప్రోత్సాహాన్ని పదేపదే తలచుకున్నాడట. దీనివల్ల అతడిలో సానుకూల దృక్పథం పెరిగిందట. మొదటి బంతి భారీ సిక్సర్ గా వెళ్లినప్పటికీ.. అతడు ఏమాత్రం భయపడలేదట. బౌలింగ్ వేస్తున్న సమయంలో వేగాన్ని నియంత్రించుకుంటూ.. బంతులు సంధించాడట. అందువల్లే రవీంద్ర జడేజా లాంటి పంచ్ హిట్టర్ బ్యాట్ ఝుళిపించలేక పోయాడట. ఇదే విషయాన్ని మ్యాచ్ ముగిసిన అనంతరం యష్ విలేకరులతో పంచుకున్నాడు. కాగా, చివరి ఓవర్ కట్టుదిట్టంగా బౌలింగ్ వేసి, బెంగళూరుకు అద్భుతమైన విజయాన్ని అందించిన యష్ ను కన్నడ అభిమానులు వెయ్యినోళ్ల పొగుడుతున్నారు. సోషల్ మీడియాలో అతడిని ఆకాశానికి ఎత్తేస్తున్నారు.

# ఐపీఎల్ -17లో పరుగుకు లక్షలు, వికెట్ కు కోట్లు!

### ఖరీదైన టీ-20 క్రికెట్ లీగ్ ఐపీఎల్ లో ఒక్కో పరుగు లక్షల విలువ చేస్తుంటే..



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన టీ-20 క్రికెట్ లీగ్ ఐపీఎల్ లో ఒక్కో పరుగు లక్షల విలువ చేస్తుంటే..ఒక్కో వికెట్ కోట్ల విలువకు చేరింది. భారత గడ్డపై గత 17సీజన్లుగా జరుగుతూ వస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ కమ ఐపీఎల్..ఏడాది ఏడాదికీ తన విలువను పెంచుకొంటూ వస్తోంది. ఐపీఎల్ బ్రాండ్ వాల్యూతో పాటే..క్రికెటర్ల వేలం ధర, ఖరీదైన బ్యాటర్లు సాధించిన పరుగులు, బౌలర్లు పడగొట్టిన వికెట్ల విలువ సైతం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతూ వస్తోంది. ప్రస్తుత 2024 సీజన్లో ఇప్పటి వరకూ జరిగిన మొత్తం 62 లీగ్ మ్యాచ్ ల్లో పలువురు స్టార్ క్రికెటర్లు సాధించిన పరుగులు,వికెట్ల విలువ చూస్తే వారేవ్వా! అనుకోక తప్పదు.

### రోహిత్ శర్మ ఒక్కో పరుగు 4 లక్షల 50 వేలు...

ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ కమ్ స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ కు ఫ్రాంచైజీ చెల్లిస్తున్న మొత్తం 16 కోట్ల రూపాయలు. అయితే..ప్రస్తుత సీజన్ డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ 14 మ్యాచ్ ల్లోనూ రోహిత్ ఓపెనర్ గా బ్యాటింగ్ కు దిగి..ఓ సెంచరీతో సహా 418 పరుగులు సాధించాడు. రోహిత్ సాధించిన ఒక్కో పరుగు విలువను 4 లక్షల 50 వేల రూపాయలుగా అంచనా వేస్తున్నారు.

### స్టార్క్ పడగొట్టిన వికెట్ విలువ 2 కోట్ల 6 వేలు...

2024-ఐపీఎల్ లో అత్యంత ఖరీదైన ఆటగాడు, అత్యధిక వేలం ధర పలికిన మొనగాడు మరెవరో కాదు..ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిషెల్ స్టార్క్ మాత్రమే. స్టార్క్ ను కోల్ కతా ఫ్రాంచైజీ వేలం ద్వారా 24 కోట్ల 75 లక్షల రూపాయల రికార్డు ధరకు సొంతం చేసుకొంది. ఇప్పటి వరకూ ఆడిన మొదటి 13 రౌండ్ల మ్యాచ్ ల్లో స్టార్క్ 12 వికెట్లు పడగొట్టాడు. స్టార్క్ పడగొట్టిన ఒక్కో వికెట్ విలువను 2 కోట్ల 6వేల రూపాయలుగా చెబుతున్నారు. స్టార్క్ మొదటి 11 మ్యాచ్ ల్లో 209 బంతులు విసిరాడు. స్టార్క్ వేసిన ఒక్కో బంతి విలువ 11 లక్షల 84 వేల రూపాయలుగా ఉంది.

### ధోనీ పరుగుకు 8 లక్షల 80వేలు...

చెన్నై ఫ్రాంచైజీ వికెట్ కీపర్ బ్యాటర్ మహేంద్ర సింగ్ ధోనీకి చెల్లిస్తున్న కాంట్రాక్టు మొత్తం సీజన్ కు 12 కోట్ల రూపాయలు. ప్రస్తుత సీజన్ మొదటి 13 మ్యాచ్ ల్లో ధోనీ సాధించిన పరుగులు 136 మాత్రమే. ధోనీ సాధించిన ఒక్కో పరుగు విలువ 8 లక్షల 80వేలుగా నమోదయ్యింది. లక్నో సూపర్ జెయింట్స్ సారథి కెఎల్ రాహుల్ కు ఫ్రాంచైజీ చెల్లిస్తున్న మొత్తం 17 కోట్ల రూపాయలు కాగా..లీగ్ దశ 14 మ్యాచ్ ల్లో రాహుల్ 500కు పైగా పరుగులు సాధించాడు. రాహుల్ సాధించిన ఒక్కో పరుగు విలువ 8 లక్షల 80వేల రూపాయలు దాటి పోయింది.

### ముంబైకి గిట్టుబాటు కాని హార్దిక్ పాండ్యా...

ఐదుసార్లు ఐపీఎల్ విన్నర్ ముంబై ఫ్రాంచైజీ తన స్టార్ కెప్టెన్ రోహిత్ శర్మను పక్కన పెట్టి..15 కోట్ల రూపాయల ధరకు కోరి తెచ్చుకొన్న ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పజెప్పింది. మొత్తం 14 లీగ్ మ్యాచ్ ల్లో ముంబై 10 పరాజయాలు, 4 విజయాలతో 8 పాయింట్లు సాధించడం ద్వారా లీగ్ టేబుల్ అట్టడుగుకు పడిపోయింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొత్తం 14 రౌండ్ల మ్యాచ్ ల్లో 216 పరుగులు మాత్రమే సాధించాడు. పాండ్యా సాధించిన ఒక్కో పరుగు విలువను 7 లక్షల 50 వేల రూపాయలుగా నిర్ణయించారు.

### కమిన్స్ ఒక్కో బంతికి 7 లక్షలు..

మాజీ చాంపియన్ హైదరాబాద్ సన్ రైజర్స్ వేలం ద్వారా పాట్ కమిన్స్ ను 20 కోట్ల 50 లక్షల రూపాయల ధరకు దక్కించుకొంది. జట్టు కెప్టెన్ కమ్ ఓపెనింగ్ బౌలర్ గా కమిన్స్ 12 మ్యాచ్ ల్లో 288 బంతులు విసిరి 14 వికెట్లు పడగొట్టాడు.కమిన్స్ వేసిన ఒక్కో బంతి విలువ 7 లక్షల వేయి రూపాయలుగా ఉంది. కమిన్స్ నాయకత్వంలోనే సన్ రైజర్స్ ప్లే-ఆఫ్ రౌండ్ చేరుకోడమే కాదు..ఫోర్లు, సిక్సర్లు బాదుడులోనూ, అత్యధిక టీమ్ స్కోర్లు, భారీ విజయం సాధించడంలోనూ సరికొత్త రికార్డులు నమోదు చేయగలిగింది. టీ-20 ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ బ్యాటర్, 360 హిట్టర్ సూర్యకుమార్ యాదవ్ కు ముంబై ఫ్రాంచైజీ 8 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లిస్తోంది. సూర్య ఆడిన మొత్తం 11 మ్యాచ్ ల్లో 345 పరుగులు మాత్రమే చేయగలిగాడు. సూర్య సాధించిన ఒక్కో పరుగు విలువ 2 లక్షల 31 వేలుగా తేలింది.

### విరాట్ ఒక్కో పరుగుకు 2 లక్షల 26వేలు...

బెంగళూరు ఫ్రాంచైజీకి 15 కోట్ల రూపాయల కాంట్రాక్టు పై ఆడుతున్న స్టార్ ఓపెనర్ విరాట్ కోహ్లీ..మొదటి 13 రౌండ్ల మ్యాచ్ ల్లో 661 పరుగులు సాధించాడు. ఆరెంజ్ క్యాప్ ను సైతం ఖాయం చేసుకొన్నాడు. విరాట్ సాధించిన ఒక్కో పరుగు విలువ 2 లక్షల 26వేల రూపాయలుగా నిలిచింది. గుజరాత్ టైటాన్స్ నాయకుడు శుభ్ మన్ గిల్ ధర 7 కోట్ల రూపాయలు మాత్రమే. గిల్ మొదటి 12 రౌండ్ల మ్యాచ్ ల్లో 426 పరుగులు సాధించాడు. ఒక్కో పరుగు విలువ లక్షా 64 వేల రూపాయలుగా ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ కాంట్రాక్టు 16 కోట్ల రూపాయలు. రిషభ్ 14 మ్యాచ్ ల్లో 446 పరుగులు సాధించడంతో ఒక్కో పరుగు విలువ 3 లక్షల 50వేల రూపాయలుగా తేలింది. చెన్నై సూపర్ కింగ్స్ నయా కెప్టెన్ రుతురాజ్ గయక్వాడ్ కు ఫ్రాంచైజీ చెల్లిస్తున్న మొత్తం కేవలం 6 కోట్ల రూపాయలు మాత్రేమే. రుతురాజ్ 13 మ్యాచ్ ల్లో 583 పరుగులు సాధించడంతో ఒక్కో పరుగు విలువ లక్షా 2వేల రూపాయలుగా తేలింది. క్రికెట్లో సాధించిన పరుగులు, వికెట్ల విలువను రూపాయలలో చూస్తుంటే..వ్యాపారానికి కాదేదీ అనర్హం అనుకోక తప్పదు మరి.

# క్వీన్ ఆఫ్ క్రికెట్, క్వీన్ ఆఫ్ విరాట్..
# దెబ్బకు చిన్నస్వామి స్టేడియం షేక్.. వైరల్ ఫోటో



వరుస విజయాలతో బెంగళూరు ప్లే ఆఫ్ వెళ్ళింది.. కీలకమైన మ్యాచ్ లో చెన్నై జట్టుపై 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో బెంగళూరు జట్టు ఆటగాళ్లు, అభిమానుల్లో ఆనందం తాండవం చేస్తోంది. నిన్న రాత్రి నుంచి సోషల్ మీడియా బెంగళూరు మేనియాతో ఊగిపోతోంది. అయితే ఇందులో ఒక ఫోటో మాత్రం సోషల్ మీడియానే కాదు ఇంటర్నెట్ ను కూడా షేక్ చేస్తోంది. ఆ ఫోటోలో ఉన్నది ఇద్దరు మహిళలు. ఇంతకీ ఎవరు వారు? వారి ప్రత్యేకత ఏమిటి? ఎందుకు ఇంటర్నెట్ ఊగిపోతోంది.. ఆ విశేషాలేమిటో మీరూ చదివేయండి. శనివారం రాత్రి బెంగళూరు వేదికగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ తల పడ్డాయి. నువ్వా, నేనా అన్నట్టుగా సాగిన ఈ మ్యాచ్లో బెంగళూరు విజయాన్ని సాధించింది. చెన్నై టాస్ గెలిచినప్పటికీ బెంగళూరును బ్యాటింగ్ కు ఆహ్వానించింది. దీంతో ముందుగా బెంగళూరు బ్యాటింగ్ చేసి 218 రన్స్ చేసింది. కెప్టెన్ డూ ప్లెసిస్ 54, విరాట్ కోహ్లీ 47, రజత్ పాటిదార్ 41, గ్రీన్ 38 పరుగులు చేసి ఆకట్టుకున్నారు.. చెన్నై బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ 2, మిచెల్ శాంట్నర్, తుషార్ దేశ్ పాండే చెరొక వికెట్ దక్కించుకున్నారు. అనంతరం టార్గెట్ చేజ్ చేసేందుకు రంగంలోకి దిగిన చెన్నై జట్టు 191 రన్స్ మాత్రమే చేసింది. 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.. ఓపెనర్ రుతు రాజ్ గైక్వాడ్ డక్ ఔట్ అయ్యాడు. డారిల్ మిచెల్ నాలుగు పరుగులు చేసి యష్ దయాల్ బౌలింగ్ లో ఔట్ అయ్యాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి, పీకల్లోతు కష్టాల్లో పడిన చెన్నై జట్టును అజింక్య రహనే, రచిన్ రవీంద్ర ఆదుకునే ప్రయత్నం చేశారు. కీలక సమయంలో వీరిద్దరూ అవుట్ కావడంతో.. చెన్నై జట్టుకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శివం దూబే క్యాచ్ అవుట్, రచిన్ రవీంద్ర రన్ అవుట్ కావడం చెన్నై జట్టు విజయవకాశాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ధోని, రవీంద్ర జడేజా దూకుడుగా ఆడినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో బెంగళూరు జట్టు దర్జాగా ప్లే ఆఫ్ వెళ్లిపోయింది. అయితే ఈ మ్యాచ్ చూసేందుకు విరాట్ కోహ్లీ సతీమణి అనుష్క శర్మ, వుమెన్ ప్రీమియర్ లీగ్ లో బెంగళూరు జట్టు కెప్టెన్ స్మృతి మందాన హాజరయ్యారు. వీరు బెంగళూరు జట్టు ఆటగాళ్లకు సపోర్ట్ చేశారు.. అనుష్క శర్మ, స్మృతి నలుపు రంగు దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. వీరిని కెమెరామెన్ పదేపదే చూపించడంతో.. ప్రేక్షకులు కేరింతలు కొట్టారు. బెంగళూరు జట్టు వికెట్లు తీసినప్పుడల్లా అనుష్క శర్మ, స్మృతి మందాన చప్పట్లు కొట్టి అభినందించారు. అంతకుముందు బెంగళూరు ఆటగాళ్లు బ్యాటింగ్ చేసినప్పుడు ఉత్సాహపరిచారు. బెంగళూరు జట్టులో కీలక ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీకి అనుష్క సతీమణి కావడంతో ఆమెను కన్నడ అభిమానులు ఓన్ చేసుకున్నారు. విమెన్స్ ప్రీమియర్ లీగ్ లో బెంగళూరు జట్టుకు స్మృతి మందాన నాయకత్వం వహించడం.. ఇటీవలి సీజన్లో విజేతగా ఆవిర్భవించడంతో ఆమెను ఆరాధించే కన్నడ అభిమానులు పెరిగిపోయారు. శనివారం వీరిద్దరూ స్టాండ్స్ లో కనిపించడంతో ఆడియన్స్ ఎగిరి గంతేశారు. ఇక వీరిద్దరికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ సృష్టిస్తున్నాయి. వాస్తవానికి అనుష్క శర్మ స్టాండ్స్ లో కనిపించడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల తరచూ బెంగళూరు ఆడే మ్యాచ్ లకు అనుష్క శర్మ హాజరవుతోంది. విరాట్ కోహ్లీ ఫోర్లు, సిక్స్ లు కొడుతున్నప్పుడు ఎగిరి గంతేస్తోంది. ఇక ఈనెల ప్రారంభంలో విరాట్ కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మ 36 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాడు. దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. ఇక విరాట్, అనుష్క 2017 డిసెంబర్ 11న వివాహం చేసుకున్నారు. వీరికి వామిక, అకాయ్ అనే ఇద్దరు పిల్లలున్నారు.